Telangana Patrika_ 1 and 12 pgs 2_Telangana patrika- FINAL.qxd 30-Apr-25 7:48 PM Page 1

RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా నిజన్

17 వసంతంలోకి వ దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక"కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8106910774

హైదరాబాద్ | సంపుటి : 17 | సంచిక : 17 | ఎడిటర్ : బి. వెంకటేశం | గురువారం, మే, 1, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-

పది ఫలితాల్లో...

# బాలికలదే పైచేయి



పదో తరగతి ఫలితాల్లో 98.2 శాతం ఉత్తీర్ణత

తెలంగాణ టెన్త్ ఫలితాలు రిలీజ్...



- తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్స్‌లో ఏకంగా 98.7 శాతం ఉత్తీర్ణత
- ఈ ఏడాది టెన్త్ పరీక్షలకు సుమారు
- 5,09,403 మంది విద్యార్థులు హాజరు
- రీకౌంటింగ్, రీవెరిఫికేషన్‌కు మే 15 వరకు అవకాశం

హైదరాబాద్,ఏప్రిల్,30,తెలంగాణ పత్రిక: తెలంగాణ పది ఫలితాలు విడుదలైన నేపథ్యంలో విద్యార్థులకు రీకౌంటింగ్, రీవెరిఫికేషన్‌కు అవకాశం కల్పించారు. రీకౌంటింగ్ కోసం ఒక్కో పేపర్‌కు రూ. 500 చొప్పున చెల్లించాల్సి ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. రీవెరిఫికేషన్ కోసం ఒక్కో పేపర్‌కు రూ. 1000 చెల్లించాల్సి ఉంటుంది. రీకౌంటింగ్, రీవెరిఫికేషన్‌కు చివరి తేదీ మే 15. తదితర వివరాల కోసం సంబంధిత స్కూల్ హెడ్‌మాస్టర్‌ను సంప్రదించొచ్చు. పదో తరగతి ఫలితాల్లో 92.78 శాతం ఉత్తీర్ణత నమోదైంది. కాగా ఫెయిలైన విద్యార్థులకు జూన్ 3వ తేదీ నుంచి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించ నున్నారు. ఈ పరీక్షలు 13వ తేదీ వరకు కొనసాగనున్నాయి. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటలకు పరీక్షలను నిర్వహిం చనున్నారు. ఫీజులు చెల్లించేందుకు చివరి తేదీ మే 16. పదో తరగతి ఫలితాల్లో బాలురు 91.32 శాతం, బాలికలు 94.26 శాతం ఉత్తీర్ణత సాధించారు. బాలికలు బాలుర కంటే 2.94 శాతం అధికంగా ఉత్తీర్ణత సాధించారు. ఇక ఈ ఏడాది 4,62 9 స్కూల్స్ 100 శాతం ఉత్తీర్ణత సాధించాయి.



భూదాన్ భూముల కేసు...

# హైకోర్టులో ఐపీఎస్ లకు చుక్కెదురు...

- భూదాన్ భూముల వివాదంలో సీనియర్ ఐపీఎస్‌లు మహేశ్ భగవత్, స్వాతి లక్రా, సౌమ్య మిశ్రా
- సింగిల్ బెంచ్ ఉత్తర్వులపై స్టే ఇచ్చేందుకు హైకోర్టు డివిజన్ బెంచ్ నిరాకరణ
- ఐపీఎస్ అధికారుల తరఫు వాదనలను తోసిపుచ్చిన ధర్మాసనం..

హైదరాబాద్,ఏప్రిల్,30,తెలంగాణ పత్రిక: భూదాన్ భూముల కేసుకు సంబంధించి సీనియర్ ఐపీఎస్ అధికారులు మహేశ్ భగవత్, స్వాతి లక్రా, సౌమ్య మిశ్రాలకు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించలేదు. ఈ వివాదంలో హైకోర్టు సింగిల్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులపై స్టే విధించాలని కోరుతూ వారు దాఖలు చేసిన పిటిషన్‌ను డివిజన్ బెంచ్ తోసిపుచ్చింది. తదుపరి వాదనలను సింగిల్ బెంచ్ ముందే వినిపించాలని ధర్మాసనం స్పష్టం చేసింది రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం నాగారం గ్రామంలోని సర్వే నంబర్లు 181, 182, 194, 195లలో గల భూదాన్ భూములను ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, ఇతరులు అక్రమంగా పొందారనే ఆరోపణలు వచ్చాయి. ఈ అక్రమాలపై విచారణ జరపాలని కోరుతూ బిర్ల మల్లేశ్ అనే వ్యక్తి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన జస్టిస్ సి.వి. భాస్కర్ రెడ్డి నేతృత్వంలోని సింగిల్ బెంచ్ ఏప్రిల్ 24న కీలక ఆదేశాలు జారీ చేసింది. సదరు భూములను ఏప్రిల్ 27 నుంచి నిషేధిత ఆస్తుల జాబితాలో చేర్చాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్, సంబంధిత సబ్ రిజిస్ట్రార్లను ఆదేశించింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన ఈ



ఆదేశాలను సవాలు చేస్తూ మహేశ్ భగవత్, స్వాతి లక్రా, సౌమ్య మిశ్రాలు హైకోర్టు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై డివిజన్ బెంచ్ విచారణ జరిపింది. పిటిషనర్ల తరఫు న్యాయవాదులు తమ వాదనలు వినిపిస్తూ, మహేశ్వరం మండలం నాగారంలోని సర్వే నంబర్ 194లో ఉన్నది పట్టా భూమి అని, భూదాన్ భూమి కాదని కోర్టుకు తెలిపారు. తమ వాదనలను పరిగణనలోకి తీసుకోకుండానే సింగిల్ బెంచ్ ఏకపక్షంగా ఉత్తర్వులు ఇచ్చిందని వారు వాదించారు. పిటిషనర్ కోరిన దానికంటే ఎక్కువ ఉపశమనాన్ని సింగిల్ బెంచ్ కల్పించిందని, పిటిషన్‌ను ఉపసంహరించుకోవద్దని రిజిస్ట్రీని ఆదేశించే అధికారం కూడా సింగిల్ బెంచ్‌కు లేదని వారు పేర్కొన్నారు.



## సింహాద్రి చందనోత్సవంలో ప్రమాదం...

## 8 మంది భక్తులు మృతి..

విశాఖ,ఏప్రిల్,30,తెలంగాణ పత్రిక: విశాఖ జిల్లా సింహాద్రి అప్పన్న స్వామి చందనోత్సవ వేడుకల్లో విషాదకర ఘటన చోటుచేసుకుంది. రూ.300 టికెట్ కౌంటర్ వద్ద గాలివాన కారణంగా గోడ కూలిపోయింది. ఈ దుర్ఘటనలో 8 మంది భక్తులు ప్రాణాలు కోల్పోయారు.



పుల్వామా దాడి తర్వాత తొలిసారి...

# మోదీ 'సూపర్ కేబినెట్' భేటీ..


- 2019 ఫిబ్రవరిలో సూపర్ కేబినెట్ భేటీ..
- ఈ సమావేశం తర్వాతే పాకిస్థాన్‌పై సర్జికల్ స్ట్రైక్స్
- తాజాగా సమావేశం నేపథ్యంలో సర్వత్ర ఉత్కంఠ

న్యూఢిల్లీ,ఏప్రిల్,30:కేబినెట్ కమిటీల్లో అత్యంత శక్తిమంతమైన, 'సూపర్ కేబినెట్'గా పిలిచే 'రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీ' (సీసీపీఏ) నేడు సమావేశం కానుంది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన ఈ సమావేశం జరగనుంది. పహల్గామ్ ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకులు మరణించిన నేపథ్యంలో ప్రధాని నిన్న తన నివాసంలో అత్యున్నతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ నేపథ్యంలో నేడు 'సూపర్ కేబినెట్' భేటీ కానుండటం ప్రాధాన్యం సంతరించుకుంది. రాజకీయ, ఆర్థిక, జాతీయ ప్రాముఖ్యం కలిగిన అంశాలపై సమీక్ష నిర్వహించడం, నిర్ణయాలు తీసుకోవడంలో సీసీపీఏ కీలక పాత్ర పోషిస్తోంది. గతంలో పుల్వామా దాడి తర్వాత ఫిబ్రవరి 2019లో సూపర్ కేబినెట్ భేటీ అయింది. ఆ సందర్భంగా భద్రతా పరమైన అంశాలపై సమీక్షతోపాటు ఉగ్రవాదాన్ని ఎదుర్కొనే వ్యూహాలపై చర్చించారు. ఆ తర్వాతఫిబ్రవరి 26, 2019న భారత వైమానిక దళం పాకిస్థాన్‌లోని బాలాకోట్‌లో దాడులు నిర్వహించింది. ఈ నేపథ్యంలో తాజా భేటీలో తీసుకోబోయే నిర్ణయంపై సర్వత్ర ఉత్కంఠ నెలకొంది. సీసీపీఏకు ప్రధాని మోదీ అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్నారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, హోంమంత్రి అమిత్ షా, రోడ్డు రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ ఇందులో సభ్యులుగా ఉన్నారు. అలాగే, నేడు జరగనున్న 'కేబినెట్ కమిటీ ఆన్ సెక్యూరిటీ' సమావేశానికి కూడా మోదీ అధ్యక్షత వహించనున్నారు. పహల్గామ్ దాడి తర్వాత ఇది రెండో సీసీఎస్ సమావేశం కావడం గమనార్హం.

గ్రూప్-1 నియామకాలపై

# టీజీపీఎస్సీ అప్పీల్..

సింగిల్ బెంచ్ ఉత్తర్వులు రద్దు చేసేందుకు సీజే ధర్మాసనం నో..!



హైదరాబాద్,ఏప్రిల్,30,తెలంగాణ పత్రిక: గ్రూప్-1 టీజీపీఎస్సీ దాఖలు చేసిన అప్పీలు పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు బుధవారం విచారణ జరిపింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేయాలని టీజీపీఎస్సీ కోరింది. అయితే, సింగిల్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేసేందుకు సీజే ధర్మాసనం నిరాకరించింది. సింగిల్ బెంచ్‌లో విచారణ జరుగనున్నందున జోక్యం చేసుకోలేమని ధర్మాసనం స్పష్టం చేసింది. సింగిల్ బెంచ్‌లోనే పిటిషన్లపై తేల్చుకోవాలని ధర్మాసనం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు సూచించింది. గ్రూప్-1 మెయిన్స్ మూల్యాంకనంలో అక్రమాలు జరిగాయంటూ పలువురు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే.

కందూరు జాతీయ రహదారిపై

# రోడ్డు ప్రమాదం

- ప్రమాదంలో మహిళ మృతి..



మహబూబ్‌నగర్,ఏప్రిల్,30,తెలంగాణ పత్రిక: మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం అడ్డాకుల మండలంలోని కందూరు జాతీయ రహదారిపై బుధవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో మహిళ మృతిచెందగా, మరో ఐదుగురు గాయపడ్డారు. ఈప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న శోభారాణి (50) మృతిచెందారు. సమాచారం అందుకున్న మూసాపేట పోలీసులు క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు.

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్

# కేటీఆర్‌కు గాయం..

జిమ్‌లో వర్కౌట్ చేస్తుండగా గాయం
సోషల్ మీడియా వేదికగా స్వయంగా వెల్లడించిన కేటీఆర్
వైద్యుల పర్యవేక్షణలో కోలుకుంటున్నట్లు వెల్లడి



హైదరాబాద్,ఏప్రిల్,30,తెలంగాణ పత్రిక:బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్వల్పంగా గాయపడ్డారు. హైదరాబాద్‌లోని ఒక జిమ్‌లో వ్యాయామం చేస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ విషయాన్ని కేటీఆర్ స్వయంగా సామాజిక మాధ్యమం 'ఎక్స్' ద్వారా వెల్లడించారు. రోజూవారీ వ్యాయామంలో భాగంగా జిమ్‌లో వర్కవుట్ చేస్తుండగా తాను గాయపడినట్లు కేటీఆర్ తెలిపారు. దీంతో వైద్యులను సంప్రదించగా, వారు కొన్ని రోజుల పాటు పూర్తి విశ్రాంతి తీసుకోవాలని సూచించినట్లు పేర్కొన్నారు.

గొప్ప సామాజిక విప్లవకారుడు

# బసవన్న: కేసీఆర్

హైదరాబాద్,ఏప్రిల్,30,తెలంగాణ పత్రిక: కుల, వర్ణ, లింగ వివక్షను వ్యతిరేకించి పోరాడిన సామాజిక అభ్యుదయవాది, వీరశైవ లింగాయత్ ధర్మ వ్యవస్థాపకుడు బసవేశ్వరుని జయంతి నేడు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సామాజిక సేవను స్మరించుకున్నారు. ధార్మిక ప్రవచనాలు, వచన సాహిత్యం, వాటి కార్యాచరణ ద్వారా సమానత్వం కోసం పాటుపడిన గొప్ప సామాజిక విప్లవకారుడు బసవన్న అని కేసీఆర్ కొనియాడారు. ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు పాటుపడిన దార్శనిక పాలకుడిగా ప్రజల మన్ననలు అందుకున్నారని అన్నారు. బసవేశ్వరుని ఆశయాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని చెప్పారు.



## ఉచిత బస్సు-ప్రమాదంలో ప్రయాణికులు




మల్లాపూర్ ఏప్రిల్ 30 తెలంగాణ పత్రిక తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత బస్సు ప్రయాణం ప్రయాణికులకు ఇబ్బందిగా మారింది. దాదాపు ఖానాపూర్ నుండి నిర్మల్ వెళ్తున్న బస్సులో 120 మంది దాకా ప్రయాణికులు ఉన్నందున బస్సు డ్రైవర్ బస్సును మధ్యలోనే ఆపి వేశాడు. ఇలా వెళ్తే బస్సు అదుపుతప్పి ప్రమాదానికి గురై అవకాశం ఉందని తెలిపారు. అధికలోడు ఓవర్ హీట్ కారణంగా మల్లాపూర్ గొర్రెపల్లి రహదారి మధ్యలోనే బస్సును ఆపివేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రవాణా సౌకర్యాలు బస్సుల యొక్క సంఖ్య పెంచాలని కోరారు. ఒకవేళ బస్సు అదుపు తప్పితే ఘోర ప్రమాదం తప్పదని ప్రయాణికులు వాపోయారు.

## సామాజిక న్యాయానికి ప్రతీక బసవేశ్వరుడు



ఏప్రిల్ 30 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం :మహాత్మ బసవేశ్వరుడు సామాజిక న్యాయం కోసం పరితపించాడని మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు.జగిత్యాల పట్టణంలోని దరూర్ క్యాంపులో గల బసవ కూడలి వద్ద బసవేశ్వర స్వామి జయంతి సందర్భంగా బుధవారం మాజీ మంత్రి జీవన్ రెడ్డి, కుల సంఘం నాయకులతో కలిసి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాలులు ఆర్పించారు.ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ బసవేశ్వరుడు సమానత్వం, కుల వివక్ష లేకుండా సమ సమాజ నిర్మాణానికి ఆయన చేసిన బోధనలు యువతకు మార్గదర్శకంగా నిలువలన్నారు.బసవేశ్వరుడు ఇచ్చిన బోధనలు ప్రజలు ఆచరణలోకి తీసుకురావాలన్నారు.అలాగే జిల్లా కలెక్టరెట్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ బీఎస్ లత ఆధ్వర్యంలో బసవేశ్వరుడి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.బసవేశ్వరుడి బోధనలు మానవాళి ఆదర్శంగా తీసుకోవాలన్నారు.కార్యక్రమంలో కంది కైలాసం, చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాల్లో మల్లాపూర్ టాప్

### ఫలితాలు వెల్లడించిన మండల విద్యాధికారి దామోదర్ రెడ్డి



మల్లాపూర్ ఏప్రిల్ 30 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండలంలోని 12 జిల్లాపరిషత్ , 1మోడల్ స్కూల్ , 1 కేజీబీవీ , 1 ప్రైవేట్ పాఠశాలలలో మొత్తం 15 పాఠశాలలలో 423 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 420 మంది విద్యార్థులు పాసయి 99.29 శాతం ఉతీర్ణత సాధించారు ,12 పాఠశాలల్లో 100శాతం ఉత్తీర్ణత సాధించి జిల్లాలో ముందు నిలిచింది. టీ జి ఎం ఎస్ మల్లాపూర్ లో 564 మార్కులతో మండలంలో కీర్తన , మధురిమ నిలిచారు , వి.వి రావు పేట విద్యార్థినిలు సంజన , మణికంఠ 560, 558 మార్కులతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాఘవపేట నుండి సంతోష్ 551 మార్కులతో టాపర్ లు గా నిలి చారు వీరిని మండల విద్యాధికారి దామోదర్ రెడ్డి ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అభినందించారు జిల్లా పరిషత్ పాఠశాల మల్లాపూర్, ముత్యంపేట ఈజీ ఎం ఎస్ మల్లాపూర్ పాఠశాలలలో ఒక్కో విద్యార్థి ఫెయిల్ అయ్యారు,

## టీబీజీకేఎస్ యూనియన్ ఆధ్వర్యంలో ఘన సన్మానం

మందమర్రి టౌన్ ఏప్రిల్ 30 (తెలంగాణ పత్రిక) కాసీపేట -1 గనిలో ఫిట్టర్ గ విధులు నిర్వహించి పదవి విరమణ పొందుతున్న కె,సత్తయ్య కి కాసిపేట 1 గని టీబీజీకేఎస్ యూనియన్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలకడం జరిగిందిఈ కార్యక్రమంలో టీబీజీకేస్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ బెల్లం అశోక్, గని ఫిట్ సెక్రెటరీ బైరి శంకర్, ఏరియా నాయకులు సొల్లంగి శ్రీనివాస్, దోమ్మటి రమేష్, మైన్ కమిటీ మెంబర్ అఫ్జల్ఉద్దీన్, వెంకట రాజం, కృష్ణ సతీష్ వర్మ, బెల్లం అరుణ్, కిష్టయ్య , శిరీష్, నరేష్ ,బక్కయ్య, మాజీ ఫిట్ సెక్రెటరీ, బిక్షపతి నాయకులు పాల్గొన్నారు



## సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్లో బసవేశ్వరుని జయంతి వేడుకలు




సంగారెడ్డి (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి. ఈరోజు సంగారెడ్డి జిల్లాలో కలెక్టరేట్లో నిర్వహించిన బసవేశ్వరన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న తుమ్మల దుర్గ ప్రసాద్ డివిఎంసి నెంబర్, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బసవేశ్వరుడు అన్ని వర్గాలకు ఆదర్శప్రాయుడు, సమ సమాజ నిర్మాణంలో ప్రదాత పాత్ర వహించిన కుల వివక్ష, లింగ వివక్షత లేని సమాజం కోసం తన జీవితాంతం వరకు పోరాడిన మహనీయుడు మన బసవేశ్వరుడు అని తెలిపారు. మన బసవేశ్వరుడు కావున ఆయన జ్ఞాన బాటలో అందరం కలిసి ప్రయాణించవలసిన ఆవశ్యకత ఉందని తెలపడం జరిగినది. జ్యోతిరావు పూలే అంబేద్కర్ వంటి మహనీయులను స్మరించుకొని ఇలాంటి బసవేశ్వర అని కూడా స్మరించుకోవాలని ఆయన గుర్తు చేశారు. ప్రతి విషయాల్లోనూ ఈ ముగ్గురి యొక్క జీవిత ఆశయాలు ఒకటేనని ఏ విధంగా చూసినా నిత్యం ప్రజల కోసం పోరాడిన వ్యక్తులని బసవేశ్వరుడు గాని, అంబేద్కర్ గాని, జ్యోతిరావు పూలే గాని జ్ఞాన బాటలో పయనించారు తప్ప వేరే సమాజం కోసం సమాజ స్థాపన కోసం పోరాటాలు చేశారు తప్ప ఏ మాత్రం తప్పు చేయలేదని ఆయన నిరూపించారు. అలాంటప్పుడు మనం బసవేశ్వరుని జయంతి రోజు స్మరించుకొని ఆయన బాటలో అందరం కలిసి పయనించవలసిన ఆవశ్యకత ఉందని తెలపడం జరిగినది. సమాజాన్ని స్థాపించిన మహనీయుడు అన్ని కులాలు, మతాలు మహిళలకు సమానత్వం కావాలని ఆనాడు కోరుకున్న మహనీయుడు బసవేశ్వరుడు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ రాబోయే తరాలకు వారు అందించే విధానాలు చెప్పవలసిన అవసరం ఉంది.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పీసీసీ సభ్యులు పెండెం రామానంద్



నర్సంపేట ఏప్రిల్ 30 (తెలంగాణ పత్రిక) నర్సంపేట శాసన సభ్యులు పెద్దలు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు నర్సంపేట పట్టణ కేంద్రానికి చెందిన విగ్నేశ్వర రైతు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రారంభించిన టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ ..ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, మాజీ వైస్ ఎంపీపీ చింతల సాంబరెడ్డి, ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి, నర్సంపేట మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి అజ్మీర మేఘ్య నాయక్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, మాజీ కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ కొల్లూరి మధుకర్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పంబి వంశీకృష్ణ, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి చిప్ప నాగ, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి బిట్ల మనోహర్, 13వ వార్డు ఇంచార్జ్ శ్రీరామోజు మురళి, బీరం భరత్ రెడ్డి, నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంత రంజిత్, విగ్నేశ్వర రైతు సంఘం అధ్యక్షులు చిలువేరు కుమారస్వామి, విఘ్నేశ్వర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి రేమిడి శ్రీనివాసరెడ్డి, ఇంచార్జ్ రాజా మల్లారెడ్డి, మేడబోయిన కుమార్, విగ్నేశ్వర రైతు సంఘం సభ్యులు, రైతులు, పాల్గొన్నారు..

## పది ఫలితాల్లో మైనారిటీ స్కూల్ ప్రభంజనం సృష్టించిన విద్యార్థులు

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- ఏప్రిల్ 30 :- ఇచ్చోడ మండలంలోని తెలంగాణ మైనారిటీ ఎడ్యుకేషనల్ సొసైటీ బుధవారం వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో విజయ దుందుభి మోగించింది. వరుసగా ఐదవ సారి 100% ఉత్తీర్ణత సాధించి అందరి మన్ననలను పొందుతుంది. ఈ మేరకు ఆ పాఠశాల ప్రిన్సిపల్ యూనిస్ సలీం మాట్లాడుతూ తమ పాఠశాల గత ఐదు సంవత్సరాలుగా 100% ఉత్తీర్ణతను సాధిస్తూ అందరికీ ఆదర్శప్రాయంగా నిలుస్తుందని ఆనందం వ్యక్తం చేశారు. తమ పాఠశాల విద్యార్థులు అబ్దుల్ సుఫియాన్ 600 మార్కులకు గాను 527, మహమ్మద్ నీయాజుద్దీన్ 600 కు గాను 510, ఎస్ కే. నిహాల్ 600 కు గాను 503, ఎస్. శివమణి 600కు గాను 500 మార్కులు సాధించి అబ్బురపరిచారన్నారు. అట్టి విద్యార్థులను , గత కొన్నేళ్లుగా వరుస విజయాలను అందజేస్తున్న ఉపాధ్యాయులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. మారుమూల



(1) ABDUL SOFIYAN 527 / 600 (2) MD. NIYAZUDDIN 510 / 600 (3) SHAIK NIHAL 503 / 600 (4) S. SHIVAMANI 500 / 600

కుగ్రామాలు, తండాలకు చెందిన గిరిజన విద్యార్థులు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా మార్కులు సాధించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. తమ విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు రెసిడెన్షియలను నెలకొల్పి చేయూతను అందించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## బాల్యవివాహాల నిర్మూలనకు అశ్రీత ఎన్జీఓ ఉద్యమం మత పెద్దలతో కలిసి అవగాహన కార్యక్రమాలు

### - తెలంగాణ కోఆర్డినేటర్ నాగరాజు నేతృత్వంలో

తెలంగాణ పత్రిక /ప్రత్యేక ప్రతినిధి, హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో బాల్యవివాహాలను అరికట్టేందుకు అశ్రీత ఎన్జీఓ ప్రత్యేక చర్యలు చేపట్టింది. రాష్ట్రవ్యాప్తంగా మత పెద్దల సహకారంతో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ నాగరాజు, వారి సంస్థలో పనిచేస్తున్న, ఎన్జీవో నాయకుల నేతృత్వంలో ముందుకు సాగుతున్నాయి.ఇటీవల ఇబ్రహీంపట్నంలోని మసీదులో నిర్వహించిన సమావేశంలో మత పెద్దలు మాట్లాడుతూ"బాల్యంలో వివాహం జరిగితే విద్యాభ్యయనంలో అంతరాయం కలుగుతుంది. అంతేకాదు, ఆరోగ్యపరమైన సమస్యలు ఎదురవుతాయి. బాలికలు కనీసం 18, సంవత్సరాలు, బాలురు 21 సంవత్సరాలు నిండిన తరువాతే వివాహం చేసుకోవాలి. అప్పుడే వారు తమ జీవితం పై పట్టుదలతో ముందుకు సాగగలుగుతారు" అని




తెలిపారు.లిఅశ్రీత ఎన్జీఓ ప్రతినిధులు మాట్లాడుతూ "మత పెద్దల మద్దతుతో బాల్యవివాహాలపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు మేము కృషి చేస్తున్నాం. ఇది ఒక సామాజిక బాధ్యతగా భావిస్తున్నాం" అని తెలిపారు.సంస్థ ఈ ఉద్యమం ద్వారా సమాజంలో శాశ్వత మార్పు తేవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కార్యక్రమాలకు ప్రజలు సమర్థన తెలియజేయాలని నాయకత్వం కోరుతోంది.

## 10వ తరగతి ఫలితాలలో ప్రభుత్వ పాఠశాలల ప్రభంజనం

### విద్యార్థులకు అభినందనలు తెలిపిన మండల విద్యాధికారి చందా రమేష్



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 30 బుధవారం రోజున విడుదలైన 10 వ తరగతి పరీక్షా ఫలితాల్లో రాజాపేట మండలం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. మండలంలో 12 ప్రభుత్వ పాఠశాలలో 10 పాఠశాలలు 100 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. అదేవి ధంగా ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో కలిపి మండలం లో మొదటి స్థానం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బేగంపేట విద్యార్థి నల్ల శ్రావణి 551 మార్కులతో మండల ప్రథమ స్థానం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాజాపేట విద్యార్థి చింతల హాసిని 448 మార్కులతో మండల రెండవ స్థానం, మాంటిసోరి పాఠశాల విద్యార్తి పెంట శృతి తృతీయ స్థానం సాధించారు. అలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలరఘునాథపూర్ విద్యార్థ సి హెచ్ అఖిల దేవి, రాజాపేట విద్యార్థి పి.అక్షయ 537 మార్కులతో నాల్గవ స్థానంలో నిలిచారు.ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఎక్కువ మంది 500మార్కుల పైన సాధించారు.మండలం లోని ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు చక్కని సమన్వయముతో మంచి పలితాలు సాధించినందుకు మండల విద్యాశాఖ తరఫున అభినందనలు.ఉత్తమ పలితాలు సాధించిన విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారి చందా రమేష్ శుభాభినందనలు తెలిపారు.

## నీట్ పరీక్ష నిర్వాహణ కొరకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు:జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

అదిలాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో ( తెలంగాణ పత్రిక): మే నెల 4వ తేదీన జిల్లాలో జరగనున్న నీట్ పరీక్ష నిర్వహణ కొరకు జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో పరీక్ష నిర్వహణ కొరకు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లాలో 287 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు. నీట్-2025 పరీక్ష సంబంధిత వివరాలు, సహాయం, సందేహాల నివృత్తి కొరకు కంట్రోల్ రూమ్ నం.6304686505 ఏర్పాటు చేయడం జరిగిందని, అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## పది ఫలితాల్లో గీతాంజలి డిజి స్కూల్ విద్యార్థుల ప్రభంజనం

### అభినందించిన చైర్మన్ వేములపల్లి సుబ్బారావు





నర్సంపేట ఏప్రిల్ 30 (తెలంగాణ పత్రిక) ఎస్ ఎస్ సి2025 ఫలితాల్లో గీతాంజలి డిజి స్కూల్ విద్యార్థుల ప్రభంజనం. కనివిని ఎరుగని విధంగా నర్సంపేట డివిజన్లో అత్యధికంగా 585 మార్కులతో జి. మహతి మొదటి స్థానాన్ని , 575 మార్కులతో బి కార్తీక్ రెండవ స్థానాన్ని, వి .ప్రీతం రాజ్ 567మార్కులతో మూడవ స్థానం పొందాడు. 550 మార్కులకు పైగా 20 మంది, 500 నుండి 549 మధ్య 33 మంది విద్యార్థులు మార్కులు సాధించారు .ఇంత మంచి మార్కులతో జిల్లాలో ,స్టేట్లో గీతాంజలి డీజీ స్కూల్ పేరు నిలబెట్టిన విద్యార్థులను, వీరిని ఉన్నతులుగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయ బృందాన్ని గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ వేములపల్లి సుబ్బారావు స్కూల్ ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్ అభినందించడం జరిగింది. చదువు అంటేనే గీతాంజలి గీతాంజలి అంటేనే మార్కులు అనే విధంగా డివిజన్లో విద్యావ్యవస్థలో ఉన్నత ప్రమాణాలను పాటిస్తూ విద్యార్థులను మంచి ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దుతున్న ఏకైక విద్యాసంస్థ గీతాంజలి డిజి స్కూల్.

## ఎస్ఎస్సి ఫలితాల్లో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థుల ప్రభంజనం




వేములవాడ,ఏప్రిల్,30, తెలంగాణ పత్రిక. ఈరోజు ప్రకటించిన ఎస్ఎస్సి ఫలితాల్లో వేములవాడ పట్టణంలో మా కృష్ణవేణి విద్యార్థులు విజయ డంకా మోగించారు రాష్ట్రస్థాయిలో పోటీపడి 581 మార్కులతో బొప్పా భార్గవి మరియు 580 మార్కులు తో కనపర్తి సింధూరి విజయ దుందుభి మ్రోగించినారు. ఈ విజయం పట్ల పాఠశాల డైరెక్టర్ శ్రీ సన్నిధి వెంకట కృష్ణ హర్షం వ్యక్తం చేసినారు. కృష్ణవేణి విద్యాసంస్థల ప్రిన్సిపల్స్ మరియు అధ్యాపక బృందము సంతోషం వ్యక్తం చేసినారు.

## మండల స్థాయిలో ప్రథమ ద్వితీయ స్థానంలో నిలిచిన గురుకుల విద్యార్థులు



నర్సంపేట ఏప్రిల్ 30 (తెలంగాణ పత్రిక) తెలంగాణ వ్యాప్తంగా పదవ తరగతి ఫలితాలను విడుదల చేసిన సందర్భంగా గిర్ని బావిలోని మహాత్మ జ్యోతిబాపూలే బిసి గురుకుల పాఠశాల విద్యార్థులు అడ్డగట్ల అక్షయ్ 600 మార్కులకు 577 మార్కులతో రామ్ చరణ్ 569 మార్కులు సాధించి మండల స్థాయిలో ప్రథమ ద్వితీయ స్థానంలో నిలవడం జరిగింది 74 మంది విద్యార్థులు హాజరవగా 73 మంది ఉత్తీర్ణత సాధించి తొంబై తొ మ్మిది శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగింది ప్రథమ ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థులను గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ఓదెల మల్లయ్య ఏటీపీ సతీష్ డిప్యూటీ వార్డెన్ శ్రీలత ఉపాధ్యాయ బృందం అభినందించడం జరిగింది

# సంపాదకీయం

## ఇంట గెలిచే ప్రయత్నంలో రాహుల్..!

"నాతో వచ్చేదెవరు.. యుద్ధం చేసేదెవరు?" అంటూ బాహుబలి సినిమాలో ఓటమి నైరాశ్యంలో ఉన్న సైన్యానికి ధైర్యం చెప్పి కార్యోన్ముఖులను చేసిన సైన్యాధ్యక్షుడి డైలాగ్ అందరికీ గుర్తుండే ఉంటుంది. ఇప్పుడు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పరిస్థితి అలాగే ఉంది. ఓవైపు ప్రత్యర్థి భారతీయ జనతా పార్టీ ముప్పేట దాడి చేస్తోంది. కాంగ్రెస్ చేతిలో ఉన్న ఒక్కొక్క రాష్ట్రాన్ని కైవసం చేసుకుంటూ ముందుకెళ్తోంది. వరుసపెట్టి ఎన్నికల్లో గెలుపొందుతూ దూసుకెళ్తోంది. చాణక్యుడి రాజనీతితో పాటు అన్ని రకాల యుద్ధతంత్రాలను అమలు చేస్తూ గెలుపే పరమావధిగా ఆ పార్టీలో ప్రతి ఒక్కరూ కలసికట్టుగా శ్రమిస్తున్నారు. కానీ అందుకు పూర్తి భిన్నమైన పరిస్థితి కాంగ్రెస్‌లో నెలకొంది. నేతలకు స్వార్థ ప్రయోజనాలు, పదవులు, తమ గెలుపు తప్ప పార్టీ గెలుపు ముఖ్యం కాదు. కొందరైతే ఉండేది ఇక్కడ (కాంగ్రెస్‌లో), పనిచేసేది మరో పార్టీ కోసం అన్నట్టుగా ఉన్నారు. ప్రత్యర్థి పార్టీలు ఇచ్చే తాయిలాలకు లొంగిపోయి సొంత పార్టీ ప్రయోజనాలను తాకట్టు పెట్టేస్తున్నారు. ఈ విషయం గ్రహించిన రాహుల్ గాంధీ.. పార్టీని సమూలంగా ప్రక్షాళన చేయాలని నిర్ణయించుకున్నారు. ఇందుకోసం చేపట్టిన రెండ్రోజుల కసరత్తులో ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. కాంగ్రెస్ పార్టీలో నెలకున్న పరిస్థితులపై అవగాహన పెంచుకున్న రాహుల్ గాంధీ గుజరాత్ పర్యటనలో కుండబద్దలు కొట్టినట్టు మాట్లాడారు. కాంగ్రెస్‌లో ఉంటూ బీజేపీ కోసం పనిచేస్తున్న నేతలు, కార్యకర్తలను గుర్తించాల్సిన అవసరం ఉందని అన్నారు. "గుజరాత్‌లో మా పార్టీలో రెండు రకాల కార్యకర్తలు ఉన్నారు. మొదటి రకం నిజాయితీగా పార్టీ కోసం శ్రమిస్తూ ప్రజలతో మమేకమై ఉన్నారు. రెండో రకం ప్రజలకు దూరంగా బీజేపీకి దగ్గరగా ఉన్నారు. ఆ పార్టీకి బీ-టీమ్‌గా పనిచేస్తున్నారు" అంటూ ఫైర్ అయ్యారు. గుజరాత్‌లో మూడు దశాబ్దాలుగా అధికారం అందుకోలేకపోవడానికి ఈ కోవర్టులే కారణమంటూ నిందించారు. అలాంటి వారు 10 మంది నుంచి 40 మంది వరకు ఉన్నా సరే.. వాళ్లందరినీ పార్టీ నుంచి తొలగించి ఒక సందేశం పంపాలి అని రాహుల్ వ్యాఖ్యానించారు. రాజకీయాలు, చరిత్ర కాలంలో యుద్ధాలు ఒకటే. ప్రేమలో, యుద్ధంలో ఏదైనా సమంజసమే అని దానర్థం. గెలుపు కోసం బీజేపీ వంటి కొన్ని పార్టీలు అన్ని రకాల వ్యూహాలు, యుద్ధ తంత్రాలను అమలు చేస్తుంటాయి. ఆ క్రమంలో ప్రత్యర్థులను తమవైపు తిప్పుకోవడం ఒక వ్యూహం. అలాంటి వ్యూహాలకు సులభంగా చిక్కేది ఎవరంటే.. దేశంలోని కాంగ్రెస్ పార్టీ నేతలే. ఈ పరిస్థితి కేవలం గుజరాత్ వంటి రాష్ట్రానికే పరిమితం కాలేదు. తెలంగాణలోనూ కొందరు నేతలు భారత రాష్ట్ర సమితి కు కోవర్టులుగా పనిచేశారన్న ఆరోపణలు ఎదుర్కొన్నారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోనూ వెతికితే కోవర్టులు చాలా మంది కనిపిస్తారు. పార్టీ గెలిచే అవకాశం లేదన్న నిరాశ, నిస్పృహలు ఆవహించినప్పుడు ఈ తరహా పరిస్థితి ఎక్కువగా తలెత్తుతుంది. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల్లో రాజకీయాలు విపరీతమైన ఖర్చుతో కూడుకున్నాయి. తాను గెలిచినా పార్టీ ఓడితే.. ఎన్నికల్లో పెట్టిన ఖర్చు తిరిగి రాబట్టుకొనే అవకాశం ఉండదు. ఇలాంటప్పుడు అధికారంలోకి ఉన్నవారితో చేతులు కలిపితే కనీసం పెట్టుబడి వెనక్కి వస్తుంది అన్నది కొందరి ఆలోచన. కొందరైతే ఇదంతా ఎందుకని.. ఏకంగా గెలుపొందిన తర్వాత పార్టీ ఫిరాయించి మరీ అధికార పక్షంలో చేరిపోతున్నారు. ఎలాగూ స్పీకర్ అధికారపక్షం నుంచే ఉంటారు కాబట్టి పదవీకాలం పూర్తయ్యేవరకు తమ అనర్హత వేటు వంటి చర్యలు ఉండవన్న భరోసా వారికి ఎలాగూ ఉంటుంది. కాంగ్రెస్ నుంచి ఫిరాయించిన స్థాయిలో బీజేపీ వంటి సైద్ధాంతికంగా బలంగా ఉన్న పార్టీల నుంచి జరగవు. అంటే కాంగ్రెస్ పార్టీలో తమ నేతలను కట్టిపడేసే సైద్ధాంతిక బలం కూడా లేదని అర్థమవుతోంది. కాంగ్రెస్ పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం ఎక్కువ అన్న మాట తరచుగా వినిపిస్తూ ఉంటుంది. నిజమే. అది ఏ స్థాయిలో అంటే.. నేతలు పార్టీకి నష్టం కలిగినా ఫర్వాలేదు అన్న స్థాయిలో కుమ్మలాడుకునే స్థాయిలో అక్కడ ప్రజాస్వామ్యం ఉంటుంది. పార్టీ నాయకత్వాన్ని ప్రశ్నిస్తూ సవాళ్లు, విమర్శలు లేవనెత్తినా సరే అక్కడ చెల్లబాటవుతుంది. ఇటీవల హర్యానా, మహారాష్ట్ర మరియు ఢిల్లీ వంటి రాష్ట్రాల్లో జరిగిన అనేక అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత పార్టీలో జాతీయ స్థాయిలో అంతర్గత కలహాలు, గందరగోళంతో పోరాడుతోందని స్పష్టంగా తెలుస్తుంది. శశి థరూర్ నుంచి ముంతాజ్ అహ్మద్ వరకు చాలా మంది సీనియర్ పార్టీ నాయకులు పార్టీలో తమ పాత్రలతో సంతోషంగా లేరని బహిరంగంగా వ్యాఖ్యానిస్తున్నారు. పార్టీ నాయకులు మాత్రమే కాదు, ఇండియా కూటమి సభ్యులు కూడా రాహుల్ నాయకత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. ముందు ఇంట నెగ్గి, రచ్చ గెలవాలని.. ఆ క్రమంలో పార్టీలో ప్రక్షాళన చేపట్టి తనవెంట వచ్చే వారిని మాత్రమే ముందుకు తీసుకెళ్లాలని రాహుల్ గాంధీ చూస్తున్నారు. తన నాయకత్వంపై సందేహాలు వ్యక్తం చేస్తున్న నేతలను వదిలించుకునేందుకు ఎత్తుగడలు వేస్తున్నారు. అందులో భాగమే తాజా హెచ్చరికలని రాజకీయ పండితులు భావిస్తున్నారు.

## బాల్యవివాహాల నిర్మూలనకు అశ్రీత ఎన్జీఓ ఉద్యమం

### - వనస్థలిపురం శ్రీ విఘ్నేశ్వరుని దేవాలయంలో మత పెద్దలతో అవగాహన కార్యక్రమం-

### నాగేష్ నాగరాజు నేతృత్వంలో అశ్రీత సంస్థ ప్రతినిధుల చైతన్య యాత్ర




తెలంగాణ పత్రిక /ప్రత్యేక ప్రతినిధి, హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బాల్యవివాహాలను నిర్మూలించేందుకు అశ్రీత ఎన్జీఓ చేపట్టిన చైతన్య కార్యక్రమాల్లో భాగంగా, వనస్థలిపురం శ్రీ విఘ్నేశ్వరుని దేవాలయం ప్రాంగణంలో మత పెద్దలతో కలిసి ప్రత్యేక అవగాహన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అశ్రీత ఎన్జీఓ ప్రతినిధులు విజయవంతంగా నిర్వహించారు. సంస్థకు చెందిన తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ నాగేష్ నాగరాజు నేతృత్వంలో ఈ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా మత పెద్దలు మాట్లాడుతూ ం "బాల్యంలో జరిగే వివాహాలు యువత ఆరోగ్యాన్ని, విద్యను ప్రభావితం చేస్తాయి. బాలికలు కనీసం 20 సంవత్సరాలు, బాలురు 21 ఏళ్లు నిండిన తరువాతే వివాహం జరగాలి. అప్పుడే వారు స్వయం నిర్ణయాలు తీసుకునే స్థాయికి ఎదుగుతారు" అని తెలిపారు. అశ్రీత ఎన్జీఓ ప్రతినిధులు వివరిస్తూ"మత పెద్దల సహకారంతో ప్రజల్లో అవగాహన పెంచడం ద్వారా బాల్యవివాహాల రుగ్మతను సమూలంగా నిర్మూలించేందుకు మేము కృషి చేస్తున్నాం. ఇది సమాజంలో ధృఢమైన మార్పుకు దారితీయాలని ఆశిస్తున్నాం" అని తెలిపారు. కార్యక్రమా నికి స్థానిక ప్రజలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై, తమ మద్దతు తెలిపినందుకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. మత పెద్దలు ఎన్జీఓ సభ్యులను అభినందించారు.

## బసవేశ్వర చరిత్ర భావితరాలకు అందించాలి

### జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో (తెలంగాణ పత్రిక): హైందవ మతాన్ని సంస్కరించిన బసవేశ్వరుడి చరిత్ర భావితరాలకు అందించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ బసవేశ్వర జయంతి వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్ తో కలిసి హాజరై బసవేశ్వరుడి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశంలోని కర్ణాటక రాష్ట్రంలో బాగేవాడి గ్రామంలో జన్మించిన బసవేశ్వరుడు 12 వ శతాబ్దంలో హైందవ మతాన్ని సంస్కరించిన వారిలో ప్రముఖుడని తెలిపారు. సమాజంలో కుల వ్యవస్థ, వర్ణ విభేదాలు, లింగ వివక్షతను సమూలంగా వ్యతిరేకించిన అభ్యుదయ వాది అని, లింగాయత ధర్మం స్థాపించి వచన సాహిత్యంతో కుల మతాలకు అతీతంగా సమాజాన్ని ఏకం చేశారని అన్నారు. బసవేశ్వరుడు తన వచనాలను సులువుగా ప్రజలకు అర్థమయ్యే రీతిలో బోధించేవారని, ఇలాంటి మహనీయుల చరిత్ర భావితరాలకు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి సజీవన్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు అలిబిన్ అహ్మద్, వెనుకబడిన తరగతుల సంఘాల నాయకులు, వీర శైవ సంఘా నాయకులు దీకొండ సతీష్ , దేవన్న , వాసుదేవన గిరీష్, గంగాధర్ లతో పాటు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ చట్ట పై అవగాహన సదస్సు



తెలంగాణ పత్రిక ఏప్రిల్ 30 ఇల్లంతకుంట :ఇల్లంతకుంట మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం వక్ఫ్ చట్ట పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు భూమల్ల అనిల్ కుమార్ మాట్లాడుతూ వక్ఫ్ చట్ట పేద ముస్లింల సంక్షేమం కొరకే తీసుకురావడం జరిగిందని అన్నారు. వక్ఫ్ బోర్డు ఇప్పటివరకు ముస్లిం పెత్తందారుల చేతుల్లో ఉన్నదని, లక్షల ఆస్తుల నుండి వేలకోట్ల రూపాయల ఆదాయాన్ని కొన్ని ముస్లిం కుటుంబాలు మాత్రమే అనుభవిస్తున్నాయని అని అన్నారు. దేశంలో లక్షల కొద్ది పేద ముస్లింలకు వక్ఫ్ ఆస్తుల ఆదాయం దక్కకుండా కొంతమంది పెత్తందారులు స్వాహా చేశారని అన్నారు. వక్ఫ్ బోర్డు రాజ్యాంగబద్ధం చేయడం ద్వారా వక్ఫ్ ఆస్తులు, వక్ఫ్ ఆదాయం సంబంధించిన పారదర్శకత వస్తుందని అన్నారు. ఇట్టి ఆస్తులను , ఆదాయాన్ని పేద ముస్లింలకు అందించే విధంగానే కేంద్రం చట్ట సవరణ చేయడం జరిగిందని అన్నారు. పేద ముస్లింల న్యాయం కోసమే చట్ట సవరణ జరిగిందని అన్నారు. కానీ ప్రతిపక్షాలు చట్ట సవరణపై అబద్ధపు ప్రచారాలు చేస్తున్నాయని మండిపడ్డారు. గతంలో ట్రిపుల్ తలక్ సంబంధించిన చట్టం ద్వారా మహిళలకు న్యాయం జరిగిందని అన్నారు. నేడు వక్ఫ్ చట్టం పేద ముస్లింల న్యాయం కోసం అని మరోసారి గుర్తు చేశారు . ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా కౌన్సిల్ మెంబర్ బత్తిని సాయి గౌడ్, మాజీ మండల అధ్యక్షులు నాగసముద్రాల సంతోష్, జిల్లా నాయకులు కొలనూరు ముత్తక్క, మామిడి హరీష్, మాజీ అసెంబ్లీ కో కన్వీనర్ బత్తిని స్వామి మండల నాయకులు పొన్నం కృష్ణ పాల్గొన్నారు

## ప్రజా చైతన్యం ద్వారానే

## కుల వివక్ష, నిర్మూలన సాధ్యమౌతుంది

### - బర్రె సుదర్శన్ డి వి ఎం సి సభ్యులు -

### కొడారి వెంకటేష్ సామాజిక కార్యకర్త



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 30:ఆధునిక భారతదేశంలో ఇంకా అంటరానితనం,కుల వివక్ష కొనసాగడం చాలా దురదృష్టకరమని జిల్లా ఎస్సీ/ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బర్రె సుదర్శన్ అన్నారు. బుధవారం భువనగిరి మండలం చీమల కొండూరు గ్రామంలో జరిగిన "పౌర హక్కుల దినోత్సవం"లో ఆయన పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర గ్రామీణ ప్రాంతాల్లో కులాల మధ్య అనైక్యత చోటు చేసుకోవడం,ఒకరిని ఒకరు బహిష్కరణ చేసుకోవడం పరిపాటిగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్వాతంత్ర్యం వచ్చి సుమారు 80 సంవత్సరాలౌతున్నా ఇంకా కులాల పేరుతో మతాల పేరుతో మనుషుల మధ్య అగాధం ఏర్పడుతుందని ఆయన ఆవేదన చెందారు ప్రభుత్వ అధికారులు, ప్రతి నెల చివరి రోజున జరిగే పౌరహక్కుల దినోత్సవంలో తప్పనిసరిగా పాల్గొని ప్రజలను చైతన్యం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.సమావేశంలో సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ మాట్లాడుతూ..ఇటీవల తెలంగాణ లోని నిజామాబాద్ జిల్లాలో గౌడ సామాజిక వర్గానికి చెందిన మహిళలను శ్రీ రామ నవమి రోజున గుడిలో నుండి బహిష్కరణ చేయడం, ఆంధ్రప్రదేశ్ లోని కాకినాడ జిల్లా లోని పీఠాపురం లో దళితులను సాంఘిక బహిష్కరణ చేయడం,భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ -17 ప్రకారం చట్టరీత్యా నేరమని ఆయన అన్నారు. ఇలాంటి సంఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు, బాల్యవివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు. ఈ పౌర హక్కుల దినోత్సవం లో హెల్త్ ఆఫీసర్ రమాదేవి వేసవికాలంలో ఆరోగ్య సమస్యలు, నివారణ మార్గాలపై, సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ వసంత కుమారి పిల్లల చదువులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వసతి గృహ సౌకర్యాల గురించి వివరించారు.ఈ సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ ప్రణయ్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రమాదేవి,సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ డి .కే. వసంత కుమారి, గ్రామ ఇంచార్జీ కార్యదర్శి సుక్క పరమేష్, మాజీ సర్పంచ్ పల్లెర్ల అంజయ్య,ఎం ఎల్ హెచ్ పి దివ్య,ఆశా కార్యకర్త, నాయకులు నర్సింగ్ రావు,అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో చలివేంద్రం ప్రారంభోత్సవం




సంగారెడ్డి (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వాసవి దేవాలయ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగినది. యొక్క చలివేంద్రాన్ని ప్రారంభోత్సవానికి టీజీ ఐ.ఐ.సి చైర్ పర్సన్ నిర్మలారెడ్డి ప్రారంభించారు. ప్రజలు వేరే ఊర్లో నుంచి వస్తుంటారు కాబట్టి జిల్లా కేంద్రమైనటువంటి ఆసుపత్రిలో చలివేంద్రం తప్పకుండా ఉండాలని ఆమె తెలిపారు. దూరం నుంచి వచ్చిన ప్రాంతాల వారికి తప్పకుండా మీరు చల్లటి నీరు అవసరమని అలాంటప్పుడు ఈ చలివేంద్రం వాసవి దేవాలయ సంస్థ వారు అనంత లక్ష్యంతో పాజి ఏర్పాటు చేయడం ఆనందమే నా సంఘటన అని ఆమె తెలిపారు. అన్నదానంగానే నీళ్లలో దానం గాని చేయడం వల్ల మనుషులకు మంచితనం పెరుగుతుందని ఆమె తెలిపారు. ఏది ఏమైనా ప్రజలకు అందుబాటులో ఉండి మంచినీరు అందించడం గర్వకారణమని ఆమె తెలిపారు.

## పదవ తరగతి ఫలితాల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోనాపూర్ - పెంబట్ల విద్యార్థుల ప్రభంజనం




సారంగపూర్ (తెలంగాణ దినపత్రిక) ఏప్రిల్ 30జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోనాపూర్- పెంబట్ల పాఠశాలలో విడుదలైన ఫలితాలలో భాగంగా అందులో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు లహరి (561/600),పురాణం కవిత 550/600,శ్రావ్యశ్రీ(550/600).గణితంలో 100/100 కు వచ్చాయి. పాఠశాలలో ఆంగ్ల మాధ్యమం మీడియం 100% విద్యార్థులు పాస్ అయ్యారు. తెలుగు మాధ్యమం 99% పాస్ అయ్యరు.విద్యార్థులను సారంగాపూర్ మండల్ బి.ఆర్.ఎస్ అధ్యక్షుడు తేలు రాజు అభినందనలు తెలిపారు.

## భాజోజు శేష భూషణం కుటుంబానికి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా పరామర్శ



తల్లాడ, ఏప్రిల్ 30 (తెలంగాణ పత్రిక)తల్లాడ మేజర్ పంచాయతీ గ్రామంలో తల్లాడ విశ్వ బ్రాహ్మణ అధ్యక్షులు, తల్లాడ బంగారు షాపుల అధ్యక్షులు, రిటైర్డ్ ఎంఈవో భాజోజు శేష భూషణం ఇటీవల మరణించగా బుధవారం వారి కుటుంబాన్ని సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పరామర్శించారు. ఈ సందర్భంగా భాజోజు శేష భూషణం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తల్లాడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి, రాయల రాము, గొడుగునూరి లక్ష్మీరెడ్డి, శ్రీనివాసరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గుర్నామ్ సింగ్ సిద్ధు టీం ను స్వాగతించిన మద్దిశెట్టి



సత్తుపల్లి, ఏప్రిల్ 30 (తెలంగాణ పత్రిక)బీజేపీ బీజేఎంసీ పంజాబ్ రాష్ట్ర అధ్యక్షులు అంగ్రేజ్ సింగ్ సోదరులు సినీ నటులు గుర్నామ్ సింగ్ సిద్ధు, వారి టీం హైదరాబాద్ లో సినీ షూటింగ్ కి రావడం జరిగింది. హైదరాబాద్ లోని శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో వారిని బీజేపీ బీజేఎంసీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మద్దిశెట్టి సామేలు ఘనంగా స్వాగతించి వారిని ఫిల్మ్ ఇండస్ట్రీ కి తీసుకొని వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ బీజేఎంసీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు పలగాని శ్రీనివాసరావు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద వధువు పెళ్లికి పుస్తే మట్టెలు బహుకరణ...

నంగునూరు, ఏప్రిల్ 30(తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా సిద్దిపేట అర్బన్ మండలం చిన్న గుండవెల్లి గ్రామానికి చెందిన మల్యాల కనకవ్వ కూతురు శ్రియ వివాహానికి నంగునూరుకు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త మంగు ఫణి రాజు పుస్తె మట్టెలు అందించారు. మల్యాల కనకవ్వ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి ఆమె కూతురు వివాహానికి అండగా నిలవాలని నంగునూరులోని ప్రముఖ పారిశ్రామికవేత్త మంగు ఫణి రాజును కోరారు. వెంటనే స్పందించిన మంగు ఫణి రాజు పుస్తే మట్టెలు ఇవ్వడానికి అంగీకరించారు. ఈ మేరకు పుస్తె మట్టెలను బుధవారం దేవులపల్లి యాదగిరికి పంపించారు. ఈ పుస్తే మట్టెలను దేవులపల్లి యాదగిరి చేతుల మీదుగా వధువు శ్రియ తల్లి మల్యాల కనకవ్వకు బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో అనరాజు నాగరాజు, చెలికాని యాదగిరి, రాగుల కనకయ్య, రాగుల కృష్ణ, గోనెపల్లి శివప్రసాద్ గౌడ్, తిప్పని రాజేశ్వర్, దేవులపల్లి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



## పదిలో మెరిసిన పల్లె ఆణిముత్యాలు...

## శాన్వి( 566), నక్షత్ర( 562), సాన్విక రెడ్డి (561)..

### - శుభాకాంక్షలు తెలిపిన పాఠశాలల యజమాన్యాలు...

### - అభినందించిన మండల విద్యాధికారిణి శోభారాణి..





తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, ఏప్రిల్ 30. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విడుదలైన పదో తరగతి పరీక్షల్లో కార్పొరేట్ పాఠశాల దీటుగా వీణవంక మండలంలో విజయకేతనం ఎగరవేశారు. మొదటి స్థానంలో కేరళ స్కూల్ విద్యార్థిని వి. శాన్వి (566 )మార్కులు సాధించగా, రెండో స్థానంలో చల్లూరు జెడ్పిహెచ్ఎస్ విద్యార్థిని ఎన్. నక్షత్ర (562) మార్కులు సాధించగా, తృతీయ స్థానంలో కేరళ హైస్కూల్ వీణవంక విద్యార్థిని కె. సాన్విక రెడ్డి (561) మార్కులు సాధించి,వీణవంక మండలాన్ని ఉన్నత స్థానంలో నిలిపారు. వీణవంక మండల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు కలిపి 12 హైస్కూల్ ఉండగా, పదవ తరగతి పరీక్షలకు 309 మంది హాజరు కాగా, 305 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు కాగా, నలుగురు విద్యార్థులు ఫెయిల్ అయ్యారు.వీణవంక మండల ఉత్తీర్ణత శాతం 98.7 సాధించగా, పదిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు పూల గుచ్చాలు అందజేస్తూ, శుభాకాంక్షలు తెలియజేశారు. పదో తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు మండలంలో ఉత్తమ స్థానంలో నిలిచిన విద్యార్థులను , మండల విద్యాధికారిని శోభారాణి, అభినందిస్తూ పూలగుచ్చాలు అందజేశారు.

## వీణవంక తహసీల్దార్ గుర్రం శ్రీనివాస్ బదిలీ..

### నూతన తహసీల్దారుగా జి మంజుల నియామకం...

### ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి..



తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, ఏప్రిల్ 30: కరీంనగర్ జిల్లాలో పలు మండలాలలో తహసిల్దారుగా సేవలందిస్తున్న, పలు మండలాలకు చెందిన 14 మంది తహసిల్దార్లను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి బుధవారం సాయంత్రం బదిలీల ఉత్తర్వులు జారీ చేశారు. సాధారణ బదిలీలలో భాగంగా వీణవంక మండల తహసిల్దార్ గుర్రం శ్రీనివాస్ గౌడ్ ను, వెన్కేపల్లి- సైదాపూర్ మండలం కు బదిలీ చేయగా, ఆ స్థానంలో పనిచేస్తున్న మండల తహసీల్దార్ జి మంజుల ను వీణవంక మండల నూతన తహసిల్దారుగా బదిలీ చేస్తూ, జిల్లా కలెక్టర్, ఆయా మండలాల తహసిల్దార్లకు బుధవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. వీణవంక మండలంలో తహసిల్దారుగా సేవలందించిన గుర్రం శ్రీనివాస్ గౌడ్ కు మండల మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీల నేతలు, రెవెన్యూ సిబ్బంది, మిత్రులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం తహసిల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. నాకు ఇన్ని రోజులు మండల ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, పార్టీ నేతలకు, పాత్రికేయ మిత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## బీరన్న దేవాలయాన్ని

## శుభ్రపరచిన హనుమాన్ భక్తులు...



తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, ఏప్రిల్ 30.వీణవంక మండల కేంద్రంలోని గొల్ల, కురుమల ఇలవేల్పైన బీరన్న దేవాలయాన్ని అక్షయ తృతీయ సందర్భంగా బుధవారం హనుమాన్ భక్తులు శుభ్రపరచారు. బీరన్న దేవాలయంలో ప్రతి సంవత్సరం హనుమాన్ మాలదారులు ఆలయ ప్రాంగణంలో కుటీరం ఏర్పాటు చేసుకుని, హనుమాన్ పీఠం ప్రతిష్టాపన చేసుకుని, 21 రోజులు భక్తిశ్రద్ధలతో, ఉదయం సాయంత్రం శ్రీరామ నామాన్ని జపిస్తూ, మూడు పూటలు స్నానమాచరిస్తూ, సూచి, శుభ్రతతో ఉదయం సాయంత్రం దేవాలయాన్ని దర్శిస్తూ, మధ్యాహ్న సమయంలో భిక్ష స్వీకరిస్తూ, సాయంత్రం సమయంలో భజన పాటలు పాడుతూ, నిత్య హనుమాన్ ఆరాధనలో ఉంటూ, హనుమాన్ శోభాయాత్రను ఘనంగా నిర్వహిస్తూ, కొండగట్టు, భద్రాచలం, ఇల్లందకుంట లాంటి వైష్ణవ క్షేత్రాలను తిరుగుతూ, శ్రీరామ చంద్ర స్వామిని, హనుమాన్ దర్శిస్తూ, చివరికి హనుమాన్ జయంతి రోజున మాల విరమణ చేయడం జరుగుతుందని, మాల వేసుకునే ఒకరోజు ముందు బీరన్న దేవాలయాన్ని హనుమాన్ భక్తులు అందరం కలిసి దుమ్ము ధూళి లేకుండా చేసి, నీటితో గంటల తరబడి శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో ముష్కి శ్రీనివాస్, ముద్దెర శ్రీనివాస్, మల్లెత్తుల సదానందం,బొమ్మ శంకర్, కొలుపుల మహేష్, తాళ్ల పెల్లి అఖిల్, కొలుపుల శివ, తాళ్ల పెల్లి పవన్ కుమార్ , తాళ్లపల్లి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి లో ఉత్తీర్ణులైన విద్యార్థులను

## అభినందించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 30:జిల్లాలో పదవ తరగతి పరీక్షలు పాసైన ప్రతి విద్యార్థి కి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు.యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణపూర్ మండలంలోని కంకణాల గూడెం ( షెరిగూడం ) కలెక్టర్ దత్తత తీసుకున్న విషయం విదితమే..సదరు విద్యార్థి 10వ తరగతిలో 73% మార్కులతో ప్రథమ స్థానంలో ఉత్తీర్ణత సాధించడంతో కలెక్టర్ భరత్ చంద్ర చారి కి ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఫోన్ ద్వారా ... భరత్ చంద్ర చారి తో మాట్లాడారు. అన్న మాట నిలబెట్టుకున్నావు. మీ ఇంటికి వస్తా... వచ్చి నీకు సన్మానం చేస్తా అన్నారు.పదవ తరగతి అనేది విద్యార్థికి మైలు రాయి లాంటిది అనేది భారత్ చంద్ర చారి నిరూపించారన్నారు.ఈ విజయ సాధనలో పాలుపంచుకున్న భరత్ చంద్ర తల్లి విజయలక్ష్మి కి కూడా కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా భరత్ చంద్ర చారి స్పందిస్తూ...నన్ను కష్టపడి చదివేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న మా అమ్మకి , గురువులకు, ప్రత్యేకంగా జిల్లా కలెక్టర్ గారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను అని అన్నారు.బుధవారం కలెక్టర్ ఛాంబర్ లో ఇంచార్జీ జిల్లా విద్యా శాఖ అధికారి ప్రశాంత్ రెడ్డిని 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించినందుకు సన్మానించి అభినందనలు తెలిపారు.జిల్లాలో మొత్తం 8,622 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు వ్రాయగా 8,432 మంది ఉత్తీర్ణత సాధించి 97.80% శాతం నమోదయ్యారన్నారు.గత సంవత్సరం 10వ తరగతి ఫలితాల సాధనలో జిల్లా 25వ స్థానంలో ఉండగా ఈ ఏడాది రాష్ట్రంలో 7వ స్థానంలో నిలిచామని, జిల్లాకే గర్వకారణంగా ఉందని కలెక్టర్ తెలిపారు.ఇదే స్ఫూర్తి తో మరింత పట్టుదలతో విద్యార్థులందరు కష్టపడి చదివి జిల్లాను రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలపాలని కోరారు.

## గంగాధర ఎంపీఓ జనార్దన్ రెడ్డికి పదవీ విరమణ సన్మాన కార్యక్రమం



కొడిమ్యాల ఏప్రిల్ 30. తెలంగాణ పత్రిక. .జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం చెప్యాల గ్రామ వాస్తవ్యులు దాశిపల్లి జనార్దన్ రెడ్డి గంగాధర మండల ఎంపీ ఓ పనిచేస్తూ బుధవారం పదవీ విరమణ కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా జనార్దన్ రెడ్డికి పలువురు గ్రామస్తులు మిత్రులు శాలువతో సన్మానం చేసి వారు చేసిన సేవలు గుర్తు చేశారు.గ్రామ మాజీ సర్పంచులు ఊట్కూరి రాజశేఖర్ రెడ్డి, అక్క పెల్లి రాజేశం, మాజీ వైస్ ఎంపీపీ ఊట్కూరి మల్లారెడ్డి , ఆర్.టి.ఐ జిల్లా అధ్యక్షులు అక్క పెల్లి రవీందర్, రెడ్డి సంఘం అధ్యక్షులు రాంరెడ్డి, పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు వడ్లకొండ బుచ్చి రాములు, ఓరగంటి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్

# ఇండ్లు మంజూరు చేయాలి

### భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంటా రవికుమార్ గ ఆధ్వర్యంలో నిర్వహించిన జర్నలిస్టుల డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం మహాధర్నా కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి




ఉమ్మడి వరంగల్ జిల్లా ఏప్రిల్ 30 (తెలంగాణపత్రిక) ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మార్తినేని ధర్మారావు , వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే బిజెపి సీనియర్ నాయకులు వన్నాల శ్రీరాములు , మాజీ మహబూబాద్ పార్లమెంట్ సభ్యులు అజ్మీరా సీతారాం నాయక్ , వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ , బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు చాడ శ్రీనివాస్ రెడ్డి , బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ , వన్నాల వెంకటరమణ , రత్నం సతీష్ షా , గురుమూర్తి శివకుమార్ , జిల్లా ప్రధాన కార్యదర్శులు బాకం హరి శంకర్ , మల్లాడి తిరుపతి రెడ్డి పాల్గొనడం జరిగింది. అనంతరం గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉన్న జర్నలిస్టు సోదరులందరినీ గత 11 సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వాలు నయవంచనకు గురి చేస్తు డబల్ బెడ్ రూంలు కేటాయించి కట్టించడంలో అలసత్వం ప్రదర్శిస్తున్నారు, ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం బుద్ధి తెచ్చుకొని అర్హులైన జర్నలిస్టు సోదరులందరికీ వెంటనే డబుల్ బెడ్ రూమ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ లకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా నిధులు కేటాయించినప్పటికీ ప్రభుత్వాలు ఉపయోగించుకోవడంలో విఫలమై పేద మధ్యతరగతి జర్నలిస్టుల సోదర కుటుంబాల జీవితాలతో చలగాటమాడుతూ కాలక్షేపం చేస్తున్నారు అని అన్నారు అంతే కాకా జర్నలిస్టుల హెల్త్ స్కీమ్ జె హెచ్ ఎస్ పరిమితి రెండు లక్షల నుండి 10 లక్షలకు పెంచాలి. అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో జే హెచ్ ఎస్ పనిచేయడంతో పాటు అన్ని వ్యాధులకు వర్తింపజేయాలి. వరంగల్ ప్రెస్ క్లబ్ కు స్థలం కేటాయించాలని డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, వివిధ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, వివిధ మోర్చాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## టెన్త్ ఫలితాల్లో స్టేట్ ఫస్ట్

## ర్యాంక్ సాధించిన కేఓఎస్ విద్యార్థిని కృతి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) ఏప్రిల్ 30: పదో తరగతి ఫలితాల్లో కాకతీయ ఒలంపియాడ్ స్కూల్ (కేవోస్) విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ప్రభంజనం సృష్టించారు.పాఠశాలకు చెందిన ఎస్.కృతి 596 ఎస్ఎస్సి మార్కులతో స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించింది. బుధవారం వెలువడిన ఫలితాల్లో తమ విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించినట్లు చైర్పర్సన్ విజయలక్ష్మి తెలిపారు.596 మార్కులతో స్టేట్ ఫస్ట్ కేవోఎస్ విద్యార్థిని కృతి పదో తరగతి ఫలితాల్లో 596 మార్కులు సాధించి స్టేట్ ఫస్ట్ ర్యాంకు కైవసం చేసుకుంది.హిందీ మినహా మిగతా అన్ని సబ్జెక్టుల్లో నూటికి నూరు శాతం గ్రేడ్ పాయింట్లు సాధించి స్టేట్ టాపర్ గా నిలిచింది.ఈ సందర్భంగా విద్యార్థినిని కాకతీయ యాజమాన్యం అభినందించింది. రాష్ట్రస్థాయిలో ఫస్ట్ ర్యాంకు సాధించి విద్యాసంస్థకే కాకుండా జిల్లాకు మంచి పేరు తీసుకువచ్చిందని డైరెక్టర్లు రామోజీరావు, తేజస్విని, రాజా కొనియాడారు. అనంతరం విద్యార్థిని కృతి మాట్లాడుతూ.. కేవోఎస్ స్కూల్ అందించిన ఉత్తమ విద్యతోనే తాను స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించగలగానని తెలిపింది. ప్రతి సబ్జెక్టులో ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని వివరించింది. డైరెక్టర్లు రామోజీ,డైరెక్టర్ తేజస్విని ప్రత్యేక చొరవ తీసుకుని ప్రతి విద్యార్థి రాణించేలా వెన్నంటి ప్రోత్సహించారని తెలిపింది. అంతేకాకుండా తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎంతో ఉందని చెప్పింది.అందరి కృషి వల్లే తాను మొదటి ర్యాంకు సాధించినట్లు వెల్లడించింది.రాష్ట్రస్థాయిలో కేవోఎస్ మరిన్ని ర్యాంకులు కేవోఎస్ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో మరిన్ని ర్యాంకులు సాధించారు.నితీష్ (591 మార్కులు), ఎస్ఎన్వి.అఖిల్ (590), డి.కృతి(587),సాయి శ్రేయస్, వర్షిని(586),ఆదిబా సిద్ధికి, గౌతం (585),జశ్వంత్ (584),అస్త గౌర్ (583),భవాని,యోచన (582) మార్కులతో రాష్ట్ర స్థాయిలో మెరిశారు.ఈ సందర్భంగా వీరిని కాకతీయ యాజమాన్యం అభినందించింది.

## ఆపరేషన్ కగర్ ను తీవ్రంగా ఖండిస్తున్నాం

### - మావోయిస్టులతో వెంటనే శాంతి చర్చలు జరపాలి - ఆదివాసులను అడవుల నుంచి నిర్మూలించే పద్ధతిని మానుకోవాలి - ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ కమిటీ డిమాండ్



అదిలాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో (తెలంగాణ పత్రిక): ఆపరేషన్ కగర్ నరమేధాన్ని వెంటనే నిలిపివేయాలని, నక్సలైట్ల తో శాంతి చర్చలు జరపాలని , ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన తుడుం దెబ్బ సమావేశంలో తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు కోవ విజయ్ కుమార్ మాట్లాడుతూ చత్తీస్ ఘడ్ రాష్ట్రంలోని కర్రెగుట్ట ప్రాంతంలో జరుగుతున్న ఆపరేషన్ కగార్ నరమేధాన్ని వెంటనే నిలిపివేయాలని నక్సలైట్లతో శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేస్తూ ఆపరేషన్ కగర్ పేరు మీద అడవిని నమ్ముకొని బ్రతుకుతున్న ఆదివాసులను ఊచకోస్తున్న తరుణం , అడవిని కాపాడుతున్న ఆదివాసీల మీద యుద్ధం ప్రకటించడం అంటేనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలుఆపాలని ఆన్నారు. ప్రభుత్వాలు ఎంత దారుణానికి ఒడికట్టిందో తెలుస్తుందని , శత్రుదేశాల మీద యుద్ధం ప్రకటించినట్టు స్వదేశంలోని ఓటర్ల పై కూడా యుద్ధం చేయడం అంటేనే అటవీ సంపదను బహుళ జాతి కంపెనీలకు కట్టు పెడతామని చేస్తున్న ప్రయత్నం నిత్య అవసరపు వస్తువులను కూడా మెసేజ్ దిస్తూ ఆకలి మరణాలను ప్రోత్సహిస్తూ ఆదివాసులను అంతమొందించాలనే చూస్తున్న తీరు ఏమాత్రం సరికాదనితెలిపారు. శాంతి చర్చలు జరపకుండా మావోయిస్టులపై హత్యాకాండ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు... సాయుధాలైన మావోయిస్టులకు పోలీసు బలగాలకు మధ్య జరుగుతున్న యుద్ధంలో అది లేదని బలగాలు అటవీ ప్రాంతాన్ని చుట్టుముట్టి ఆదివాసీలను భయభ్రాంతులకు గురిచేసి వారిని అడవుల నుంచి వెళ్ళగొట్టేలా ఉందని అన్నారు. అక్కడ మానవ ఆదివాసి హక్కుల హరణ జరుగుతుందని వాపోయారు , కాబట్టి నక్సలైట్లతో శాంతి చర్చలకు పిలుపునిచ్చి వారితో శాంతి చర్చలకు సమావేశం ఏర్పాటు చేయాలని ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయకుంటే ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ ఆధ్వర్యంలో భారీ నిరసనకు దిగుతామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తెలుపుతున్నామని అన్నారు.... ఈ కార్యక్రమంలో అయనతోపాటు తుడుం దెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉయిక చందన్ షావ్, తుడుందెబ్బ జిల్లా ఉపాధ్యక్షులు మడపచి భీంరావ్, తుడుం దెబ్బ జిల్లా నాయకులు గేడం సుభాష్, కనక ప్రకాష్, కోవ బాధిరావు, చాహకటి రామ్ కిషన్ , తదితరులు పాల్గొన్నారు.

## క్రమంగా తగ్గిపోతున్న పులులు, సింహాలు

క్రమంగా తగ్గిపోతున్న పులుల సంతతి పరిరక్షణలో గుజరాత్ లోని గిర్ అభయారణ్యం ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందింది. ఇక్కడ ఆసియాటిక్ సింహాల సంరక్షణకు అనేక జాగ్రత్తలు తీసుకుంటారు. అయితే.. రాష్ట్రంలోని పులులు పెద్ద ఎత్తున మృత్యువాత పడుతున్నాయని అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. 2024 చివరికి గత రెండేళ్లలో రాష్ట్రంలో 286 సింహాలు చనిపోయాయని గుజరాత్ ప్రభుత్వం అసెంబ్లీలో అంగీకరించింది. వాటిలో 228 సహజ కారణాల వల్ల మరణించగా, 58 అసహజ మరణాలు సంభవించాయని తెలిపింది. ఈ సంక్షోభం చిరుతపులి సంతతికి కూడా విస్తరించినట్లు గణాంకాలతో సహా వెల్లడించింది. చిరుతల్లో గత రెండేళ్ల కాలంలో 456 మరణాలు సంభవించినట్లు గుర్తించిన అధికారులు.. వాటిలో 303 సహజ కారణాల వల్ల, 153 అసహజ కారకాలతో ప్రాణాలు కోల్పోయాయని ప్రకటించిందిగిర్ అభయారణ్యం ద్వారా అనేక జాగ్రత్తలు తీసుకుంటున్న గుజరాత్ రాష్ట్రంలోని ఏటికేటా.. సింహాలు, పులుల్లో అసజహ మరణాల సంఖ్య పెరుగుతుండడం కలవరపెడుతోంది. ఇదే విషయమై ప్రతిపక్ష ఎమ్మెల్యే శైలేష్ పర్మార్ అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ.. ఈ గణాంకాలను రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి వివరణ ఇచ్చారు. రెండేళ్ల క్రితం అంటే 2023లో మొత్తంగా 121 సింహాల చనిపోగా, 2024 నాటికి ఆ సంఖ్య 165కు పెరిగిందని అధికారులు తెలిపారు. ఈ మరణాల్లో పెద్ద సింహాలతో పాటు వాటి పిల్లల్లోనూ మరణాలు కనిపిస్తున్నాయని తెలిసింది. గుజరాత్ అధికారుల నివేదిక ప్రకారం.. 2023 నాటి మరణాల్లో.. మొత్తం 58 పెద్ద సింహాలు చనిపోగా, మరో 63 సింహపు పిల్లలు కూడా ప్రాణాలు కోల్పోయినట్లు వెల్లడించారు. ఇక.. 2024 నాటికి ఈ సంఖ్య 85 సింహాలకు పెరగగా.. మరో 80 సింహపు పిల్లలు మృత్యువాత పడ్డాయని తెలిపింది.సింహాల మరణాల్లో సహజ మరణాలు, అసహజ మరణాలుగా వర్గీకరించిన అధికారులు.. సహజ కారణాల వల్ల 102 పెద్ద సింహాలు, 126 పిల్లలు మరణించినట్లు తెలిపారు. అదే సమయంలో అసహజ రీతిలో చనిపోయినట్లుగా గుర్తించిన సింహాల్లో 41 పెద్ద సింహాలు, 17 సింహపు పిల్లలు ఉన్నాయని, ఇవ్వన్నీ అసహజ రీతుల్లో మృత్యువాత పడడవే ఆందోళన కలిగిస్తోందని అంటున్నారు.మొత్తంగా భారత్లో తరిగిపోతున్న సింహాలు, పులల సంరక్షణకు ఎన్నో చర్యలు తీసుకుంటున్నా.. మరోవైపు అంతే స్థాయిలో సంక్షోభం ఇబ్బంది పెడుతోందని అంటున్నారు. ఈ గణాంకాలు గుజరాత్ రాష్ట్రంలో పెరుగుతున్న సంక్షోభానికి ఉదాహరణలు అని చెబుతున్నారు. గుజరాత్ సింహాల సంఖ్య పరిరక్షణ, ఆవాసాల ముప్పుల గురించి ఎన్నో ప్రశ్నలను లేవనెత్తుతున్నాయని అంటున్నారు. సింహాల మరణాల విషయమై ఆందోళనలు కలిగించే విషయాల్ని వెల్లడించిన తర్వాత.. గుజరాత్ ప్రభుత్వం శాసనసభలో చిరుతపులి మరణాలపై ఆందోళనకరమైన గణాంకాలను వెల్లడించింది. 2023లో 225 చిరుతపులుల మరణాలను ప్రభుత్వం నివేదించింది. ఆ మరుసటి ఏడాది 2024లో మరణాల సంఖ్య స్వల్పంగా పెరిగి 231కి చేరుకున్నట్లు తెలిపింది.రాష్ట్రంలోని చిరుతు పులలో 2023లో 154 పెద్ద చిరుతపులులు, 71 పిల్లలు మరణించినట్లు అధికారులు గుర్తించారు. అలాగే.. 2024లో 162 చిరుతపులులు, 69 పిల్లలు



# చీకటి రాజ్యానికి అధిపతి ఎవరు ?

## వేకువజామునే సాగుతున్న అక్రమ ఇసుక దందా !

### - ఆంధ్ర ఇసుక తెలంగాణలో కాసులు పంట ? పట్టుబడిన మారని అక్రమార్కుల తీరు ! అర్ధరాత్రి అంత సెటిల్మెంట్లు ?

అశ్వారావుపేట ఏప్రిల్ 30 (తెలంగాణ పత్రిక) తెలంగాణ రాష్ట్రం ఇసుక అక్రమార్కులపై ఉక్కుపాదం మోపడంతో కొందరు చీకట రాజ్యానికి ఆధిపత్యం వ్యవహారం కొనసాగిస్తూ చీకటి రాజ్యానికి అధిపతి గా కొనసాగుతున్నారు వేకువ జామునే లారీల ద్వారా అక్రమ ఇసుక దందా కొనసాగిస్తూ యదేచ్ఛగా లక్షల గడిస్తున్నారు. తెలంగాణ ఆంధ్రకు సరిహద్దు ప్రాంతంగా ఉన్న అంకంపాలెం నుండి తెలంగాణ ప్రాంతమైన కామయ్యపాలెం మీదుగా తెలంగాణ లో ప్రవేశించి యదేచిగా అక్రమ వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. సరిహద్దు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ లోని ఇసుక ఉచితం పథకం ఉండటంతో పట్టణంలోని కొందరు వ్యాపారస్తులు ఆంధ్రాలోని కొందర అధికారులతో ములఖత్ అయ్యి రాత్రి సమయంలో లారీలు ద్వారా అక్రమ ఇసుక రవాణాలను కొనసాగిస్తున్నారు. ఇటువంటి సంఘటనలు లారీలు పట్టు పడితే అర్ధరాత్రి లోనే సెటిల్మెంట్లు చేసుకొని తెలంగాణలోకి లారీలను రవాణా జరిపించుకొని దిగుమతులను చేసుకునేందుకు ఒప్పందాలను కుదుర్చుకోవడం దీనికి కొందరు అధికారులు కు అనేక రకాలుగా వస్తువులే కాకుండా తిరుబండారాలను సైతం ఏర్పాట్లు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం ఏది ఏమైనా ఆంధ్ర ఇసుక తెలంగాణలో కాసుల వర్షాన్ని కురిపిస్తుందని తేటతెల్లమవుతుంది

**తెలంగాణ వాసి ఆంధ్ర అధికారులతో మలాకాత్ !**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట పట్టణంలోని కొందరు ఆంధ్ర సరిహద్దు ప్రాంతమైన జీలుగుమిల్లి, జంగారెడ్డిగూడెం, కొయ్యలగూడెం. వంటి ప్రాంతాలకు చెందిన రెవెన్యూ అధికారులు మరియు పోలీస్ శాఖకు సంబంధించిన అధికారులతో మలాఖాత్ జరుపుకొని యదేచ్ఛగా అక్రమ ఇసుకను తెలంగాణకు దిగుమతి అయ్యే విధంగా రహదారిని ఏర్పాట్లు చేసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం దీనికి కొయ్యలగూడెం, రాజమండ్రి, కొవ్వూరు, జంగారెడ్డిగూడెం, జీలుగుమిల్లి. పరిసర ప్రాంతాల్లో ఉన్న కొందరు ఫోర్త్ ఎస్టేట్ సభ్యులతో ఒప్పందాన్ని కుదుర్చుకొని ప్రతినిత్యం పదుల సంఖ్యలో రహస్యంగా లారీల ద్వారా ఇసుకను తెలంగాణలోకి రవాణా జరిపిస్తున్నట్లు తెలుస్తుంది దీనికి ప్రధాన కారణం తెలంగాణ రాష్ట్రం అక్రమ ఇసుక పై ఉక్కు పాదం మోపటం తెలంగాణ సరిహద్దు ప్రాంతానికి అతి సమీపంలో ఆంధ్ర ప్రాంతం కలిగి ఉండటం ఆంధ్ర రాష్ట్రం ఉచిత ఇసుక సౌకర్యాన్ని ఏర్పాటు చేయటం అక్రమాలకు కలిసొచ్చిన వరంగా మారింది.

**తెలంగాణలో ఆంధ్ర ఇసుక కాసుల పంట !**

తెలంగాణ రాష్ట్రంలో అక్రమ ఇసుక రవాణాపై ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఉక్కు పాదం మోపిన సంగతి అందరికీ తెలిసిందే ఇటువంటి విషయంలో జిల్లా కలెక్టర్లు ఎస్పీలు కు సైతం ఆదేశాలను చారి చేసి అక్రమ ఇసుక రవాణా పై తగు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేయటంతో కొంతవరకు నియంత్రణ జరిగిందని చెప్పుకోవచ్చు. దీంతో అక్రమార్కులు తెలంగాణ సరిహద్దు ప్రాంతం ఆంధ్ర కలిగి ఉండటంతో అక్కడి రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు ఇంటి అవసరాల నిమిత్తంలో భాగంగా ఉచిత ఇసుక పంపిణీ కార్యక్రమం కొనసాగించడంతో ఇసుక కొనుగోలు జీరో కావడంతో అక్రమార్కులకు రెక్కలు వచ్చినట్లుగా ఉంది దీంతో రెచ్చిపోయిన అక్రమార్కులు రాత్రి సమయంలో పదుల సంఖ్యలో లారీలను తెలంగాణలోకి రవాణా జరిపిస్తూ కాసులు కురిపించుకుంటున్నారు ఒక్కొక్క లారీ ఖరీదు సుమారు 25వేల రూపాయల నుండి 40,000 వరకు వినియోగదారుల వద్ద నుండి అక్రమార్కులు వసూళ్లు చేస్తున్నారని ఆంధ్రలో ఇసుక కొనుక్కోలు జీరో గా కొనసాగితే తెలంగాణలో మాత్రం కాసులు పండేనని తేటతెల్లమవుతుంది ఏది ఏమైనా తెలంగాణకి అతి సమీపాన ఉన్న ఆంధ్ర ప్రాంతం తెలంగాణ అక్రమార్కులకు ఒక వరంగా మారిందని దీంతో



రెచ్చిపోతున్న అక్రమార్కులు ఎక్కువ జాముల దందాలు బరితెగిస్తున్నారని దీని నివారించాలంటే ముఖ్యంగా ఆంధ్ర సరిహద్దు ప్రాంతమైన కామయ్యపాలెం సమీపాన చెక్ పోస్ట్ ను ఏర్పాటు చేస్తే కొంతవరకు నివారణ కొనసాగుతుందని పట్టణం వాసులు తెలుపుతున్నారు.

### యాసంగి పంట కొనుగోలు

## వేగవంతం చేయాలి :మంత్రి ఉత్తమ్

ప్రభుత్వ పరిధిలో అత్యధికంగా రైస్ మిల్లులు మిల్లింగ్ చేసేలా చర్యలు

ఏప్రిల్ 30 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం బుధవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ,పౌరసరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహాన్ లతో కలిసి ధాన్యం కొనుగోలు పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో యాసంగి పంట 2024-25 సంవత్సరంలో 54 లక్షల 89 వేల ఎకరాలలో సాగు జరిగిందని, కోటి 37 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుందని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా దాదాపు 70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉంటుందని అన్నారు.రాష్ట్రంలో ఇప్పటి వరకు 2.55 లక్షల రైతుల నుంచి 19 లక్షల 60 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, వీరికి 2 వేల 289 కోట్లు మద్దతు ధర కింద చెల్లించామని, యాసంగి పంట కింద ఇప్పటి వరకు కొనుగోలు చేసిన 8 .8 లక్షల మెట్రిక్ టన్నుల సన్న రకం ధాన్యానికి బోనస్ చెల్లించడం జరుగుతుందని అన్నారు. రైస్ మిల్లులకు కేటాయించే ధాన్యం విలువలో 35% మాత్రమే మనం బ్యాంక్ గ్యారెంటీ అడిగామని, ఏ అంశంలో మినహాయింపులు ఇవ్వడం కుదరదని మంత్రి పేర్కొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న పౌరసరఫరాల శాఖ కమిషనర్ డిఎస్ చౌహాన్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న రైస్ మిల్లర్లు నిబంధనలు ప్రకారం నడుచుకునేలా కలెక్టర్ అదనపు కలెక్టర్లు పకడ్బందీగా పర్యవేక్షించాలని, అత్యధికంగా రైస్ మిల్లులు ప్రభుత్వ పరిధిలోనే ధాన్యం ప్రాధాన్యతతో బిల్లింగ్ చేసేలా చూడాలని అన్నారు. ధాన్యం రవాణాకు



వాహనాల ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని, రైస్ మిల్లుల వద్ద ధాన్యం బస్తాల అన్ లోడింగ్ ఆలస్యం కాకుండా చూడాలని, హమాలీల కొరత ఉండకుండా జాగ్రత్త పడాలని అన్నారు. ధాన్యం కొనుగోలు అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేకంగా మానిటర్ చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లు తాలు, తరుగు పేరు మీద ఎటువంటి కోతలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద గన్ని బ్యాగులు ఉండాలని రైతులకు నేరుగా ఇవ్వవద్దని, మనం కొనుగోలు చేసిన ధాన్యం నింపేందుకు మాత్రమే వినియోగించాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ,అదనపు కలెక్టర్ బిఎస్ లత, జిల్లా మేనేజర్ జితేంద్రప్రసాద్, డీఎస్ఓ జితేందర్ రెడ్డి , ఆర్డీవో మధుసూదన్, డిఆర్డిఓ రఘువరన్ మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### అకాల వర్షాల కారణంగా

## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

### వర్షానికి ధాన్యం తడవకుండా అవసరమైన టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలి:జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



తెలంగాణ పత్రిక,నల్లగొండ ఏప్రిల్ 30::అకాల వర్షాలను దృష్టిలో ఉంచుకుని దాన్యము కొనుగోలు కేంద్రాలలో కొనుగోళ్లను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు.బుధవారం ఆమె నల్గొండ జిల్లా, నల్గొండ మండలం, నకిరేకల్ మండలాలలోని పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా జిల్లా కలెక్టర్ నల్గొండ మండలం, చందనపల్లి లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడ పరిస్థితులను పరిశీలించారు.ఈ కేంద్రంలో అన్ని సౌకర్యాలు బాగానే ఉన్నప్పటికీ లారీలను పెంచాల్సిన అవసరం ఉందని అందువల్ల మరో రెండు వాహనాలను పెంచి త్వరితగతిన ధాన్యాన్ని మిల్లులకు పంపించాలని ఆదేశించారు. అదేవిధంగా నాణ్యత ప్రమాణాలతో తీసుకువచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని ,ఎక్కడా ఇబ్బంది లేకుండా చూడాలని చెప్పారు.ముఖ్యంగా అకాల వర్షాలు వస్తున్నదృష్ట్యా కొనుగోలులో ఇబ్బందులు ఏర్పడి రైతులు నష్టపోకుండా కొనుగోలును వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. వర్షానికి తడవకుండా అవసరమైన టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ నిర్వాహకులను ఆదేశించారు. రైతులు ఎట్టి పరిస్థితులలో నాణ్యత ప్రమాణాలతో కూడుకున్న ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని చెప్పారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దాన్యం తేమను పరిశీలించారు. అంతేకాక రైతులు తీసుకువచ్చిన పలు ధాన్యం కుప్పలను పరిశీలిస్తూ తాలు , చెత్తా,చెదారంలను పరిశీలించారు. రైతులు ఎలాంటి తాలు లేకుండా మట్టి పెల్లలు, చెత్త లేకుండా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే విధంగా అవగాహన కల్పించాలని చెప్పారు. ఇన్చార్జి రెవెన్యూ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హరీష్, నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, జిల్లా సహకార అధికారి పత్యా నాయక్, తహసిల్దార్ హరిబాబు ,తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

## బాల్య వివాహాలు చేస్తే కఠిన చర్యలు తప్పవు

### - డిసిపిఓ బూర్ల మహేష్

అదిలాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో (తెలంగాణ పత్రిక): బాల్య వివాలు చేస్తే కట్నచరులు తప్పవని డీసీపీవో బూర్ల మహేష్ అన్నారు. కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం నార్లాపూర్ గ్రామంలో బుధవారం ఒక మైనర్ అమ్మాయికి వివాహం జరుగుతున్నట్లు తెలుసుకున్న జిల్లా బాలల సంరక్షణ విభాగం , చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి ఆదేశాల మేరకు ఆ గ్రామానికి వెళ్లి వివాహాన్ని నిలిపివేయడం జరిగింది. అమ్మాయిని కౌన్సిలింగ్ నిమిత్తం బాలల సంరక్షణ కమిటీ ఆదేశాల మేరకు సఖీ కేంద్రానికి తరలించడం జరిగింది. ఈ సందర్భంగా డిసిపిఓ బూర్ల .మహేష్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలో బాల్య వివాహ నిర్మాణాలకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని అదే విధంగా ప్రజలు, పౌర సమాజం అందరూ బాల్యవివాహాల నిర్మూలనకు సహకరించాలని లేనిచో బాల్య వివాహ నిషేధ చట్టం-2006 ప్రకారం రెండు



సంవత్సరాల నాన్ బెయిలెబుల్ శిక్ష , ఒక లక్ష రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లాలో బాల్య వివాహాలు నిర్వహించిన, ప్రోత్సహించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ సూపర్ వైజర్ ఝాన్సీ రాణి, ఉన్నారు

### ప్రొటో కాల్ పాటించని

## అధికారులను సస్పెండ్ చేయాలి

### మా ఆదివాసి ఎమ్మెల్యేకి ఇంత అవమానం జరగటానికి కారణం ఎవరు...?

### ఎమ్మెల్యే నీడాగా వ్యహారిస్తూ అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నది ఎవరు ?

దమ్మపేట ఏప్రిల్ 30 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం యంగ్ అండ్ డైనమిక్ ఆదివాసి ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కు దమ్మపేట మండలం పూసుకుంట/కట్టుకూరు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు పర్యటన భాగంగా మంగళవారం రోజు ఘోర అవమానం జరగటంపై ఆదివాసి సంఘాలు ఉలిక్కిపడ్డాయి ఈ విషయంపై స్పందించిన ఆదివాసీ సంఘాలు స్థానిక ఎమ్మెల్యే ఉన్నాడు అనుకున్నారా...? లేరనుకున్నారా...? అంటూ ఘాటు విమర్శలు కురిపించినప్పటికీ అధికారులకు మాత్రం చలనం లేకుండా పోయింది మంత్రి తుమ్మల నాగేశ్వరావు అయినా పిలిచారా లేకుండా వారంతట వారే వచ్చారా అంటూ కొందరు చెవులు కోరుకొంటున్నారు సమర్థించటంపై కూడా పలు విమర్శలు సమర్థవంతంగా లేవంటూ పలువురు నిపుణులు చర్చించుకుంటున్నారు దమ్మపేట మండలం పూసుకుంట మరియు కటుకూరు గ్రామాలను అభివృద్ధి చేయాలనే ఏకైక లక్ష్యంతో గతంలో తమిళ్ సై కొంతవరకు అభివృద్ధి చేసినప్పటికీ ప్రధాన రహదారి చాలా దూరం ఉండటం పట్ల (సుమారుగా 20 కిలోమీటర్లు) అభివృద్ధికి నోచుకోలేకపోయింది గిరిజన అభివృద్ధి సంస్థ కొంత మేరకు పలు సంస్థల నుంచి వాహనాలు గాని ఇతర ఇతర లోన్లు ఇప్పించడం వంటివి ఉచ్చరించినప్పటికీ అటవీ ప్రాంతంలో నైపుణ్యం లేకుండా పోవాల్సి వచ్చింది ఇదే విషయంపై కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి అభివృద్ధి చేసి తీరాలన్న లక్ష్యంతో ముందుకు వచ్చినప్పటికీ స్థానిక సహచరుడికి తెలియపరచకుండా వచ్చి ఒక ప్రోగ్రాం బదులు వేరువేరు ప్రోగ్రాములు కావాలనే తప్పు దోవ పట్టించడంపై



అనుమానాలు వర్షాం కురుస్తుంది కనీస మర్యాద కూడా ఇవ్వనీ స్థానిక ఎమ్మెల్యేకు ఇంతటి ఘాతుకానికి పాల్పడుతున్నది ఎందుకు...? ఎవరి స్వలాభం కోసం....? నిజంగా అధికారులే మరిచారా...? లేక ఎవరైనా తప్పుదారి పట్టిస్తున్నారా...? ఇలాంటివి మరెన్నో ప్రశ్నలు ఆదివాసి సంఘాల నుంచి బయటికి వస్తున్నాయి స్పందించి జిల్లా కలెక్టర్ మరియు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్పందించి సమయపాలన సమయస్ఫూర్తిని స్పాటించని అధికారులపై చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆదివాసి అన్ని సంఘాల తరఫునుంచి తీవ్రవ ఉద్దితం చేస్తామని ఆదివాసి సంఘం నాయకులు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో కారం శ్రీరాములు, వాసం వెంకటేశ్వరావు, సోయం రామ్మూర్తి, కారం బొజ్జి, వాసం పోలయ్య, తాళ్ల దుర్గయ్య, సున్నం నాగేంద్రరావు, వాడే వీరస్వామి,బండారు సూర్యనారాయణ, కట్రం స్వామి, వంక బాబురావు, స్వయం ముత్యాలు, తాటి శ్రీను, తాటి వెంకటేశ్వర్లు, జక్కం శ్రీను, గడ్డం వెంకటేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు

### పదవ తరగతి ఫలితాల్లో జిల్లా పరిషత్

## ఉన్నత పాఠశాల వెల్దుర్తి విద్యార్థుల ప్రభంజనం

### విద్యార్థులను అభినందించిన మండల విద్యాధికారి యాదగిరి



వెల్దుర్తి, ఏప్రిల్ 30, (తెలంగాణ పత్రిక):వెల్దుర్తి మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో పదోతరగతి విద్యార్థులు సత్తా చాటారు. బుధవారం విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 142 మంది విద్యార్థులకు గాను 140 మంది కుకూనూర్ ప్రభుత్వ పాఠశాలలో 100కు 97 మంది, బండ పోసానిపల్లి లో 45కు 45, మంగల్ పర్తి పరిధిలో 37కు 37, మానేపల్లిలో 13 కు 13, కస్తూరిబాలో 37కు 37, మంది రెసిడెన్షియల్ పాఠశాలలో 69 కి 65 మంది విద్యార్థులు ఉత్తీర్ణ సాధించినట్లు ఎంఈఓ యాదగిరి తెలిపారు. మండల వ్యాప్తంగా పదోతరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను అభినందించారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో అత్యధిక 564 మార్కులు సాధించి మండల టాపర్ గా నిలిచిన గుంటూకు భావన ను అధికారులు శాలువాతో సన్మానించారు. అంతే కాకుండా హనుమాద్రి చంద్ర వర్ధన్ గౌడ్ 553 మార్కులు 2వ ర్యాంకు రాగా జగ్గా శ్రీ చరణ్ 551 మార్కులు 3వ ర్యాంకు వచ్చాయి అన్నారు మేరకు చదువుకున్నారని మంచి ఫలితాలు సాధించాలని సంతోషం వ్యక్తం చేశారు. ఇంటర్మీడియట్లో ఎంపీసీ తీసుకొని శ్రద్ధగా చదివి మంచి ఫలితాలు సాధిస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ యాదగిరి, ప్రధానోపాధ్యాయులు సాంబయ్య తదితరులు పాల్గొన్నారు



## ఎంఎస్ఎన్ ఫార్మా కంపెనీలో ఉద్యోగాలు

### -క్యాంపస్ ఇంటర్వ్యూలో ఎంపికైన నంగునూరు జూనియర్ కళాశాల విద్యార్థులు...

నంగునూరు, ఏప్రిల్ 30(తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లాలో ఎంఎస్ఎన్ ఫార్మా కంపెనీ మంగళవారం నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలలో నంగునూరు జూనియర్ కళాశాల విద్యార్థులు ఉద్యోగాలు పొందారు. కళాశాలకు చెందిన రజిత, అంజలి, నిఖిత అనే ముగ్గురు విద్యార్థులు క్యాంపస్ ఇంటర్వ్యూలో ప్రతిభ చూపి ఉద్యోగాలకు ఎంపికయ్యారు. కళాశాల ప్రధానాచార్యుడు శ్రీనివాస్, భౌతిక శాస్త్రం అధ్యాపకుడు సిహెచ్ దేవయ్య విద్యార్థులకు క్యాంపస్ ఇంటర్వ్యూల కోసం ప్రత్యేక సలహాలు సూచనలు అందజేసి విద్యార్థులను సంసిద్ధం చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రధానాచార్యుడు శ్రీనివాస్ మాట్లాడుతూ గత సంవత్సరం నంగునూరు జూనియర్ కళాశాల నుండి సుమారు 20 మంది విద్యార్థులు ఫార్మా కంపెనీలో ఉద్యోగాలకు ఎంపిక అయ్యారని తెలిపారు. భవిష్యత్తులో నంగునూరు జూనియర్ కళాశాలలో ఆవరణలోనే క్యాంపస్ ఇంటర్వ్యూలు ఏర్పాటు చేసి ఎక్కువ మందికి ఉద్యోగ అవకాశం కల్పిస్తామని తెలిపారు. ఈ ఇంటర్వ్యూలో ఎంపిక అయిన వారికి ఉచిత వసతి గృహ సౌకర్యం, ఉ



చిత డిగ్రీ విద్యతో పాటు నెలకు రూ.15,000ల రూపాయల వేతనం, బీమా సౌకర్యం ఉంటుందని వివరించారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కళాశాల ప్రధానాచార్యుడు శ్రీనివాస్, అధ్యాపక బృందానికి విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# మరణించిన కాంగ్రెస్ నాయకుల కుటుంబాలకు పరామర్శ, నివాళులు

మఠంపల్లి, ఏప్రిల్ 30(తెలంగాణ పత్రిక) సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం రఘునాథపాలెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఉపసర్పంచ్ బొబ్బ వెంకట్ రెడ్డి ఆ కాలం మరణించడం జరిగింది.వారి పార్థివదేహానికి మఠంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూక్య మంజు నాయక్ బుధవారం ఘనంగా నివాళులర్పించడం జరిగింది. అదేవిధంగా కృష్ణా తండా మాజీ సర్పంచ్ బానోతు రామారావు మాతృ మూర్తి చిట్టీ భాయ్ గత రెండురోజులక్రితం మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాముల శివారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిఎసిఎస్ చైర్మన్ జవ్వాజి రామచంద్రయ్య, సంత్ సేవాలాల్ నియోజకవర్గ కన్వీనర్ తులసి రామ్ నాయక్ వైస్ చైర్మన్ బాబు నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు బొబ్బా రవీందర్ రెడ్డి, మాఖం నరసింహారావు, పందిరి పుల్లారెడ్డి, ,గుండ్లపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు త్రిపురం



నర్సింహారెడ్డి, మాజీ ఎం పి టి సి మేడి సామేలు, దస్తగిరి,శ్రీనివాస్ రెడ్డి, నాగేశ్వరావు,అమరారపు ప్రవీణ్,దేవపంగు అచ్చయ్య,మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు బొబ్బా సీతారామరెడ్డి మూడు నాగేశ్వరరావు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# నూతన సైబర్ ఐటి కార్యాలయం ప్రారంభించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**- పోలీసు వ్యవస్థకు వెన్నెముక లా పని చేస్తున్న సైబర్ %డ% ఐటి సెల్.**
**- నేరస్తులను పట్టుకోవడంలో కీలక పాత్ర పోషిస్తున్న సైబర్ %డ% ఐటి సిబ్బంది.**



తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-ఏప్రిల్ 30 :- ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీసు ముఖ్య కార్యాలయం నందు నూతనంగా సైబర్ సెల్ మరియు ఐటీ కోర్ కార్యాలయం ను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ ప్రారంభించారు. యూనిఫాం వేసుకున్న పోలీసు సిబ్బంది ప్రజలకు ఒకవైపు కనిపిస్తుండగా మరో వైపు సిబ్బంది పోలీసు వ్యవస్థకు వెన్నెముక లా పనిచేస్తూ, లా అండ్ ఆర్డర్ కంట్రోల్ లో నేరస్థులను కనుగొనడంలో, నేరాలు జరగకుండా నియంత్రించడానికి వెన్నెముక లా సైబర్ సెల్ మరియు ఐటీ కోర్ సిబ్బంది పని చేస్తూ ఉంటారని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలిపారు. ఐటి కోర్ సైబర్ సెల్ సిబ్బంది ప్రస్తుత ఆధునిక సమాజంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని అనుగుణంగా పనిచేస్తూ, అందించబడిన పరిజ్ఞానాన్ని పూర్తిగా వినియోగించుకొని ప్రజలకు, పోలీసు వ్యవస్థకు అత్యాధునిక సదుపాయాలను సేవలను అందించడంలో కీలక పాత్రను పోషిస్తుందని తెలిపారు. ముఖ్యంగా నేరస్థులను పట్టుకోవడంలో, నేరాలు జరిగిన సంఘటనలో కేసులను చేదించడంలో ముఖ్య భూమిక పాత్ర పోషిస్తూ ప్రజలకు పరోక్షంగా సేవలను అందజేయడం జరుగుతుందని తెలిపారు. సైబర్ మరియు ఐటి సిబ్బంది రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో విధులను నిర్వర్తిస్తుంటారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం జిల్లా పోలీసు వ్యవస్థకు అత్యాధునిక సదుపాయాలను కల్పించిందని వాటిని సద్వినియోగం చేసుకుంటూ మరింత కృత నిశ్చయంతో విధులను నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో డి.ఎస్.పి పోతారం శ్రీనివాస్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు డి వెంకటి, టీ మురళి, రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ గోపికృష్ణ, సైబర్ సెల్ ఇంచార్జ సంజీవ్ కుమార్, ఐటీ సెల్ ఇంచార్జ్ మురాద్ అలీ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మూర్ లో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించిన ప్రొబేషనర్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) ఏప్రిల్ 30: ప్రజల రక్షణ సురక్షితలో భాగంగా నిజామాబాదు పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య ఐపీఎస్ ఆదేశాల మేరకు బుధవారం ఆర్మూర్ పట్టణంలోని స్థానిక కమల నెహ్రూ కాలనీ మరియు టీచర్స్ కాలనీ నందు కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రొబేషనరీ ఐపీఎస్ సాయికిరణ్ పాల్గొని ప్రజలకు పలు సూచనలు చేశారు. 1) ఎలాంటి సందర్భంలోనూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడ రాదని, రాత్రి సమయాలలో అనవసరంగా తిరగరాదని. 2) ఈవ్ టీజింగ్ మహిళలను వేధించడం లాంటివి చేయకూడదని. 3) గంజాయి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, 4)ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. 5) బయటి రాష్ట్రాల నుండి బయట దేశాల నుండి వచ్చిన వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించి ఇళ్లను అద్దెకు ఇవ్వాలని, వారు ఎలాంటి నేరాలకు పాల్పడిన యజమానులపై కూడా కేసులు నమోదు అవు తాయని గుర్తుంచుకోవాలని సూచించారు.దాదాపు 110 మంది పోలీసు అధికారులు మరియు సిబ్బంది పాల్గొని కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో దాదాపు 160 ఇండ్లు మరియు సరైన ధ్రువపత్రాలు లభించని 55 ద్విచక్ర వాహనాలు, 5 ఆటోలు,1కార్ తాత్కాలికంగా



స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. 9 మంది సస్పెక్ట్ షీట్ వ్యక్తులను చెక్ చేయడం జరిగిందని.ఫింగర్ ప్రింట్ పరికరం ద్వారా 20 మందిని గుర్తించారు. నంబర్ ప్లేట్ ట్యాంపరింగ్ మరియు మోడిఫైడ్ సైలెన్సర్లను బిగించిన వాహనాలు, నెంబర్ ప్లేట్ లేని వాహనాలు 10 మరియు 2 ఆటోలు పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రొబేషనరీ ఐపీఎస్ సాయికిరణ్ జె.వెంకటేశ్వర్లు రెడ్డి ఎసిపి,సిఐలు పీ.సత్యనారాయణ,శ్రీధర్ రెడ్డి మరియు 9 మంది ఎస్సైలు, ఏఎస్ఐలు,స్పెషల్ పార్టీ, రిజర్వ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ం

# పేదింటి ఆడ పిల్లకు ఆర్థిక సహాయం అందజేసిన సంద్రుగు శ్రీకాంత్

మెదక్ జిల్లా చేవంట మండలం ఏప్రిల్ 30 (తెలంగాణ పత్రిక) మెదక్ జిల్లా చేగుంట మండల్ ఇబ్రహీంపూర్ గ్రామంలోబిదుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకుడు సంద్రుగు శ్రీకాంత్ 50 కిలోల బియ్యం అందజేయడం జరిగింది .ఇట్టి ఈ కార్యక్రమంలో చౌదరి శ్రీనివాస్ మల్లేష్ చంద్రం రమేష్ సాయి స్వామి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా బసవ జయంతి వేడుకలు..

**- నివాళులు అర్పించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ**

సిరిసిల్ల, ఏప్రిల్ 30,(తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయాల బసవ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం బసవ జయంతి వేడుకలను నిర్వహించగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ హాజరయ్యారు. ముందుగా బసవేశ్వర చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీవో రాధాబాయి, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, బీసీ సంక్షేమ శాఖ అధికారి రాజ మనోహర్



రావు, డీఆర్డీఓ శేషాద్రి, కుల సంఘం ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మేమెంతో మాకంత రాజకీయ రిజర్వేషన్ ఇవ్వాల్సిందే

**- సీఎంకు బీసీ నేత ధనుంజయ నాయుడు**

మఠంపల్లి, ఏప్రిల్ 30(తెలంగాణ పత్రిక)ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జన గణన ప్రకారం మేం ఎంతో మాకంత రాజకీయ రిజర్వేషన్ ఇవ్వాల్సిందేనని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళధనంజయ నాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు. బుధవారం ఆయన సూర్యాపేట జిల్లా మఠంపల్లి కేంద్రంలో బీసీ నాయకులతో కలిసి పాత్రికేయులతో మాట్లాడుత గత కొంతకాలంగా బీసీ నాయకులుగా చెప్పుకుంటున్న వారు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని, బీసీలకు 45 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని, బీసీలకు 50% రిజర్వేషన్ ఇవ్వాలనిహైదరాబాదులో కూర్చుని తరచూ పత్రిక ప్రకటనలు గుప్పిస్తున్నారని, కానీ ఎవరి దయాదాక్షిన్యాలు బీసీలకు అవసరం లేదని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జన గణనలో ఏ కులం వారికి ఎంత శాతం జనాభా ఉందో అంతే శాతం రిజర్వేషన్ కల్పించాలని తద్వారా బీసీలకు వారి జనాభా నిష్పత్తి ప్రకారం రాజకీయ రిజర్వేషన్ కోసం చట్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తరచూ పార్టీ మారే బీసీ నాయకులు, తరచూ సంఘాలు మారి కొత్త



కొత్త సంఘాల పేరుతో పత్రిక ప్రకటన ఇచ్చే బీసీ నాయకులు, ఆత్మ పరిశీలన చేసుకోవాలని 42 శాతం అనేది బీసీల ఆకాంక్ష కాదని జనాభా నిష్పత్తి ప్రకారమే రిజర్వేషన్ కావాలని బీసీల ఆకాంక్ష అని అందుకోసం త్వరలో అన్ని జిల్లాల్లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించ నున్నట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట మఠంపల్లి మండల సిపిఐ కార్యదర్శి బీసీ హక్కుల సాధన సమితి నాయకులు కొమరాజు వెంకట్, బుర్రి చంద్రయ్య ఉన్నారు.

# పెంబట్ల తాతమ్మ గుడి శంకుస్థాపన...

సారంగాపూర్ (తెలంగాణ దినపత్రిక) ఏప్రిల్ 30 సారంగాపూర్ మండలం పెంబట్ల గ్రామంలో తాతమ్మ గుడి కొరకు భూమి పూజ చెయ్యడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆచార్యులు చంద్రశేఖర్ శర్మ, దంపతులు జోగిని మంజుల-గంగారెడ్డి ,వి.డి.సి చైర్మన్ చిందం శ్రీనివాస్, ఆరే గంగారం,తేలు ప్రమోద్ కోసవేణి శ్రీనివాస్, పాంపర్తి శ్రీనివాస్, పిట్టల కళ్యాణ్, వాసం శ్రీనివాస్, పాంపర్తి మహేష్ , పాంపర్తి శంకర్,పురాణం రమేష్,సంకోజి ప్రభాకర్, జుంబర్తి నరసయ్య, చెట్పల్లి శేఖర్,కుల పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# కందిలో ఘనంగా బసవేశ్వర జయంతి వేడుకలు

సంగారెడ్డి (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.. సంగారెడ్డి జిల్లాలోని కంది మండలం కేంద్రమైన బుధవారము బసవేశ్వర జయంతి వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆహ్వానించారు. బసవేశ్వరుని జయంతి సందర్భంగా సంగారెడ్డి ఎమ్మెల్యే విగ్రహానికి పూలమాలతో నివాళులు అర్పించారు. బసవేశ్వరుడు ఘన చరిత్ర చూస్తే ఎంతో మంచిదని ఆయన జ్ఞాపకాలను స్మరించుకుంటూ మనము ముందుకు వెళ్లాలని ఆయన తెలిపారు. బసవేశ్వర స్వామి ఆలయాలు అలాగే విగ్రహాలు చాలా ఊర్లలో పెడుతున్నారని వాటిని స్మరించుకొని మందిరాలు కట్టించుకొని పూజలు కూడా చేస్తున్నారని ఎమ్మెల్యే స్మరించుకుంటూ తెలియజేశారు. బసవేశ్వరుని జయంతి సందర్భంగా అందరూ పండుగ వాతావరణం లో జరుపుకున్నారని తెలిపారు. ఈ



కార్యక్రమంలో ట్రెజర్ డిప్యూటీ ఎమ్మార్వో ప్రసాద్, మాజీ మున్సిపల్ చైర్మన్ సూరజ్ పాటిల్, నాయకులు వీరేశం, గోపాల్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వకర్మ బసవేశ్వరుడు ఘనంగా నివాళులు అర్పించిన్న జిల్లా ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్



వనపర్తి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 30 తెలంగాణ పత్రిక: శ్రమను మించిన సౌందర్యం లేదు, కులమతాలు లేవు మనుషులందరూ ఒక్కటే అని చాటి చెప్పిన విశ్వకర్మ బసవేశ్వరుడు ఆదరప్రాయుడని వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. బుధవారం మహాత్మా బసవేశ్వర జయంతిని పురస్కరించుకొని కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, సంఘ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ 12వ శతాబ్దానికి చిందిన బసవేశ్వరుడు మానవులంతా ఒక్కటే అని కుల మతాలు లేవని ప్రగాఢంగా నమ్మి ప్రజలను అవగాహన కల్పించారని తెలియజేశారు. మూఢ నమ్మకాలను నమ్మవద్దని, సమానత్వం, శోషలిజం వంటి సిద్ధాంతాలను ప్రచారం చేసి ప్రజలకు దిశానిర్దేశం చేశారని కొనియాడారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ బసవేశ్వరుడు శ్రమకు మించిన సౌందర్యం లేదని, ఏ పని చేసిన నిష్టతో అంకిత భావంతో పనిచేయాలని బోధించిన బోధనలు ప్రతి ఒక్కరికి స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ జి.వెంకటేశ్వర్లు, డి.సి.డి.బి అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి ,ఆర్డీఓ సుబ్రమణ్యం, జిల్లా అధికారులు, సంఘ నాయకులు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# మండలంలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు

తెలంగాణ పత్రిక దమ్మపేట ఏప్రిల్ 30దమ్మపేట మండలం, గండుగులపల్లి గ్రామంలో నాగళ్ళ ముత్యాలమ్మ మరియు కనకదుర్గమ్మ అమ్మవార్ల తిరునాళ్ళ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అశ్వారావుపేట నియోజకవర్గ బి.ఆర్.ఎస్ పార్టీ ఇంచార్జీ, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ని ఆలయ కమిటీ వారు శాలువాతో సత్కరించారు. అందరితో ఆత్మీయంగా మాట్లాడుతూ సమయం గడిపారు. గొర్రెగుట్ట గ్రామం లో సున్నం రాజులు, ముత్తమ్మ దంపతుల కుమారుడు రామ్ సురేష్ వివాహ వేడుకలో పాల్గొన్నారు. నల్లకుంట గ్రామంలో మడివి శ్రీరాములు, బుల్లెమ్మ దంపతుల కుమారుడు చిన్న రవి వివాహ వేడుకలో పాల్గొన్నారు. చలమప్పగూడెం గ్రామం లో బండారు సూర్యనారాయణ, బద్రమ్మ దంపతుల కుమారుడు ప్రశాంత్ వివాహ వేడుకలో పాల్గొని నవ దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ



కార్యక్రమంలో వారి వెంట తుమ్మల లక్ష్మణరావు, అప్పాని రమేష్, నరకుల్ల రామారావు, మార్కుల చిన్నారావు, యలమంచి చిట్టి బాబు, నాగేంద్ర, ఎర్ర వసంతరావు, ఓబేల సత్యనారాయణ, కాసాని నాగ ప్రసాద్, షేక్ లాలు, భరత్, దారా రాము, ఖండవల్లి రాజు తదితరులు ఉన్నారు.

# పెట్రోల్ బంకులపై కొరవడిన పర్యవేక్షణ...



**- ఇండియన్ పెట్రోల్ బంకులో నీళ్లు కలిపిన పెట్రోల్.**
**- నీళ్లు కలిపిన పెట్రోల్ పోశారని బాధితులు ఆరోపణ**

కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 30 (తెలంగాణ పత్రిక )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. పాల్వంచ ఇంద్ర కాలనీ సమీపంలో ఉన్న ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ లో నీళ్ళు కలిసిన పెట్రోల్ పోసారు అని బాధితుడు ఆరోపణ...సంబంధిత అధికారులు కల్తీ కి పాల్పడుతున్న పెట్రోల్ బంక్ యాజమాన్యాలపై తనిఖీలు జరిపి చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు......

# రాత్రి సమయాలలో అనవసరంగా తిరిగితే చర్యలు తప్పవు

**- ఆపరేషన్ ఛబుత్ర నిర్వహణ**
**- 100 మంది యువకులకు కౌన్సిలింగ్, తల్లిదండ్రులకు అప్పగింత.**
**- పదేపదే అనవసరంగా తిరిగే వారిపై చట్ట ప్రకారం చర్యలు.**
**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.**

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-ఏప్రిల్ 30 :ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ముఖ్యంగా పట్టణాలలో అనవసరంగా, అకారణంగా తిరిగే వారిపై చట్టపకారం చర్యలు తీసుకోబడతాయని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ హెచ్చరించారు. ఆదిలాబాద్ పట్టణంలో మంగళవారం రాత్రి ఆపరేషన్ ట ఆపరేషన్ ఛబుత్ర ఊనిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు. రాత్రి ఆదిలాబాద్ పట్టణంలో 11:30 గంటల తర్వాత ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి నేతృత్వంలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించగా యువత ప్రజలు పెద్ద ఎత్తున అకారణంగా అనవసరంగా సంచరిస్తున్న 100 మందిని ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లను తరలించి కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగిందని తదుపరి యువతను వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగింది అని తెలిపారు. ఇలా ఆదిలాబాద్ పట్టణంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరుగుతుంది అని పదేపదే ఆధారంగా సంచరిస్తున్న పట్టేవాడిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. అకారణంగా ఎవరైనా రోడ్లపై మరియు గద్దలపై





హెూటళ్ల ముందు భాగంలో ప్రధాన కూడళ్ల వద్ద వారి వారి వీధులలో అనవసరంగా కూర్చోకుండా ఉండాలని సూచించారు. ఆదిలాబాద్ పట్టణ వ్యాపార సమూహాలు 10:30 గంటలకు మూసి వేయబడతాయని, తదుపరి 11 గంటల వరకు ఇళ్లకు చేరుకుని కుటుంబంతో, బంధుమిత్రులతో, స్నేహితులతో ఇంటి వద్ద గడపాలని, అనవసరంగా బయట తిరగకుండా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అర్ధరాత్రి పట్టణంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రశాంత వాతావరణము కలగజేయడానికి మరియు నేరాలను నియంత్రణకు యువత ఎలాంటి గొడవలకు దారి తీయకుండా ప్రమాదాల నివారణకు దోహదపడుతుందని తెలియజేశారు. ముఖ్యంగా ఆదిలాబాద్ జిల్లాలో నేర రైతు జిల్లాగా మరియు ఆదిలాబాద్ పట్టణంలో ఎలాంటి ఆసాంఘిక కార్యకలాపాలు చోటు చేసుకోకుండా ఉండేందుకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇదేవిధంగా అర్ధరాత్రి ప్రత్యేకంగా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు, గంజాయి టెస్టులు నిర్వహించడం జరుగుతుందని యువత సన్మార్గంలో ఉండాలని చెడు వ్యసనాలకు బానిస కాకుండా మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. అత్యవసర సమయంలో, ప్రయాణాలకు వెళ్లేవారు, ఆసుపత్రులకు వెళ్లేవారు, పనులు ముగించుకొని ఇళ్లకు వెళ్లేవారు, ఉద్యోగాలకు వెళ్లేవారు, తిరిగి వచ్చేవారు కాకుండా వేరే ఎవరు తిరిగిన పోలీసులు చట్టప్రకారం చర్యలు తీసుకోబడతారని తెలిపారు. ఈ ఆపరేషన్లో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి తో పాటు పట్టణ సీఐలు డి సునీల్ కుమార్, సిహెచ్ కరుణాకర్, రూరల్ సిఐ పనిధర్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, డి వెంకటి, టి మురళి, బి శ్రీపాల్, ఎం చంద్రశేఖర్,

# భవన నిర్మాణ రంగంలో శ్రమ దోపిడీని అరికట్టాలి



**- అర్హులకు లేబర్ కార్డులివ్వాలి**

ఏప్రిల్ 30 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణంభవన నిర్మాణ రంగంలో కార్మికులు శ్రమ దోపిడీకిగురవుతున్నారని వీటిని అధికారులు అరికట్టాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జగిత్యాల జిల్లా గౌరవఅధ్యక్షులు, ఏఐటీయుసీ నాయకులు వెన్న మహేష్ డిమాండ్ చేశారు.ఈ సందర్బంగా మాట్లాడుతూ ఇప్పుడు భవన నిర్మాణం రంగంలోనే ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని దీన్ని ఆసరాగా తీసుకుని కాంట్రాక్టర్లు, యాజమాన్యాలు కార్మికులతో శ్రమ దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు.కూలీలకు ఎనిమిది గంటలకంటే ఎక్కువ సమయం పనిచేయిస్తూ వేతనం మాత్రం ఎక్కువగా ఇవ్వడం లేదన్నారు.నిర్మాణ రంగంలో యువతకు నైపుణ్యం పెంపోందించే విధంగా ప్రభుత్వం చొరవచూపి ఉపాధి అవకాశాలు మెరుగుపర్చాలన్నారు.అర్హులందరికీ లేబర్ కార్డులు జారిచేసి ప్రభుత్వ నిర్మాణ రంగంలో స్థానికులకు పని కల్పించాలని మహేష్ డిమాండ్ చేశారుకార్మిక శాఖ అధికారులు భవన నిర్మాణ రంగ కార్మికుల పట్ల శ్రద్ధ వహించి ఉపాధి కల్పిస్తూనే శ్రమ దోపిడీని అరికట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.రేపు ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్బంగా జగిత్యాల జిల్లాలోని సంఘటిత, అసంఘటిత రంగాల్లో పని చేస్తున్న కార్మికులు గురువారం మేడే ను ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు.

# లక్ష్యం మేరకు ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక పూర్తి చేయాలి

**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**
**- ఇందిరమ్మ ఇండ్ల పథకంపై ప్రత్యేక అధికారులతో కలెక్టర్ సమీక్ష**

సిరిసిల్ల, ఏప్రిల్ 30,(తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్లజిల్లాలో లక్ష్యం మేరకు ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక పూర్తి చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంపై జిల్లాలోని ఆయా మండలాలు, మున్సిపాలిటీల ప్రత్యేక అధికారులతో కలెక్టర్ బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎన్ని దరఖాస్తులు వచ్చాయి? ఎన్ని సర్వే చేశారు? ఎన్ని దరఖాస్తులు ఆన్లైన్ చేశారో హౌసింగ్ పీడీ శంకర్ ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయా మున్సిపాలిటీలు, మండలాల వారిగా లక్ష్యం మేరకు ఎంత పూర్తి చేశారో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. అర్హులైన పేదల సొంత ఇంటి కల సాకారం చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రవేశపెట్టిందని వివరించారు. ఇప్పటికే వచ్చిన దరఖాస్తులను క్షేత్ర



స్థాయిలో సర్వే చేశారని, అర్హులకే అందేలా చూడాలని స్పష్టం చేశారు. జిల్లాలోని ఆయా మున్సిపాలిటీలు, మండలాల్లో మొత్తం 7690 దరఖాస్తులు అధికారులు క్షేత్ర స్థాయిలో సర్వే చేశారని, వీటిలో ఇప్పటిదాకా 5776 వారి వివరాలు ఆన్లైన్ చేశారని వెల్లడించారు. మిగతా వివరాలు పరిశీలిస్తున్నారని పేర్కొన్నారు. అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు అందించాలని సూచించారు. వచ్చే నెల



2వ తేదీన ఆయా గ్రామాలు, మున్సిపాలిటీల వార్డుల్లో దరఖాస్తుదారు జాబితా ప్రదర్శిస్తారని, 5వ తేదీన తుది జాబితా ప్రదర్శిస్తారని కలెక్టర్ తెలిపారు. అధికారులు సమన్వయంతో పని చేసి లక్ష్యాన్ని పూర్తి చేయాలని సూచించారు.సమావేశంలో సిరిసిల్ల ఆర్డీవో రాధాబాయి, డీఆర్డీఓ శేషాద్రి, ఆయా మండలాల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన చట్టాలను తుంగలో తొక్కుతూజి ప్లస్ త్రీ నిర్మాణాలు

**- హద్దులు దాటి జి ప్లస్ త్రీ అక్రమ నిర్మాణం.**
**- చుంచుపల్లి మండల కేంద్రంలో అనేక అక్రమ నిర్మాణాలు.**
**- చోద్యం చూస్తున్న గ్రామపంచాయతీ ఈవో.**

కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 30 (తెలంగాణ పత్రిక )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండల కేంద్రంలోని అక్రమ నిర్మాణాలకు నిలయమైంది. చుంచుపల్లి ప్రధాన రహదారి పక్కన. హద్దులు దాటి అక్రమ నిర్మాణాలు. అధికారుల కను సన్నల్లోని అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయి. ఇవి నేమి పట్టనట్టు వ్యవహరిస్తున్న పంచాయతీ అధికారులు మండల అధికారులు. 1/70. గిరిజన చట్టాలను తుంగలో తొక్కుతూ జి ప్లస్ త్రీ నిర్మాణాలు చేపడుతున్న. ఇవేమీ మాకు పట్టవు అన్నట్టుగా వ్యవహరిస్తున్న అధికారులు. ఏజెన్సీ చట్టాలు లక్ష్మీదేవి పెల్లి గ్రామపంచాయతీకి



వర్తించవా. అన్న రీతిగా అక్రమ నిర్మాణం వెలుస్తున్న పంచాయతీ సిబ్బంది నోటీసులు కూడా ఇవ్వకపోవడం వెనక అంతర్గమేమిటి. నిర్మాణాలు మొదలుపెడితేనే నోటితో ఇచ్చామని చెప్పే పంచాయతీ సిబ్బంది. జి ప్లస్ త్రీ నిర్మాణానికి కనీసం నోటీసులు కూడా



ఇవ్వలేదంటే ఏ విధంగా అక్రమ నిర్మాణాలకు అధికారులు ప్రోత్సహిస్తున్నారు అర్థమవుతుంది. ఇకనైనా అధికారులు చొరవ తీసుకొని నోటీసులు ఇవ్వాల్సిందిగా ఈ ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారు.

# మహాత్మ శ్రీ బసవేశ్వర ఆశయ సాధనకు కృషి చేయాలి



**- జిల్లా కలెక్టర్ హనుమంతరావు**



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 30సమాజంలో ని మూఢాచారాలను పారద్రోలి కులమత రహిత సమాజాన్ని నిర్మించడానికి కృషిచేసిన గొప్ప సంఘ సంస్కర్త శ్రీ బసవేశ్వర అని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.మహాత్మా శ్రీ బసవేశ్వర 892 వ జయంతి సందర్భంగా బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో శ్రీ బసవేశ్వర చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..సమాజంపై అవగాహన కల్పించిన మొదటి గురువు బసవేశ్వరుడు అని,బసవేశ్వరుడు జగత్ గురువుగా వారు చూపిన మార్గంలో నడుస్తూ వారి ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు.ఒకరినొకరు పరస్పరం గౌరవించుకుంటూ వారు ఇచ్చిన శాంతి సందేశం పాటించినట్లయితే ఉద్రిక్త వాతావరణం ఉండదని అన్నారు.బసవేశ్వరుడి జీవిత చరిత్ర ఈ తరానికి తెలవాల్సిన అవసరం ఉందన్నారు.వారి ఆశయ సాధనకు కృషి చేస్తూ సమాజ చైతన్యానికి పాటుపడాలన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి యాదయ్య,ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్యామ్ సుందర్, వివిధ కుల సంఘ నాయకులు శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళా కాంగ్రెస్ రాజకీయ శిక్షణా తరగతులలో భాగంగా మహిళా కాంగ్రెస్ వర్క్ షాప్

**- రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి సునీతా రావు ఆదేశానుసారం మరియు రెవిన్యూ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచనల మేరకు**

కొత్తగూడెం టౌన్ ఏప్రిల్ 30 ( తెలంగాణ పత్రిక)29 -4-2025 సాయంత్రం5.00 భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న అధ్యక్షతన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా కాంగ్రెస్ రాజకీయ శిక్షణా తరగతులు భాగంగా ఒక్క రోజు మహిళ కాంగ్రెస్ వర్క్ షాప్ ఏర్పాటు చేయడమైనది ముందుగా మహిళా కాంగ్రెస్ క్యాడర్ అంతటితో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న ప్రతిజ్ఞ చేయించడం జరిగింది ఆ తర్వాత ప్రస్తుత రాజకీయ పరిస్థితులు మహిళలు ఎదుర్కొంటున్న టువంటి సమస్యలు చర్చ... స్వాతంత్రోద్యమంలో మహిళ పాత్ర మరియు స్వాతంత్రోద్యమంలో కాంగ్రెస్ పాత్ర అనే అంశాల పైన వక్తలు కంచర్ల చంద్రశేఖర్ ఆర్ల మురళి యలమందల మంజులత అరకెలా కరుణాకర్



మాట్లాడడం జరిగింది వక్తలు పెద్దలు మాట్లాడుతూ భారతదేశ స్వతంత్ర పోరాటం అనేది ప్రజలు ప్రేమ మరియు దేశభక్తి లోతుగా ఆలోచింపజేసేది ఆ ధైర్యాన్ని ఆ స్థితి ప్రజ్ఞతను త్యాగాల గాథలు చరిత్రపుటల్లో చిర స్థాయిగా ఉండేటి స్వతంత్ర ఉద్యమంలో కాంగ్రెస్ దేశ ప్రజలను దేశాన్ని వలసవాదుల నుంచి రక్షించుకుంది స్వాతంత్రోద్యమంలో మహిళ పాత్రను కళ్ళకు కట్టినట్టుగా చెప్పి ఎంతోమంది మహిళలు ఈ దేశం కోసం దేశ నిర్మాణం కోసం పోరాటం చేసిన పోరాట పటిమ ఆధునిక మహిళకు స్ఫూర్తిదాయకం కావాలి మహిళా సాధికారత మహిళా కాంగ్రెస్ మహిళా కార్యకర్తలు మహిళా నాయకులు



శక్తిగా మహిళా శక్తిగా తయారు కావాలి చాలా చక్కగా వివరణ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళా కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్, జిల్లా కార్యదర్శులు, బ్లాక్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు , బండ్ల రజిని, పొదిలి జ్యోతి, పందాల సరిత, బోడా దివ్య, బర్ల నాగమణి, సున్నం లక్ష్మి, బూరుగుపల్లి పద్మశ్రీ, గుగులోతు కమలా బాయ్, గాలిపల్లి స్వరూప, కూరపాటి సౌజన్య, కటకం వరలక్ష్మి, కూరపాటి సౌజన్య, గుగులోతు ప్రియాంక, గుండాల అరుణ, తమ్మ రాగవి, ఆకునూరి సుప్రియ, బుక్య శ్రీదేవి, మచ్చల పార్వతి, భూక్యా సుగుణ, బడుగు కృష్ణవేణి, దొడ్డి హైమావతి, శెట్టి జయమ్మ, తదితరులు పాల్గొన్నారు

# దళారులను నమ్మి మోసపోకండి : ఎంపీడీవో సునీల్ కుమార్




పినపాక,, ఏప్రిల్ 30(తెలంగాణ పత్రిక) మండలంలో ఇందిరమ్మ ఇళు ్ల, రాజీవ్ యువ వికాసం లబ్ధిదారుల ఎంపిక జరుగుతున్న క్రమంలో లబ్ధిదారులు మంజూరు కొరకు దళారులను నమ్మి మోసపోవద్దని పినపాక ఎంపీడీవో సునీల్ కుమార్ సూచించారు. బుధవారం ఆయన పినపాక ఎంపీడీవో కార్యాలయంలో మాట్లాడుతూ ఎవరైనా దళారులు పథకాల మంజూరు కోసమై డబ్బులు అడిగినట్లైతే ఎంపీడీవో కార్యాలయంలో పిర్యాదు చేయాలని తెలియజేసారు. అర్హులకే ప్రభుత్వ పథకాలు దక్కుతాయని తెలిపారు.

# క్రికెట్ క్రీడా పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే



వనపర్తి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 30 తెలంగాణ పత్రిక: పెద్దమందడి మండలం మనిగిళ్ళ గ్రామంలో గ్రామదేవత పెద్దమ్మ తల్లి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి క్రికెట్ క్రీడా పోటీలను బుధవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ క్రీడా పోటీలలో గెలుపు, ఓటములు సహజమని యువకులు క్రీడా స్ఫూర్తితో ఆడాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో మణిగిల్ల మాజీ సర్పంచ్ సరితా తిరుపతిరెడ్డి, వెంకటయ్య, వెంకటేష్, నరసింహారెడ్డి, క్రీడాకారులు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ పరామర్శ



తల్లాడ, ఏప్రిల్ 30 (తెలంగాణ పత్రిక) తల్లాడ మేజర్ పంచాయతీ గ్రామం లో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ ఇటీవల కాలంలో బైక్ స్కిడ్ అయ్యి కాల్ ప్యాక్చర్ కావడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్ తల్లాడ లోని జమాల్ స్వగృహం కి వెళ్లి వారిని పరామర్శించి వారి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకొని మాట్లాడి త్వరగా కోలుకొని సంపూర్ణ ఆరోగ్యవంతుడిగా కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి , గొడుగునూరి లక్ష్మీరెడ్డి, శ్రీనివాసరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న డాక్టర్ మట్టా దయానంద్



సత్తుపల్లి, ఏప్రిల్ 30 (తెలంగాణ పత్రిక)సత్తుపల్లి మండలం, యాతాలకుంట గ్రామానికి చెందిన మండె నరసింహారావు – లక్ష్మి ల కుమార్తె వివాహ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అలాగే అదే గ్రామానికి చెందిన పసుపులేటి కృష్ణ – జయలక్ష్మి కుమార్తె వివాహ ప్రధానం కార్యక్రమంలో పాల్గొని నూతన వధువును ఆశీర్వదించారు. అలాగే అదే గ్రామానికి చెందిన కేలావత్తు నరసింహ – కైక కుమారుడు ఇటీవల వివాహం జరగగా నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# పదవి విరమణ పొందుతున్న ఏ ఆర్ ఎస్సైని ఘనంగా సన్మానించిన జిల్లా ఎస్పీ

**- పదవీ విరమణ పొందిన పోలీసుఅధికారి సేవలకు అభినందన**

**- సమాజాభివృద్ధిలో పాలు పంచుకుంటూ పోలీసుశాఖ ప్రతిష్ట పెంచాలని సూచన.**

వనపర్తి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 30 తెలంగాణ పత్రిక: బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ జిల్లా సాయుధ దళ కార్యాలయంలో కానిస్టేబుల్ నుండి ఏ,ఆర్ ఎస్సైగా. 35 సంవత్సరాల పాటు విధులు నిర్వర్తించి పదవి విరమణ పొందుతున్న ఏ,ఆర్ ఎస్సై, ఎం. హేమాజీ దంపతులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి వారి సేవలను అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పదవీ విరమణ సమయంలో ప్రతి ఉద్యోగికి సంతోషం, బాధ రెండూ ఉంటాయన్నారు. పదవీ విరమణ తర్వాత ఒక కొత్త జీవితం మొదలవుతుందని, ప్రతి ఒక్కరూ ఏదో ఒక వ్యాపకం పెట్టుకోవడం ద్వారా నచ్చిన రంగంలో ముందుకు సాగాలని సూచించారు. పదవీ విరమణ తర్వాత ఖాళీగా ఉంటే నిరుత్సాహం ఏర్పడుతుందని అలా కాకుండా సంతోషంగా కుటుంబంతో గడపాలని చెప్పారు. పదవీ విరమణ తర్వాత వచ్చే మొత్తాలను ప్రయోగాలు చేయకుండా ప్రణాళికాయుతంగా వినియోగించుకోవాలన్నారు. ప్రతి ఒక్కరికీ ఉద్యోగ విరమణ తప్పదని అయితే అదే సమయంలో ఉద్యోగం చేస్తూనే తమ కుటుంబాలను సంతోషంగా ఉండేలా చేసుకున్న పోలీసు అధికారులు ఉద్యోగ విరమణ తర్వాత మరింత చురుకుగా జీవన విధానాన్ని మలచుకోవాలన్నారు. ఏ రంగంలోనైనా కష్టపడి పని చేసినప్పుడే అందుకు తగిన గుర్తింపుతో పాటు ఉన్నత స్థానాలకు చేరుకోగలమన్నారు. పోలీస్ ఉద్యోగం ద్వారా ఎన్నో రకాల త్యాగాలతో పాటు కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలకు సేవలందించడం గర్వకారణమన్నారు. న్యాయం కోసం ఎదురు చూసే బాధితులకు అండగా నిలిచే అవకాశం పోలీసు ఉద్యోగం ద్వారా లభిస్తుందని, పోలీస్ ఉద్యోగం ఎంతో ఉన్నతమైనదని చెప్పారు. పదవీ విరమణ అనంతరం ప్రభుత్వం నుంచి వారికి చెందాల్సిన జీపీఫ్ , ఇన్స్యూరెన్స్, భద్రత సాంక్షన్ బిల్స్ అందజేశారు. రావాల్సిన బెనిఫిట్స్ ను త్వరగా అందేలా చూడాలని సెక్షన్ అధికారులను ఆదేశించారు. ఈ పదవీ విరమణ కార్యక్రమంలో జిల్లా పోలీస్ కార్యాలయం ఏ ఓ, సునందన, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, రిజర్ ఇన్స్పెక్టర్, శ్రీనివాస్, రిజర్వేషన్ రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్, వినోద్, జిల్లా పోలీస్ కార్యాలయం సిబ్బంది, పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.



# మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి....

**- ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలనికోరుతూ రైల్వే స్టేషన్ సెంటర్లో నిరసన ధర్నా నిర్వహించిన రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు**


కొత్తగూడెం టౌన్ ఏప్రిల్ 30 ( తెలంగాణ పత్రిక)మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరిపి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని,ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసుల పై జరుగుతున్న దాడులను, హత్యలను హత్యాచారాలను ఆపాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం లో ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ దగ్గర ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాకు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు అధ్యక్ష వహించగా సిపిఐ జిల్లా సమితి నాయకులు సలిగంటి శ్రీను,ప్రజా ఫ్రంట్ కో-కన్వీనర్ మెంతన సంజీవరావు,సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జాటోత్ కృష్ణ,సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుపాకుల నాగేశ్వరరావు,పౌర హక్కుల సంఘం (సి ఎల్ సి) ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఎస్ ఉపేందర్ రావు,తెలంగాణ జన సమితి రాష్ట్ర నాయకులు వరదబోయిన బాబు,ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం రాష్ట్ర కన్వీనర్ సుర్ణపాక నాగేశ్వరరావు,కాంగ్రెస్ నాయకులు జయప్రకాష్మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం గత కొన్ని రోజులుగా ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసి ప్రాంతాలపై ఆదివాసీలపై దాడులు బూటకపు ఎన్కౌంటర్లో కొనసాగిస్తూ ఏజెన్సీ ప్రాంతాన్ని అల్లకోలాలం చేస్తుంది.ఆదివాసిల అడవి సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పడం కోసం నూతన అడవి సంరక్షణ నియమాలు తీసుకువచ్చి పిసా యాక్ట్,1/70, అటవీ హక్కుల చట్టాన్ని నిర్వీర్యం చేస్తుందని వారు అన్నారు.ఆదివాసుల కోసం ఆదివాసి హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తున్న ఆదివాసీలను వారి తరఫున నిలబడ్డ నాయకులను బూటకపు ఎన్కౌంటర్లు చేస్తూ ప్రజల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వారు అన్నారు. మావోయిస్టులు మేము శాంతి చర్చలకు సిద్ధమని కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వానికి లెటర్లు పంపిన కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు స్పందించకపోగా ఆపరేషన్ కగార్ పేరుతో ప్రజలని విచ్చలవిడిగా కాల్చి చంపుతుందని ఆరేళ్ల పసి పిల్లల నుండి 60 ఏళ్ల ముసలి వరకు చంపేస్తున్నారని ఇది చాలా బూటకపు చర్యలని వారు అన్నారు.నిజంగా ప్రజాస్వామ్యాన్ని రక్షించాలనుకుంటే ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వాలు అయితే కేంద్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకొని మావోయిస్టుల పార్టీతో శాంతి చర్చలు కొనసాగించాలని వారు డిమాండ్స్ ని చర్చించాలని ఆదివాసులపై ఆదివాసి ప్రాంతాలపై దాడులు నిర్వహిస్తున్న కేంద్ర సైనిక బలగాలను వెనక్కి తీసుకోవాలని ఏజెన్సీ ప్రాంతంలో పెట్టిన సైనిక క్యాంపులను రద్దు చేయాలని ఈ ధర్నాలో వారి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీ నాయకులతో పాటు ప్రజాసంఘాల నాయకులు మల్లెల రామనాథం,గుగులోతు ధర్మ,పూనెం రంగయ్య,ఎట్టి ప్రశాంత్,రామటంకి అశోక్,చంద్రగిరి శ్రీను,డి.ప్రసాద్,కల్తి వెంకటేశ్వర్లు,సున్నం బ. ాలక్ష్మి, వెంకటమ్మ, ప్రణయ్ కొండలరావు,ప్రభాకర్,రాజశేఖర్,గుగులోతు రామచంద్రు, తదితరులు పాల్గొన్నారు.



# యాసంగిలో రైతులు పండించిన వరి ధాన్యం సేకరణ పై జిల్లా కలెక్టర్లతో, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష

**- వరి ధాన్యం కొనుగోలు చేసి మిల్లులకు ఎప్పటికప్పుడు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలి**

**- మంత్రివర్యులు ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి**





వనపర్తి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 30 తెలంగాణ పత్రిక: నిబంధనలకు అనుగుణంగా వరి ధాన్యం కొనుగోలు చేసి మిల్లులకు ఎప్పటికప్పుడు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. యాసంగిలో రైతులు పండించిన వరి ధాన్యం సేకరణ పై జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. రైతులకు ఇబ్బందులు లేకుండా నిబంధనలకు అనుగుణంగా తేమ వచ్చిన వెంటనే వరి ధాన్యం తూకం చేయించి కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను సూచించారు. ట్రాన్స్పోర్ట్, గన్ని బ్యాగులు తదితర సమస్యలు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.వర్షాలపై ఎప్పటికప్పుడు వాతావరణ శాఖ నుండి రిపోర్టు తీసుకొని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సమాచారం ఇవ్వాలని తెలియజేశారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో గత రబీ సీజన్ లో 90 వేల మెట్రిక్ టన్నులు దిగుబడి వస్తె ఈసారి యాసంగిలో 3.00 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందన్నారు. జిల్లాలో 179 రైస్ మిల్లులు ఉన్నప్పటికినీ గత సీజన్లలో మిల్లులు సకాలంలో సి.యం.ఆర్ ఇవ్వనందున వందకు పైగా మిల్లులను బ్లాక్ లిస్ట్ లో పెట్టడం జరిగిందన్నారు. ఉన్న మిల్లులకు మిల్లింగ్ స్థాయికి మించి కేటాయించినప్పటికి ఇంకా చాలా వడ్లు మిల్లులకు కేటాయించవలసిన అవసరం ఉందని అందువల్ల పక్క జిల్లాల మిల్లులకు ధాన్యం కేటాయించే విధంగా అనుమతి ఇవ్వాలని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన పౌర సరఫరాల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ డి.ఎస్. చౌహాన్ బ్లాక్ లిస్ట్ లో పెట్టిన మిల్లు యజమానులతో మాట్లాడి డిఫాల్ట్ అయిన మిల్లర్ల నుండి పరిహారం వసూలు చేసి బ్యాంక్ గ్యారంటీ తీసుకొని వడ్లు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ రాష్ట్రంలో రైతుల ధాన్యం నుండి తరుగు తీయవద్దని ఎక్కడైనా తరుగు తీస్తున్నట్లయితే చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను సూచించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ జి.వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, జిల్లా పౌర సరఫరాల అధికారి విశ్వనాథ్, జిల్లా మార్కెటింగ్ అధికారి స్వరణ్ సింగ్, సివిల్ సప్లై డి.ఎం.జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టం రైతుల భూములకు రక్షణ కవచం...

**- సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్**

తల్లాడ, ఏప్రిల్ 30 (తెలంగాణ పత్రిక)భూ భారతి చట్టం రైతుల భూములకు రక్షణ కవచం లాంటిదని సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. తల్లాడ మేజర్ గ్రామంలోని ఆర్ బి గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో బుధవారం భూభారతిపై ఏర్పాటుచేసిన అవగాహన సదస్సుకు ఎమ్మెల్యే మట్టా రాగమయి ముఖ్య అతిధి గా హాజరై మాట్లాడుతూ రైతులందరు భూభారతి చట్టంపై అవగాహన పెంచుకోవాలని అప్పుడే భూసమస్యలకు పరి ష్కారం లభిస్తుందని అన్నారు. భూ సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందని, ఈ చట్టంతో సమస్యలను మండల స్థాయిలోనే పరిష్కరించుకోవచ్చన్నారు. పెండింగ్లో ఉన్న సాదా బైనామాలు సైతం భూభారతిలో పరిష్కారం చేసుకోవచ్చన్నారు. జూన్ నెల నుంచి తహసీల్దార్లు మండలంలోని ప్రతీ గ్రామంలో భూభారతి సదస్సులు నిర్వహించి రైతులకు భూసమస్యలపై అవగాహన కల్పించి, వచ్చిన దరఖాస్తులను పరిష్కరించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. రైతులు తమ భూములను ఆన్ లైన్లో చూసుకునే అవకాశం ఉంటుందన్నారు. గతంలో ఏవైనా భూ సమస్యలు వస్తే కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని భూ భారతితో 90 శాతం తహసీల్దార్ వద్దే పరిష్కారం అవుతాయని తెలిపారు..లేదంటే ఆర్డీవో, కలెక్టర్లకు అప్పీల్ చేసుకోవచ్చన్నారు. భూసమస్యల పరిష్కారానికి ఎంతో వెసులుబాటు కల్పించే భూభారతి చట్టం పై అవగాహనను ఏర్పరచుకోవాలని, దీనిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు...ఈ కార్యక్రమంలో తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్,ఆర్డీవో, తల్లాడ తహశీల్దార్, ఎంపిడివో, ఎస్సై, తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, రైతులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## దార్శనికుడు బసవేశ్వరుని జయంతి వేడుకలు...



సంగారెడ్డి (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...బసవ జయంతిని పురస్కరించుకుని సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని బైపాస్ బసవేశ్వరుడి విగ్రహానికి పూలమాలలు వేసి పూజ చేసిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్. చింతా ప్రభాకర్ మాట్లాడుతూ భోజన వర్గాలను రాజ్యాధికారానికి చేరువ చేసిన దార్శనికుడు బసవేశ్వరుడని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని స్థాపించి మహనీయుడు అన్ని కులాలు, మతాలు మహిళలకు సమానత్వం కావాలని ఆనాడు కూర్చున్న మహనీయుడు బసవేశ్వరుడు.. కాయకవే కైలాసమని చెప్పినా గొప్ప వ్యక్తి..కష్టంలోనూ సుఖం స్వర్గం ఉందని చెప్పినా మహనీయుడు..ఆయన చూసిన మార్గంలో నడుస్తూ రాబోయే తరాలకు వారు చర్చించే విధానాలను చెప్పాల్సిన అవసరం ఉంది. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర, నాయకులు శివరాజ్ పాటిల్, జిల్లా అరికాది జగదీశ్వర్, రామప్ప, శీల మల్లన్న సిద్దేశ్వర మల్లికార్జున్ మొదలగు వారు మహిళలు యువకులు, భారీ ఎత్తున పాల్గొన్న రూ.

# అంతరాష్ట్ర ఖరీదైన మోటార్ సైకిల్ దొంగల ముఠా అరెస్ట్

**- పోలీసులపై ప్రజల్లో నమ్మకాన్ని పెంచిన అధికారులకు అభినందనలు వెల్లువ**
**- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపిఎస్**


తెలంగాణ పత్రిక,నల్లగొండ ఏప్రిల్ 30:గత కొంత కాలంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాలలో వరుస ద్విచక్ర వాహనాల దొంగతనాలు పాల్పడుతున్న నిందితులను అరెస్ట్ చేసిన నల్గొండ పోలీసులు.జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ వెల్లడించిన వివరల ప్రకారం:నల్లగొండ జిల్లాలోని దామరచర్ల, నార్కట్పల్లి, ఇబ్రహీంపట్నం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని మార్టూర్, పొన్నూర్ పట్టణాలలో మోటార్ సైకిల్ దొంగతనాలకి పాల్పడుతూ సంచలనం కలిగించిన నేరస్తులను వాడపల్లి పోలీసులు ఛాలెంజింగ్ గా తీసుకొని నేరాలకు పాల్పడుతున్న ముఠాని నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు, మిర్యాలగూడ డిఎస్పీ కే.రాజశేఖర్ రాజు పర్యవేక్షణలో, మిర్యాలగూడ సీఐ రూరల్ పిఎన్డి ప్రసాద్, సి సి ఎస్ సి.ఐ డానియల్ కుమార్ ఆధ్వర్యములో వాడపల్లి ఏఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి వారి సిబ్బంది సహకారముతో ఇట్టి నేరాలకు పాల్పడుతున్న నేరస్తులను పట్టుకొని పలు నేరాలు ఛేధించి తదుపరి నేరములు కాకుండా అడ్డుకొని అద్భుతమైన ప్రతిభతో పోలీస్ లపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని మరింత పెంచడం జరిగినది.నల్గొండ జిల్లాలో నేరాలు చేస్తే పోలీస్ లకు పట్టుబడుతమనే భయాన్ని నేరస్తులకు కలిగించడం జరిగినది.స్వాధీన సొత్తు:14 ఖరీదైన మోటార్ సైకిల్ లు స్వాధీన సొత్తు మొత్తం విలువ 26,50,000/రూ ...నిందితులపై పలు పోలీస్ స్టేషన్లలో ఎఫ్ఐఆర్ అయిన కేసుల నమోదు వివరాలు:(13) వాడపల్లి -03,నల్గొండ -వన్ టౌన్ - 02,నల్గొండ -టూ టౌన్ 01,నల్గొండ రూరల్- 01,నార్కట్పల్లి 02,ఇబ్రహీంపట్టణం-1,మార్టూర్ -02, పొన్నూరు%-%1, రాజమండ్రి - 01






కేసులు నమోదు.నేరస్తుల వివరములు:నలమాల.యెర్రబ్బాయి(27) చిలుకలూరిపేట,గుంటూరు జిల్లా.గుంజి అంకమ రావు(26)చిలుకలూరిపేట గుంటూరు జిల్లా.మట్టిపల్లి శ్రీకాంత్(25)జానపహాడ్ పిడుగురాళ్ల ,పల్నాడు జిల్లా .నేరములు చేసే విధానం : పైన చూపబడిన ముగ్గురు నేరస్తులలో మొదటి వ్యక్తి గత మూడు సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రం నల్గొండ జిల్లాలోని దామరచర్ల, నల్గొండ పట్టణం, నార్కట్పల్లి, ఇబ్రహీంపట్నం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మార్టూర్, పొన్నూర్ పట్టణాలలో గల ప్రభుత్వ కార్యాలయాలు,జన సంచారం గల హోటలు, వైన్స్ ల వద్ద రాత్రి సమయంలో ఇంటి ముందు పార్క్ చేసి ఉన్న మోటార్ సైకిల్ లను టార్గెట్ చేసుకొని పై నేరస్తులలోని మొదటి వ్యక్తి తన వద్ద గల ఏదైనా పాత "కీ" తో ఓపెన్ చేసి దొంగిలించుకొని పోయి తన స్నేహితులైన మిగిలిన ఇద్దరు వ్యక్తులతో కలసి వాటిని తక్కువ ధరకి అమ్ముకొని అట్టి వచ్చిన డబ్బులతో జల్సాలు చేసేవారు.నేర పరిశోధనలో భాగంగా ఏప్రిల్ 30వ తేదీన తెల్లవారు జామున వాడపల్లి ఎస్సై సిబ్బంధి తో కలసి వాడపల్లి గ్రామ శివారులోని తెలంగాణ- ఆంధ్రప్రదేశ్ బార్డర్ చెక్ పోస్ట్ వద్ద వాహనాలను తనిఖీ చేయుచుండగా అదే సమయంలో మొదటి ఇద్దరు నేరస్థులు గతంలో మాదిరిగానే దొంగిలించిన మోటార్ సైకిల్ ను అమ్మడానికి గుంటూరు వైపునకు వెల్లుతుండగా వారి పై అనుమానం కలిగి పట్టుబడి చేసి అనంతరం వారి ముగ్గురి వద్ద నుండి కలిపి 14మోటార్ సైకిల్ లను స్వాధీన పరుచుకోవడం జరిగినది.ఇట్టి ముగ్గురు నేరస్తులు గతంలో నల్గొండ జిల్లాలో (66) మోటార్ సైకిల్ లను ఛేదించిన కేసులలో కూడా నేరస్తులుగా ఉన్నారు. ఇట్టి ముగ్గురు వ్యక్తులు ప్రస్తుతం (14) మోటార్ సైకిల్ లతో పాటు మరొక (22) మోటార్ సైకిల్ లను కూడా దొంగిలించినట్లుగా తమ నేరాన్ని ఒప్పుకున్నారు. అనంతరం పోలీస్ కస్టడీ లో భాగంగా మిగిలిన 22మోటార్ సైకిల్ లను ఛేదించడం జరుగుతున్నది.ఇట్టి కేసులను చేధించి ప్రజలకు పోలీస్ ల పై మరింత నమ్మకం కలిగేలాచేసిన మిర్యాలగూడ రూరల్ సీఐ ప్రసాద్, సిసిఎస్ సీఐ డానియెల్,వాడపల్లి ఏఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి,సిబ్బంది సతీశ్, భాస్కర్, వెంకటేశ్వర్లు, రషీధ్ , నల్లగొండ సిసిఎస్ సిబ్బంధి హెడ్ కానిస్టేబుల్ విష్ణువర్ధన గిరి, రాంప్రసాద్, పుష్పగిరి, శ్రీనివాస్ రెడ్డి లను జిల్లా ఎస్పీ అభినందించి రివార్డ్ ప్రకటించారు.

## ఘనంగా మహాత్మ బసవేశ్వర జయంతి వేడుకలు



తెలంగాణ పత్రిక/కొల్చారం) మండల పరిధిలోని తుక్కాపూర్ గ్రామం లో బుధవారం వీరశైవ లింగయత్ ల ఆధ్వర్యంలో మహాత్మ బసవేశ్వర 892 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జగద్గురు మహాత్మ బసవేశ్వరుని చిత్ర పటానికి పూలమాలలు వేసి, కొబ్బరి కాయలు కొట్టడం జరిగింది. అనంతరం టేక్మాల్ సిద్దప్ప మాట్లాడుతూ సమాజం లో లింగ,వర్ణ, కులం లాంటి బేధాలు ఉండకూడదనే బసవేశ్వరుడు కుల నిర్మూలన కోసం పోరాడిండ ని తెలిపారు. వీర శైవులను విశ్వ వ్యాప్తం చేసిన మహోన్నత వ్యక్తి బసవేశ్వరుడని కొనియాడారు. లింగాయత్ సమాజాన్ని ఓబీసీ లో కలపాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో టేక్మాల్ మల్లప్ప, దొడ్ల ఆంజనేయులు,శివప్ప గారి సతీష్ కుమార్, టేక్మాల్ శివ శంకర్, దొడ్ల వీరేశం, దొడ్ల జైపాల్, టేక్మాల్ సిద్దప్ప, ఆరె దత్తు రావు,ఆయిలి శేఖర్, దొడ్ల సిద్దప్ప తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఉమెన్స్ కాలేజీలో ముందే ఫీజులు వసూలు చేయకుండా ఒక సర్క్యులర్ జారీ చేయండి...

**- కోట శివశంకర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం డిమాండ్..**

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 30 ఏప్రిల్ ( తెలంగాణ పత్రిక. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సింగరేణి ఉమెన్స్ జూనియర్ కళాశాల మరియు డిగ్రీ అండ్ పీజీ కాలేజీలో నిరుపేద ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థుల దగ్గర ముఖ్యంగా ఫీజు రియంబర్స్మెంట్ వచ్చే విద్యార్థుల దగ్గర ముందే ఫీజు వసూలు చేయకుండా మొత్తం చదువులు అయిపోయిన తర్వాత పాస్ అయి ఫీజు రియంబర్స్మెంట్ రాకపోతే మాత్రమే నిరుపేద ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థుల దగ్గర ఇంటర్మీడియట్ అయిపోయిన తర్వాత డిగ్రీ పీజీ అయిపోయిన తర్వాత సర్టిఫికెట్లు తీసుకొని బయటికి వెళ్లిపోయేటప్పుడు ఫీజు బకాయిలను వసూలు చేయాలని అలా సింగరేణి యాజమాన్యం ఒక సర్కులర్ జారీ చేయాలని తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం ఆధ్వర్యంలో బుధవారం రాత్రి 7:30 గంటలకు సింగరేణి డైరెక్టర్ పా కొప్పుల వెంకటేశ్వర్లు కి మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందించడం జరిగింది. సింగరేణి ఉమెన్స్ డిగ్రీ అండ్ పీజీ కాలేజీలో మరియు జూనియర్ కళాశాలలో గతంలో నేషనల్ ఎస్సీ కమిషన్ లో నిరుపేద ఎస్సీ విద్యార్థుల దగ్గర ఫీజులు వసూలు చేస్తున్నారని ఫిర్యాదు అందగానే నేషనల్ ఎస్సీ కమిషన్ దగ్గర అప్పటి సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఐఏఎస్ ఎన్ శ్రీధర్ రాతపూర్వకంగా నిరుపేద ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థినీళ దగ్గర ఎవరి దగ్గర ఫీజులు వసూలు చేయమని నేషనల్ ఎస్సీ కమిషన్ లో రాతపూర్వకంగా హామీ ఇవ్వడం జరిగిందని మళ్లీ సుమారు 12 సంవత్సరాలు ఫీజులు వసూలు చేయకుండా అంతా సాఫీగా జరిగే సమయంలో పేద విద్యార్థులకు శాపంగా ముఖ్యంగా మహిళా విద్యార్థినీలకు చదువులకు దూరం చేయడానికి వచ్చిన ప్రస్తుత సింగరేణి ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరీ గుండా శ్రీనివాస్ వచ్చిన తరువాత మళ్ళీ నిరుపేద ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థినీలను చదువులకు దూరం చేయడానికి ముఖ్యంగా డిగ్రీ విద్యార్థుల దగ్గర ఫీజు రీయింబర్స్మెంట్ డబ్బులు రాకముందే నిరుపేద ఎస్సీ విద్యార్థినీల దగ్గర ఫీజులు వసూలు చేస్తున్నాడని ఇది ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కిందికి వస్తుందని వెంటనే ఆ పదవి నుంచి తొలగించాలని గుండ శ్రీనివాస్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు కింద కేసు నమోదు చేసి జైలుకు పంపాలని సింగరేణి యాజమాన్యం నేరుగా నిరుపేద ఎస్సీ విద్యార్థుల దగ్గర ఒక రూపాయి కూడా ఫీజు వసూలు చేయకూడదని ఒక సర్కులర్ జారీ చేయాలని గత శనివారం రోజు హైదరాబాదులో నేరుగా సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం కి రాతపూర్వకంగా ఫిర్యాదు అందించడం జరిగిందని అదేవిధంగా సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఆ వినతి పత్రాన్ని సింగరేణి డైరెక్టర్ పా కి పంపించడం జరిగిందని మరియు సింగరేణి డైరెక్టర్ పా కి కూడా నిరుపేద ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థినీల దగ్గర ఫీజు రియంబర్స్మెంట్ వచ్చే విద్యార్థినీళ దగ్గర ఒక్క రూపాయి కూడా వసూలు చేయొద్దని తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి



యువజన సంఘం ఆధ్వర్యంలో డైరెక్టర్ పా కి ఫిర్యాదు అందించడం జరిగింది. సింగరేణి ఉమెన్స్ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ మరియు సింగరేణి ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరీ చేసే అవినీతిపై కాలేజీ ఎట్ ఎడ్యుకేషన్ కమిషనర్ ఏ దేవసేన ఐఏఎస్ ఎంక్వాయిరీ కమిటీ వేసిందని నేరుగా సింగరేణి ఉమెన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మరియు సింగరేణి ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరీ చేసే అవినీతిపైన నేరుగా శ్రీ రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కి ఎవరైనా నేరుగా వెళ్లి రాతపూర్వకంగా ఫిర్యాదు అందించవచ్చని ఎంక్వయిరీ కూడా మొదలైందని నిరుపేద ఎస్సీ విద్యార్థినీలు ఎవరైతే ఫీజులు కట్టారో వాళ్ళు నిర్భయంగా ఎంక్వైరీ కమిటీ ముందు కట్టిన రిసిప్టు రాతపూర్వకంగా ఎంక్వయిరీ అధికారికి ఫిర్యాదు అందించాలని కోట శివశంకర్ విద్యార్థినిలకు పిలుపునివ్వడం జరిగింది...

## మహాత్మ శ్రీ బసవేశ్వర ఆశయ సాధనకు కృషి చేయాలి





**- జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 30సమాజంలో ని మూఢాచారాలను పారద్రోలి కులమత రహిత సమాజాన్ని నిర్మించడానికి కృషిచేసిన గొప్ప సంఘ సంస్కర్త శ్రీ బసవేశ్వర అని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.మహాత్మా శ్రీ బసవేశ్వర 892 వ జయంతి సందర్భంగా బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో శ్రీ బసవేశ్వర చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..సమాజంపై అవగాహన కల్పించిన మొదటి గురువు బసవేశ్వరుడు అని,బసవేశ్వరుడు జగత్ గురువుగా వారు చూపిన మార్గంలో నడుస్తూ వారి ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు.ఒకరినొకరు పరస్పరం గౌరవించుకుంటూ వారు ఇచ్చిన శాంతి సందేశం పాటించినట్లయితే ఉద్రిక్త వాతావరణం ఉండదని అన్నారు.బసవేశ్వరుడి జీవిత చరిత్ర ఈ తరానికి తెలవాల్సిన అవసరం ఉందన్నారు.వారి ఆశయ సాధనకు కృషి చేస్తూ సమాజ చైతన్యానికి పాటుపడాలన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి యాదయ్య,ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్యామ్ సుందర్, వివిధ కుల సంఘ నాయకులు శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రంలో రైతులకు,హమాలీలకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేసిన రెవెన్యూ అదనపు కలెక్టర్





యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 30బుధవారం యాదగిరిగుట్ట మండలంలోని మైలారిగూడెం గ్రామంలో గల పి.ఎ.సి.ఎస్. ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వీరా రెడ్డి ఆకస్మికంగా తనిఖి చేశారు.కొనుగోలు కేంద్రాల నిర్వహణ తీరును పరిశీలించారు.రైతులకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.ధాన్యాన్ని పరిశీలిస్తూ ఎట్టి పరిస్థితుల్లో కూడా ఏ ఒక్క రైతు నష్టపోవడానికి వీలు లేదని,దళారులను ఆశ్రయించి తక్కువ ధరకు ధాన్యం విక్రయించుకోవద్దని,ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలు సద్వినియోగం చేసుకొని పూర్తి మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు.కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా తక్షణమే మిల్లులకు తరలించాలన్నారు.రైతుల వివరాలు ఎప్పటికప్పుడు ట్యాబ్ లో నమోదు చేయాలన్నారు.కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు తెచ్చిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు రిజిస్టర్ లో నమోదు చేస్తున్నారా లేదా అని సంబంధిత రిజిస్టర్లను పరిశీలించారు.సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని,అకాల వర్షాలకు ధాన్యం తడవకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు.అదనపు కలెక్టర్ వెంట కేంద్రం నిర్వాహకులు,రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

మల్లాపూర్ ఏప్రిల్ 30 (తెలంగాణ పత్రిక)మల్లాపూర్ మండలం వి. వి. రావుపేట్ గ్రామానికి చెందిన 2005-2006 పదవతరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మంగళవారం ఘనంగా నిర్వహించుకున్నారు. పదవతరగతి బ్యాచ్ పూర్తయి 20 సంవత్సరాలు అడుగుపెడుతున్న సందర్భంగా ఆనాటి గురువులు,విద్యార్థులు అంతా ఒక్కచోట చేరి సంబరాలు చేసుకున్నారు. రాయికల్ లోని లక్ష్మి గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం లో అప్పటి తీపి జ్ఞాపకాలు గుర్తు చేసుకుని, ఇప్పటి వారి కష్ట సుఖాలు పంచుకుని ఆనందంగా గడిపారు . అనంతరం గురువులకు ప్రత్యేకంగా సన్మానాలు చేసి, వారి సందేశాలు విన్నారు.కార్యక్రమం లో




గురువులు నాగేష్, శ్రీనివాస్, మధు, రవీందర్, శ్రీనివాస్, స్వామి, వెంకటేష్, వెంకటేష్ రమణ, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షులు కురిమెల్లా శంకర్

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 30 ఏప్రిల్( తెలంగాణ పత్రిక) పాల్వంచ పెద్దమ్మ గుడి సముదాయంలోనే గణేష్ ఫంక్షన్ హాల్ నందు తూముల సదానందం కూతురు కు జరిగిన వివాహ వేడుకకు బహుజన్ సమాజ్వాది పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ అధ్యక్షులు కురిమెల్ల శంకర్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ యొక్క వేడుకలో మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ శేషాద్రి వినోద్ తదితరులు పాల్గొన్నారు



## శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలి

**- ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్**
**- పదవీ విరమణ పొందిన ఏఎస్సై ని ఘనంగా సత్కరించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్**

కొత్తగూడెం టౌన్ ఏప్రిల్ 30 ( తెలంగాణ పత్రిక)భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తూ ఈ రోజు పదవీ విరమణ పొందిన ఏఎస్సై సోమేశ్వర రావుని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఈ రోజు ఎస్పీ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. స్పెషల్ బ్రాంచ్ విభాగంలో ఏఎస్సైగా పనిచేస్తూ పదవీ విరమణ పొందిన సోమేశ్వరరావు ని ఎస్పీ ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో విధులు నిర్వర్తించి పదవీ విరమణ పొందిన అధికారులు మరియు సిబ్బంది తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలని అన్నారు. గత 40 సంవత్సరాలుగా ప్రజలకు సేవలు అందిస్తూ,పోలీస్ శాఖలో వివిధ విభాగాలలో విధులను నిర్వర్తించి




పదవీ విరమణ పొందిన సోమేశ్వరరావు సేవలు మరువలేనివి అని అన్నారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మరియు పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఇంచార్జి అధ్యక్షులు ఏసోబు మరియు సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాలలో శ్రీవేద హైస్కూల్ ప్రభంజనం

**- మండల టాపర్ గా కొత్తపల్లి విద్యార్థి విక్రమ్.**

కోటగిరి తెలంగాణ పత్రిక ఏప్రిల్ 30.కోటగిరి పోతంగల్ ఉమ్మడి మండలాలలో శ్రీవేద హైస్కూల్ విద్యార్థులు మండల స్థాయిలో ప్రధమ ద్వితీయ తృతీయ ర్యాంకులు సాధించారు. ఉమ్మడి మండలాల టాపర్గా శ్రీవేద హైస్కూల్ విద్యార్థి కొత్తపల్లికి చెందిన విక్రం 559 మార్కులతో మండల టాపర్ గా నిలిచారు. ఉమ్మడి మండలాల రెండవ టాపర్ గా ఆయేషారా 539 మార్కులు సాధించారు. పాఠశాల నుంచి మొత్తం 23 మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలకు హాజరుకాగా 23 మంది విద్యార్థులు పాసయ్యారు. పాఠశాలకు చెందిన జోయ 524 ఆఫ్రిన్ 522 అర్జున్ 5 18 అక్షయ 51 1 మౌనిక 508 అరుంధతి 502 మార్కులు సాధించారు. మండల స్థాయిలో అత్యధిక మార్కులు సాధించి టాపర్లుగా నిలిచిన



శ్రీవేద హైస్కూల్ విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ తెల్ల రవికుమార్ కరస్పాండెంట్ తెల్ల అక్షర ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## ఘనంగా మహాత్మ బసవేశ్వర 892 జయంతి వేడుకలు

రాయికల్ ఏప్రిల్ 30(తెలంగాణ ప్రతిక): రాయికల్ పట్టణంలో వాటర్ ట్యాంక్ వద్ద ఉన్న మహాత్మ బసవేశ్వర విగ్రహమునకు వీరశైవ సమాజం వెల్ఫేర్ సొసైటీ వీరశైవ లింగాయత్ లింగ బలిజ మండలం వారి ఆధ్వర్యంలో బసవేశ్వర విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి పూలమాలలు వేసి జయంతి వేడుకలు నిర్వహించారు . ఈ కార్యక్రమంలో తసిల్దార్ ఖయ్యూం ,మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమాన్లు, మాజీ కౌన్సిలర్లు మ్యాకల అనురాధరమేష్, మాజీ సర్పంచులు ఎద్దండి భూమారెడ్డి ,మచ్చ నారాయణ, తురగ రాజారెడ్డి వివిధ పార్టీల నాయకులు బొడ్గం శ్రీకాంత్ రెడ్డి కూనారం భూమేష్ ,వీరశైవ సమాజం అధ్యక్షుడు రాము, ప్రధాన కార్యదర్శి నరేష్ మరియు సభ్యులు బస్వరాజ్ ,మధు, నాగనాథ్ ,విటల్



,మాధవ్, రాజేష్ ,ప్రకాష్, రచన ,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్ వాడి లలో విద్యార్థుల సంఖ్య పెరగాలి

**- నాణ్యమైన విద్యను భోధించాలి**
**- బడిబాట లా డ్రైవ్ చేపట్టాలి**
**- అంగన్ వాడి సిబ్బంది బాధ్యత తో పనిచేయాలి**
**- సూచించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 30కలెక్టర్ కార్యాలయంలో ని మహిళాశిశు సంక్షేమ శాఖను జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ శాఖ అధికారి కొండాపురం నర్సింహారావు ఆధ్వర్యంలో పదవి విరమణ చెందుతున్న ఐ.సి.డి.ఎస్. ఉద్యోగులైన ఏసీడీపీఓ కె.రమ,సూపర్వైజర్ డి.ఊర్మిళ లను కలెక్టర్ శాలువా కప్పి ఘనంగా సన్మానిస్తూ...శేష జీవితాన్ని ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఉ ద్యోగులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ..ప్రభుత్వం లక్షలాది రూపాయలు వెచ్చించి నిరుపేదల పిల్లల సంక్షేమం కోసం అంగన్ వాడి కేంద్రాలకు రూపకల్పన చేసిందని, పరిపూర్ణ వంతమైన



ఆరోగ్యాన్ని అందించాలనే దృఢమైన సంకల్పంతో అంగన్ వాడి కేంద్రాలను నిర్మిస్తున్నదని,సంక్షేమ ఫలితాలు రాబట్టేందుకు,సత్ఫలితాలను అందించేందుకు శాఖ సిబ్బంది బాధ్యత తో పనిచేయాలన్నారు. అంగన్ వాడిలను బలోపేతం చేయడమే కాకుండా పునఃర్జీవనం కల్పిస్తూ చిన్నారుల సంఖ్య పెంచేందుకు విద్యతో పాటు ప్రేమ ఆప్యాయతలు పంచుతూ ఆకట్టుకొని, నిర్విరామంగా అంకిత భావంతో పనిచేయాలన్నారు. అంగన్ వాడి కేంద్రాలు చిన్నారుల ఆటపాటలతో విద్యలో రాణించాలన్నారు.

## సిఐటియు పోరాట ఫలితమే అంగన్వాడీ కేంద్రాలకు మే నెలంతా సెలవుల నిర్ణయం

**- రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు.**

వర్ధన్నపేట ఏప్రిల్ 30 (తెలంగాణ పత్రిక) ఐసిడిఎస్ డైరెక్టర్ ఆఫీసులో డైరెక్టర్ కాంతివేస్లీ సంబంధిత అధికారులు అంగన్వాడీ యూనియన్లతో జాయింట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశానికి సిఐటియు యూనియన్ నుండి రాష్ట్ర అధ్యక్షురాలు కే.సునీత ప్రధాన కార్యదర్శి పి. జయలక్ష్మి, ఉపాధ్యక్షురాలు కే.సమ్మక్క పాల్గొన్నారు. ఈ సమావేశంలో డైరెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలకు మే నెలంతా సెలవులు ఇస్తున్నామని తెలియజేశారు. ఇతర సేవలు అందించటం కోసం అంగన్వాడి ఉ ద్యోగులందరూ కృషి చేయాలని అన్నారు. ఈ నిర్ణయం వెలువడిన అనంతరం రాష్ట్ర ప్రభుత్వానికి సిఐటియు తరపున కృతజ్ఞతలు తెలియజేశాము. సిఐటియు సంఘం ఆధ్వర్యంలో మే నెలంతా సెలవులు ఇవ్వాలని నిరంతరం అనేక పోరాటాలు నిర్వహించాము. మార్చ్ 4 న ప్రజావాణి ముట్టడి చేశాము. మార్చి 17,18 తేదీల్లో 48 గంటల ధర్నా నిర్వహించాము. ఏప్రిల్ 24 న రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టర్ ఆఫీస్ ల ముందు ధర్నాలు నిర్వహించాము. నిన్న ఏప్రిల్ 29న ములుగు జిల్లాలో మంత్రి క్యాంపు ఆఫీసు ముందు సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించాము. ఈ ధర్నా ఫలితంగానే ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం జాయింట్ మీటింగ్ నిర్వహించి మే నెలంతా




సెలవులు ఇస్తూ నిర్ణయం చేయాల్సి వచ్చింది. ఇది సిఐటియు పోరాట ఫలితం. అట్లాగే రాష్ట్ర ప్రభుత్వానికి కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. ఐసిడిఎస్ 50 సంవత్సరాల చరిత్రలో ఈ ప్రభుత్వం ఆధ్వర్యంలో మే నెలంతా సెలవులు నిర్ణయం చేసినందుకు చాలా సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నాము. ఇదే స్పూర్తితో పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో మరిన్ని సమరశీల పోరాటాలకు అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ మినీ టీచర్స్ అందరు సిద్ధం కావాలని పిలుపునిస్తున్నాము. అంగన్వాడీ యూనియన్ సిఐటియు రాష్ట్ర అధ్యక్షురాలు కే. సునీత, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. జయలక్ష్మి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కె.సమ్మక్క

## పది ఫలితాలలో “ప్రగతి” ప్రభంజనం...

**- 577 మార్కులతో రాయికల్ మండల్ ఫస్ట్.**
**- 13 మంది 550కి పైగా మార్కులతో మండలంలో రికార్డు.**

రాయికల్, ఏప్రిల్ 30(తెలంగాణ ప్రతిక): పదో తరగతి (ఎస్.ఎస్.సి) వెలువడిన ఫలితాల్లో రాయికల్ పట్టణంలోని ప్రగతి హై స్కూల్ విద్యార్థులు అద్భుత విజయాలను నమోదు చేశారు. ప్రగతి విద్యార్థులు మండల స్థాయిలోనే కాక, జిల్లాలోనూ గొప్ప గుర్తింపు తెచ్చుకున్నారు. ఈ సందర్భంగా పిడుగు కీర్తన (హాల్ టికెట్ నెంబర్: 2506105810) 577 మార్కులతో మండల స్థాయిలో మొదటి స్థానం పొందింది. ఆమెతోపాటు మూడపెల్లి సాక్షిత 574, కొత్త సుష్మా స్వరాజ్ 574, అయిత వాసంతి 573 మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబర్చారు. మొత్తం 13 మంది విద్యార్థులు 550కి పైగా మార్కులు సాధించడంతో, ఇది మండలంలోనే అపూర్వ రికార్డుగా నిలిచింది. విద్యార్థుల ఈ గొప్ప విజయంపై పాఠశాల ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ, “ప్రతి ఒక్క విద్యార్థి కృషితో, ఉపాధ్యాయుల అంకితభావంతో,తల్లిదండ్రుల



సహకారంతో ఈ ఫలితాలు సాధ్యమయ్యాయి,” అని చెప్పారు. కరస్పాండెంట్ జయశ్రీ, అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు,స్నేహితులు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ విజయాలు ప్రగతి విద్యాలయంలో విద్యా ప్రమాణాలపై పెట్టిన నమ్మకానికి నిదర్శనంగా నిలుస్తున్నాయి. భవిష్యత్‌లో మరిన్ని విద్యార్థులు ఇలానే విజయపథంలో సాగాలని పాఠశాల యాజమాన్యం ఆశాభావం వ్యక్తం చేసింది.

## ఘనంగా బసవ జయంతి వేడుకలు...

సదాశివపేట,ఏప్రిల్ 30 (తెలంగాణ పత్రిక ) మహాత్మా బసవేశ్వర 892 వ జయంతి ని పురస్కరించుకొని వీరశైవ సమాజం చౌకి మఠం, శ్రీ జగద్గురు పంచాచార్య బసవ సేవా సదన్ నందు ఉ దయము 7:30కు షటస్థల ధ్వజరోహణము, తదుపరి మహాత్మ అసవేశ్వర చిత్రపటానికి పూజా కార్యక్రమం మరియు సామూహిక ప్రార్ధన తదుపరి బసవచౌక్ చేరుకొని ఆశ్వార్ఢ బసవేశ్వరుడికి పూలమాల సమర్పించి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించినట్లు అధ్యక్షులు చీల మల్లన్న అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్ గారు బసవేశ్వరుని చిత్రపటానికి పూజా కార్యక్రమం మరియు సామూహిక ప్రార్ధన అశ్వరుడా బసవేశ్వర చౌక్ వద్ద ధ్వజరోహణం లో పాల్గొని సమాజంలోని రుగ్మతలను రూపుమాపేందుకు కంకణ బద్ధుడైన మహాత్ముడు మహాత్మా బసవేశ్వరుడని కొని ఆడారు. 12వ శతాబ్దంలోని మహిళలకు విశేషమైనటువంటి సమచిత స్థానాన్ని కల్పించిన మహనీయుడు మహాత్మా బసవేశ్వరుడు అని అన్నారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి పిల్లోడి విశ్వనాథం మాట్లాడుతూ 12వ శతాబ్దంలో కులమత జాతి వర్గ బేధాలను రూపుమాపేందుకు




విశేషమైనటువంటి కృషిచేసిన గొప్ప మహోన్నతుడు మహాత్మా బసవేశ్వరుడు. ఆనాడు బసవేశ్వరుడు పరిపాలన యంత్రాంగాన్ని ఏ విధంగా అయితే కొనసాగించాడో అదే స్పూర్తితో ఈనాడు మన పార్లమెంటు నిర్మాణాన్ని చూస్తే తెలిసిపోతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు బోవడగామ శ్రీశైలం, ఉపాధ్యక్షులు గంతల బస్వరాజ్ ,కొవురి విజయ్ కుమార్ ,కోశాధికారి పులుమామిడి వీరేశం మరియు గౌరవ కార్యవర్గ సభ్యులు మరియు మహిళా మూర్తులు పాల్గొన్నారు.

## కౌన్సిలర్‌ను కలిసిన ముస్లిం సోదరులు..

**- ఉర్దూపాఠశాల కోసం మరమ్మతులు సేపించిన కౌన్సిలర్**

నర్సంపేట ఏప్రిల్ 30 (తెలంగాణ పత్రిక)1వ వార్డు పరిధిలోని షాదీఖానా వెనుక భాగంలో ఉన్న ముస్లిం మైనార్టీ ఉర్దూ పాఠశాల లో పిల్లలు చదువుకుంటూ నివసించడం జరుగుతుంది...కావున విషపురుగులతో ప్రాణ భయం ఉన్నందున మున్సిపల్ నుండి కరెంట్ పోల్ కు పెద్ద లైట్ అమర్చాలని వారు కోరడంతో వెంటనే స్పందించిన మాజీ దేవోజు తిరుమల సదానందం మున్సిపల్ ఏఈ రాజేష్ కి ఫోన్ చేసి అట్టి విషయం తెలియజేయడంతో వెంటనే పెట్టిస్తానని హామీ ఇవ్వడం జరిగినది..కావున స్థానికి మాజీ కౌన్సిలర్ మున్సిపల్ ఏ ఈ కి ముస్లిం మైనార్టీ సోదరులు ఎండి అఫ్జల్ పాషా, ఎండి కాసిం పాషా, ఎండి ఇమ్రాన్ పాషా, ఎండి సర్వర్ పాషా, ఎండి ముస్తాక్,బొంతల రవి తదితరులు ధన్యవాదాలు



తెలియజేశారు...మైనార్టీ ఉర్దూ పాఠశాలలో ఎలాంటి సమస్యలు ఉ న్న మా దృష్టికి తీసుకురాగలరని తాజా మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం తెలిపారు..

## రాయికల్ వారి ఆధ్వర్యంలో పప్పెట్ తయారీపై రెండు రోజుల సృజనాత్మక శిక్షణా శిబిరం...

రాయికల్, ఏప్రిల్ 30(తెలంగాణ ప్రతిక): రాయికల్ పట్టణంలోని వివేకవర్ధిని హైస్కూల్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 29 మరియు 30 తేదీలలో ప్రీ-స్కూల్ మరియు ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల కోసం రెండు రోజుల సృజనాత్మక పప్పెట్ తయారీ శిక్షణా శిబిరాన్ని ప్రముఖ శిక్షకుడు దొంతి సతీష్ నిర్వహించారు. ఈ శిబిరం ప్రధాన లక్ష్యం, చిన్న పిల్లల విద్యను మరింత ఆసక్తికరంగా చేయడంలో ఉపాధ్యాయులకు పప్పెట్ల వినియోగం పై అవగాహన కల్పించడం. శిక్షకుడు దొంతి సతీష్ వివిధ రకాల పప్పెట్ల తయారీ పద్ధతులను చూపించడంతో పాటు, తరగతిలో కథలు చెప్పడంలో వాటిని ఎలా వినియోగించాలో ప్రత్యక్షంగా వివరించారు. ఈ శిక్షణ ఉపాధ్యాయుల నుండి విశేష స్పందనను పొందింది. వారు సృజనాత్మక నైపుణ్యాలను అభివృద్ధి చేసుకొని, పిల్లలకు బోధనను మరింత చురుకుగా, రసవత్తరంగా బోధించేందుకు ప్రేరణ



పొందారు. వివేకవర్ధిని హైస్కూల్ యాజమాన్యం దొంతి సతీష్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతూ, భవిష్యత్తులో ఉపాధ్యాయులకు మరిన్ని వినూత్న శిక్షణ కార్యక్రమాలు చేపట్టేందుకు కట్టుబడి ఉందని తెలియజేసింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉ పాధ్యాయులు, ఉపాధ్యాయురాలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు ఆశీర్వదించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి,ఎమ్మెల్సీ- శంకర్ నాయక్

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ ఏప్రిల్ 30:వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామానికి చెందిన తాళ్ళ సురేష్ కూతురు వివాహ వేడుకలు మిర్యాలగూడ పట్టణంలోనే ఎస్వి గార్డెన్ ఫంక్షన్ హాల్ నందు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మిర్యాలగూడ ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ పాల్గొని నూతన వధూవరులకు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు,ఐఎన్టియుసి రాష్ట కార్యదర్శి బంటు చోక్కయ్య గౌడ్,అమనగల్లు తాజా మాజీ సర్పంచ్ వల్లంపట్ల ప్రవీణ్, ఉప సర్పంచ్ కోల సైదులు,మేక మాణిక్యం, వీరేందర్, ఎస్సీ సెల్



అధ్యక్షుడు మెరుగు అనిల్ కుమార్, పెరుమాళ్ళ రమేష్, జోజి,కొల మల్లయ్య , కోల మిన్నయ్య, జయరాజు,శాలెంరాజు, యర్కచర్ల కరుణాకర్,యాకోబు,సురేష్,మెరుగు తనీష్ కుమార్,కాంగ్రెసు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కర్రెగుట్టలలో కేంద్ర బలగాలను వెనక్కి రప్పించాలి

**-ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ లు ముంజాల బిక్షపతి గౌడ్, మాదాసి సురేష్!**
**-ములుగులో ప్రజాసంఘాల బారీ ర్యాలీ!**
**-ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలని డిమాండ్!**
**-మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని విజ్ఞప్తి!**



ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 30 (తెలంగాణ పత్రిక)కర్రెగుట్టలలో మోహరించిన కేంద్ర ప్రభుత్వ పోలీసు బలగాలను వెనక్కి రప్పించి శాంతియుత వాతావరణం కల్పించాలని ప్రజాసంఘాల జేఏసీ ములుగు జిల్లా చైర్మన్ ముంజాల బిక్షపతి గౌడ్ హనుమకొండ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్ డిమాండ్ చేశారు. బుధవారం ఆపరేషన్ కగార్ కు వ్యతిరేకంగా దళిత,గిరిజన, ఆదివాసి,ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భారీ ఎత్తున వేలాదిమందితో శాంతియుత ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆపరేషన్ కగార్ పేరుతో అమాయక గిరిజనులను చంపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.విలువైన కనజ సంపదను సహజ వనరులను కార్పొరేట్లకు దోచిపెట్టడం కోసమే ఆపరేషన్ కాగలరు కేంద్ర ప్రభుత్వం చేపట్టిందని వారు విమర్శించారు.తక్షణమే ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలని మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని కోరారు.ఈ కార్యక్రమంలో వివిధ ప్రజాసంఘాల నాయకులు సోమ రామ్మూర్తి, సాయిని నరేందర్,వట్టంఉపేందర్, బొట్ల బిక్షపతి,జై సింగ్ రాథోడ్,తెలంగాణ కొమురయ్య, కర్ణాటకపు వావిలాల లక్ష్మణ్, మోరే ఐలయ్య, అమ్ముల అశోక్,మాదాసు జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పది ఫలితాలలో గ్రీన్ ఫుడ్ స్కూల్ విద్యార్థుల విజయభేరి

**హుజూర్ నగర్,ఏప్రిల్30,(తెలంగాణ పత్రిక)**
పదవ తరగతి ఫలితాలలో విజయ బేరి మోగించారని చైర్మన్ తుమ్మ లూర్ధు సరితమారెడ్డి తెలిపారు. పాఠశాలకు చెందిన జయ ఆదిత్య 582,అక్షర 581,ఎస్ కె తోసిఫ్ 580 మార్కులతో స్కూల్ టాపర్ గా నిలిచారు. మొత్తం 170 మంది విద్యార్థులకు గాను 570 కి పైగా 14 మంది, 500 కు పైగా 122 మంది విద్యార్థులు మార్కులు సాధించారన్నారు170 మందికి గాను 170 మంది విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించారన్నారు.అనంతరం మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు.కార్యక్రమంలో కరస్పాండెంట్ ఏవి కృష్ణారావు ప్రిన్సిపల్ రాజారెడ్డి ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




# అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరిలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి

**- పేదల కాలనీలో కనీస సదుపాయాలు కల్పనకు ప్రత్యేకంగా నిధులు కేటాయించాలి**
**- ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దొంతికి వినతి**



నర్సంపేట ఏప్రిల్ 30 (తెలంగాణ పత్రిక)రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో అర్హులైన నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి మంజూరు చేయాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. నర్సంపేట పట్టణంలో పేదలను నివసించే కాలనీలకు ప్రత్యేక నిధులు కేటాయించి కనీస వసతులు ఏర్పాటు చేయాలని కోరారు. ఎం సి పి ఐ (యు) ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం స్థానిక నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కలిసి మెమోరాండం సమర్పించారు ఈ సందర్భంగా పెద్దారపు రమేష్ మాట్లాడుతూ నర్సంపేట పట్టణం మున్సిపాలిటీగా అప్గ్రేడ్ చెంది జనాభాపరంగా విపరీతంగా పెరుగుతున్నదని అదే స్థాయిలో కనీస వసతులు లేవని అందులో ముఖ్యంగా పేదల నివసించే కారల్ మార్క్స్ కాలనీ జ్యోతి బస్ నగర్ తదితర ఏరియాల్లో అంతర్గత రోడ్లు డ్రైనేజీ కాలువలు మంచినీటి నల్లాలు లేక అనేక అవస్థలు పడుతున్నారని గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన పేదల కాలనీలో ఈ ప్రభుత్వంలోనైనా మెరుగుపడతాయని ఆశపడితే ఇంతవరకు కనీస దృష్టి పెట్టకపోవడం ఆందోళనకరమని అలాగే ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపుల్లో సైతం పారదర్శకత లోపించిందని అర్హులైన నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వకుండా తమ ఇష్టానుసారంగా ప్రక్రియ చేపట్టారని ఇది సరైన చర్య కాదని ప్రభుత్వానికి ఎంత మాత్రం చిత్తశుద్ధి ఉన్న అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లను కేటాయించి ప్రాధాన్యత క్రమంలో నిరుపేదలకు ఇండ్లు నిర్మించి ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ యుపిఎన్ఎం రాష్ట్ర కార్యదర్శి కన్నం వెంకన్న డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి పట్టణ నాయకులు ముప్పారపు రాజేందర్ బైరబోయిన నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో రూ.193 కోట్ల అంచనా వ్యయంతో పలు అభివృద్ధి కార్యక్రమాలు...





**- ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**
**- రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 30 )బుధవారం రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి తో కలిసి 193 కోట్ల అభివృద్ధి పనులకు, శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. వనపర్తి జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాలలో 2259 చరపు గజాల్లో రూ. 8.50 కోట్లతో నిర్మించిన పి.జి విద్యార్థుల వసతి గృహాన్ని, 1002 చదరపు గజాల స్థలములో రూ. 4.00 కోట్లతో నిర్మించిన ప్రిన్సిపాల్, సిబ్బంది క్వార్టర్ భవనాలకు రిబ్బన్ కత్తిరించి ప్రారంభోత్సవం చేశారు.మండల అభివృద్ధి అధికారి కార్యాలయ సముదాయంలో రూ. 5.00 లక్షలతో ఏ విధంగా ఒక ఇల్లు నిర్మించవచ్చో ఇందిరమ్మ ప్రదర్శన ఇంటిని ప్రారంభోత్సవం చేశారు. అక్కడే రేవల్లి, శ్రీరంగాపూర్, ఎదుల మండల తహసిల్దార్ కార్యాలయాల భవనాలకు శంఖుస్థాపన చేశారు. ఒక్కో కార్యాలయ భవనానికి రూ. 32 లక్షలకు అంచనా ఖర్చు చేయనున్నారు. అదేవిధంగా ఎంపీలాడ్ నిధులు రూ. 1.20 కోట్ల వ్యయంతో నిర్మించనున్న సోషల్ వెల్ఫేర్ బాలికల వసతి గృహ భవనానికి శంఖుస్థాపన చేశారు. కే.డి.ఆర్. పాలిటెక్నిక్ కళాశాల వెనుక భాగంలో ఉన్న పాత భావాన్ని రూ. 69 లక్షల ఖర్చుతో పునర్వ్యవస్థీకరణ చేసిన కళాశాల విద్యార్థుల బాలుర వసతి గృహాన్ని రిబ్బన్ కత్తిరించి ప్రారంభోత్సవం చేశారు. వనపర్తి జిల్లా ప్రజలు, పిల్లలు ఉదయం సాయంత్రం పూట ఆహ్లాదకరంగా గడపటానికి రూ . 55 లక్షల వ్యయంతో డా. బి.ఆర్. అంబేద్కర్ (నల్ల చెరువు) చెరువు అభివృద్ధి, సుందరీకరణ పనులను ప్రారంభోత్సవం చేశారు. మైనారిటీ సంక్షేమ శాఖ ద్వారా మైనారిటీ మహిళల స్వయం ఉపాధి కొరకు 200 కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. వనపర్తి నియోజక వర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్లకు రూ. 175. యూనియన్ బ్యాంకు వారి ఆధ్వర్యంలో చేపట్టే గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ నిర్మాణానికి రూ. 2 కోట్లు, విద్యార్థులకు వేసవి క్రీడ శిక్షణ శిబిరాలకు క్రీడా సామాగ్రి పంపిణీ కోసం రూ.1 లక్ష రూపాయలు మొత్తం 193 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు.రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా . జి. చిన్న రెడ్డి, నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, దేవరకద్ర శాసనసభ్యులు జి. మధుసూదన్ రెడ్డి, నాగర్ కర్నూల్ శాసన సభ్యులు కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి ,రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, డి.సి.సి.బి. అధ్యక్షుడు విష్ణు వర్ధన్ రెడ్డి, మైనారిటీ కార్పొరేషన్ అధ్యక్షుడు ఒబెదుల్లా కొత్వాల్, మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ , గ్రంథాలయ చైర్మన్ గోవర్ధన్ సాగర్, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, ఆర్డీఓ సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

# మద్యం తాగి పట్టుబడిన వ్యక్తి కి 3 రోజుల జైలు శిక్ష

గోదావరిఖని:ఏప్రిల్ 30( తెలంగాణ పత్రిక ప్రతినిధి) రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ %దీ%. రాజేశ్వరరావు ఆధ్వర్యంలో మద్యం తాగి వాహనం నడిపిన వారిలో దొరికిన 15 మందిని సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ గోదావరిఖని, వెంకటేష్ దుర్వ ముందు హాజరుపరుచగా 28,000/- రూపాయల జరిమానా విధించారు. రెండవసారి పట్టుబడిన గాదె సమ్మయ్య కు 3 రోజుల జైలు శిక్ష విధించారు. పట్టణ ప్రజలకు మద్యం తాగి పట్టుపడితే జైలు శిక్ష పడుతుందని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు జి. హరి శేఖర్, బి. సంతోష్ కుమార్, ఎన్. రామరాజు, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది ఉన్నారు.




# తూంపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

వనపర్తి జిల్లా ఆత్మకూర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 30 ఆత్మకూర్ మండల పరిధిలోని తూంపల్లి గ్రామంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని మక్తల్ శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ దేశంలోనే చాలా మేధావి అని ప్రపంచ దేశాలు ఆయన వైపే చూస్తున్నాయని అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా ప్రజల గుండెల్లో గూడుకట్టుకున్నారని వారన్నారు అంబేద్కర్ సమాజానికి అందించిన సేవలు మరువలేనివని అన్ని వర్గాల ప్రజలకు ఆయన ఆదర్శమని గుర్తు చేశారు ప్రతి కుటుంబంలో అంబేద్కర్ చరిత్రను చిన్నారులకు వివరించే ప్రయత్నం చేయాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు వివిధ



పార్టీల ముఖ్య నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# పదవి విరమణ పొందుతున్న ఏ ఆర్ ఎస్సైని ఘనంగా సన్మానించిన జిల్లా ఎస్పీ



**- పదవీ విరమణ పొందిన పోలీసు అధికారి సేవలకు అభినందన**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 30బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ జిల్లా సాయుధ దళ కార్యాలయంలో కానిస్టేబుల్ నుండి ఏ.ఆర్ ఎస్సైగా. 35 సంవత్సరాల పాటు విధులు నిర్వర్తించి పదవి విరమణ పొందుతున్న ఏ,ఆర్ ఎస్సై, ఎం, హేమాజీ దంపతులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి వారి సేవలను అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పదవీ విరమణ సమయంలో ప్రతి ఉద్యోగికి సంతోషం, బాధ రెండూ ఉంటాయన్నారు. పదవీ విరమణ తర్వాత ఒక కొత్త జీవితం మొదలవుతుందని, ప్రతి ఒక్కరూ ఏదో ఒక వ్యాపకం పెట్టుకోవడం ద్వారా నచ్చిన రంగంలో ముందుకు సాగాలని సూచించారు. పదవీ విరమణ తర్వాత ఖాళీగా ఉంటే నిరుత్సాహం ఏర్పడుతుందని అలా కాకుండా సంతోషంగా కుటుంబంతో గడపాలని చెప్పారు. పదవీ విరమణ తర్వాత వచ్చే మొత్తాలను ప్రయోగాలు చేయకుండా ప్రణాళికాయుతంగా వినియోగించుకోవాలన్నారు. ప్రతి ఒక్కరికీ ఉద్యోగ విరమణ తప్పదని అయితే అదే సమయంలో ఉద్యోగం చేస్తూనే తమ కుటుంబాలను సంతోషంగా ఉండేలా చేసుకున్న పోలీసు అధికారులు ఉద్యోగ విరమణ తర్వాత మరింత చురుకుగా జీవన విధానాన్ని మలచుకోవాలన్నారు. ఏ రంగంలోనైనా కష్టపడి పని చేసినప్పుడే అందుకు తగిన గుర్తింపుతో పాటు ఉన్నత స్థానాలకు చేరుకోగలమన్నారు. పోలీస్ ఉద్యోగం ద్వారా ఎన్నో రకాల త్యాగాలతో పాటు కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలకు సేవలందించడం గర్వకారణమన్నారు. న్యాయం కోసం ఎదురు చూసే బాధితులకు అండగా నిలిచే అవకాశం పోలీసు ఉద్యోగం ద్వారా లభిస్తుందని, పోలీస్ ఉద్యోగం ఎంతో ఉన్నతమైనదని చెప్పారు.పదవీ విరమణ అనంతరం ప్రభుత్వం నుంచి వారికి చెందాల్సిన జీపీఫ్ , ఇన్సూరెన్స్, భద్రత సాంక్షన్ బిల్స్ అందజేశారు. రావాల్సిన బెనిఫిట్స్ ను త్వరగా అందేలా చూడాలని సెక్షన్ అధికారులను ఆదేశించారు.ఈ పదవీ విరమణ కార్యక్రమంలో జిల్లా పోలీస్ కార్యాలయం ఏ ఓ, సునందన, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, రిజర్ ఇన్స్పెక్టర్, శ్రీనివాస్, రిజర్వేషన్ రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్, వినోద్, జిల్లా పోలీస్ కార్యాలయం సిబ్బంది, పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ను కలిసిన బీఆర్ఎస్ నాయకుడు..

కోటగిరి తెలంగాణ పత్రిక ఏప్రిల్ 30.రుద్రూర్ మండల బీఆర్ఎస్ నాయకుడు శేఖర్ హైదరాబాద్ లోని మాజీ ఎమ్మెల్యే, బాన్సువాడ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బాజీరెడ్డి గోవర్ధన్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి, శాలువాతో సన్మానించారు.



# కలెక్టర్ ఆదర్శ్ సురభి తో ప్రత్యేక సమావేశంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి నియోజకవర్గ పరిధిలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నెలకొన్న సమస్యలను రెండు రోజుల్లో పూర్తిగా పరిష్కరించాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.బుధవారం వనపర్తి కలెక్టర్ ఛాంబర్ లో అధికారులతో ఆయన ప్రత్యేకంగా సమావేశం అయ్యారు.కొనుగోలు చేసిన ధాన్యాన్ని గోదాములలో దింపేందుకు ఇబ్బందులు ఉన్నాయంటూ రైతులు తమ దృష్టికి తీసుకువస్తున్నార ని లారీల సమస్యను, గోదాముల వద్ద నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన సూచించారు



## పది పరీక్షల్లో సత్తా చాటిన ఆదర్శ పాఠశాల విద్య కూసుమాలు

గుండాల, తెలంగాణ పత్రిక: మార్చి 2025 లో జరిగిన పది పరీక్షల్లో గుండాల మండలంలో 98ఉత్తీర్ణత శాతం,115 బాలురుగాను112 మంది ఉత్తీర్ణులయ్యారని97.4 ఉత్తీర్ణత శాతం,134 మంది బాలికలకు గాను 132 మంది ఉత్తీర్ణతయ్యారని బాలికల ఉత్తీర్ణత98.5 ప్రథమ (చిటికల శివ 557)),ద్వితీయ( రొయ్యలవెన్నెల 538) తృతీయ( పొన్న గాని శ్రావ్య 530) స్థానాలలో తెలంగాణ ఆదర్శ పాఠశాల విద్యార్థులు తమ నిలిచారని మండల విద్యాధికారి మన్నే. అగ్గి రాములు తెలిపారు ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను అభినందించారు.

# సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి - ఎస్సై అశోక్

నిర్మల్ జిల్లా లోకేశ్వరం ఏప్రిల్ 30 (తెలంగాణ పత్రిక): సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని లోకేశ్వరం ఎస్ఐ అశోక్ అన్నారు. మండలం లోని కిష్టాపూర్ గ్రామంలో సైబర్ నేరాలు, డయల్ 100, ట్రాఫిక్ నియమాలు, సీసీ కెమెరాలు తదితర అంశాలపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో సైబర్ నేరాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని వీటి పట్ల ప్రతిఒక్కరూ సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా అప్రమత్నంగా ఉండాలన్నారు. ఫోన్లో ఎవరైనా బ్యాంకు ఖాతాల వివరాలు లేదా ఓటీపీ అడిగితే ఎట్టి పరిస్థితుల్లో చెప్పవద్దన్నారు. అదే విధంగా ఫోన్ లేదా మెయిల్ ద్వారా వచ్చే వెబ్సైట్లను ఓపెన్ చేయవద్దన్నారు. దీంతో సైబర్ నేరగాళ్లు మన ఫోన్లు, కంప్యూటర్లు హ్యాక్ చేసి డాటా మొత్తం సేకరిస్తారన్నారు. అదే విధంగా ఏదైనా ప్రమాద పరిస్థితులు, దొంగలు, అనుమానితులు ఆకస్మికంగా దాడి చేసినప్పుడు డయల్ 100కు సమాచారం అందిస్తే వెంటనే పోలీసులు 10 నిమిషాల్లో అక్కడికి చేరుకుని సహాయం అందిస్తారన్నారు. అదే విధంగా గ్రామాల్లోని ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అలాగే యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని మద్యపానం, గంజాయి వంటి వ్యసనాల బారిన పడి భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని సూచించారు. మైనర్లు వాహనాలు నడుపుతూ పోలీసులకు పట్టుబడితే వారి తల్లిదండ్రులు, యజమానుల పై కేసులు నమోదు చేయటం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో ఏఎస్సై గంగాదర్, మహిళా కానిస్టేబుల్ వినీత, సిబ్బంది తదితరులు ఉన్నారు.





## క్రమంగా తగ్గిపోతున్న పులులు, సింహాలు

గాంధీనగర్, క్రమంగా తగ్గిపోతున్న పులుల సంతతి పరిరక్షణలో గుజరాత్ లోని గిర్ అభయారణ్యం ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందింది. ఇక్కడ ఆసియాటిక్ సింహాల సంరక్షణకు అనేక జాగ్రత్తలు తీసుకుంటారు. అయితే.. రాష్ట్రంలోని పులులు పెద్ద ఎత్తున మృత్యువాత పడుతున్నాయని అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. 2024 చివరికి గత రెండేళ్లలో రాష్ట్రంలో 286 సింహాలు చనిపోయాయని గుజరాత్ ప్రభుత్వం అసెంబ్లీలో అంగీకరించింది. వాటిలో 228 సహజ కారణాల వల్ల మరణించగా, 58 అసహజ మరణాలు సంభవించాయని తెలిపంది. ఈ సంక్షోభం చిరుతపులి సంతతికి కూడా విస్తరించినట్లు గణాంకాలతో సహా వెల్లడించింది. చిరుతల్లో గత రెండేళ్ల కాలంలో 456 మరణాలు సంభవించినట్లు గుర్తించిన అధికారులు.. వాటిలో 303 సహజ కారణాల వల్ల, 153 అసహజ కారకాలతో ప్రాణాలు కోల్పోయాయని ప్రకటించిందిగిర్ అభయారణ్యం ద్వారా అనేక జాగ్రత్తలు తీసుకుంటున్న గుజరాత్ రాష్ట్రంలోని ఏటికేటా.. సింహాలు, పులుల్లో అసజహ మరణాల సంఖ్య పెరుగుతుండడం కలవరపెడుతోంది. ఇదే విషయమై ప్రతిపక్ష ఎమ్మెల్యే శైలేష్ పర్మార్ అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ.. ఈ గణాంకాలను రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి వివరణ ఇచ్చారు. రెండేళ్ల క్రితం అంటే 2023లో మొత్తంగా 121 సింహాల చనిపోగా, 2024 నాటికి ఆ సంఖ్య 165కు పెరిగిందని అధికారులు తెలిపారు. ఈ మరణాల్లో పెద్ద సింహాలతో పాటు వాటి పిల్లల్లోనూ మరణాలు కనిపిస్తున్నాయని తెలిసింది. గుజరాత్ అధికారుల నివేదిక ప్రకారం.. 2023 నాటి మరణాల్లో.. మొత్తం 58 పెద్ద సింహాలు చనిపోగా, మరో 63 సింహపు పిల్లలు కూడా ప్రాణాలు కోల్పోయినట్లు వెల్లడించారు. ఇక.. 2024 నాటికి ఈ సంఖ్య 85 సింహాలకు పెరగగా.. మరో 80 సింహపు పిల్లలు మృత్యువాత పడ్డాయని తెలిపింది.సింహాల మరణాల్లో సహజ మరణాలు, అసహజ మరణాలుగా వర్గీకరించిన అధికారులు.. సహజ కారణాల వల్ల 102 పెద్ద సింహాలు, 126 పిల్లలు మరణించినట్లు తెలిపారు. అదే సమయంలో అసహజ రీతిలో చనిపోయినట్లుగా గుర్తించిన సింహాల్లో 41 పెద్ద సింహాలు, 17 సింహపు పిల్లలు ఉన్నాయని, ఇవ్వన్నీ అసహజ రీతుల్లో మృత్యువాత పడడవే ఆందోళన కలిగిస్తోందని అంటున్నారు.మొత్తంగా భారత్లో తరిగిపోతున్న సింహాలు, పులల సంరక్షణకు ఎన్నో చర్యలు తీసుకుంటున్నా.. మరోవైపు అంతే స్థాయిలో సంక్షోభం ఇబ్బంది పెడుతోందని అంటున్నారు. ఈ గణాంకాలు గుజరాత్ రాష్ట్రంలో పెరుగుతున్న సంక్షోభానికి ఉదాహరణలు అని చెబుతున్నారు. గుజరాత్ సింహాల సంఖ్య పరిరక్షణ, ఆవాసాల ముప్పుల గురించి ఎన్నో ప్రశ్నలను లేవనెత్తుతున్నాయని అంటున్నారు. సింహాల మరణాల విషయమై ఆందోళనలు కలిగించే విషయాల్ని వెల్లడించిన తర్వాత.. గుజరాత్ ప్రభుత్వం శాసనసభలో చిరుతపులి మరణాలపై ఆందోళనకరమైన గణాంకాలను వెల్లడించింది. 2023లో 225 చిరుతపులుల మరణాలను ప్రభుత్వం నివేదించింది. ఆ మరుసటి ఏడాది 2024లో మరణాల సంఖ్య స్వల్పంగా పెరిగి 231కి చేరుకున్నట్లు తెలిపింది.రాష్ట్రంలోని చిరుతు పులలో 2023లో 154 పెద్ద చిరుతపులులు, 71 పిల్లలు మరణించినట్లు అధికారులు గుర్తించారు. అలాగే.. 2024లో 162 చిరుతపులులు, 69 పిల్లలు చనిపోయినట్లుగా రికార్టులు వెల్లడిస్తున్నాయి. వీటిలో సహజ కారణాల వల్ల 201 పెద్ద చిరుత పులులు, 102 పిల్లలు మరణించినట్లుగా గుర్తించారు. మొత్తం 303 మరణాలు సంభవించాగా.. వాటిలో 115 చిరుత పులులు, 38 చిన్న కూనలు అసహజ రీతుల్లో చనిపోయినట్లుగా తెలిపారు.

# మళ్లీ మట్టిపాత్రలలో వంటకాలు...





హైదరాబాద్:మట్టి పాత్రలు అంటే మన పూర్వీకుల కాలంలో వాడేవాళ్లు. ఇంకా చెప్పాలంటే రెండు తరాల కిందటి వరకు వాటిని బాగానే వినియోగించారు. మంచినీళ్లు తాగే కుండల నుండి వంట పాత్రల వరకూ అన్ని మట్టితో చేసినవే ఉండేవి. వాటిని వాడితేనే ఆరోగ్యం. అందుకే పెద్దలుమట్టి పాత్రలలో చేసే వంటలను ఇష్టంగా తినేవారు. తరువాత రోజుల్లో పరిస్దితులు మారిపోయాయి. కాలక్రమంలో మట్టి పాత్రలు కనుమరుగైయ్యా యి. ఎంతలా అంటే అప్పట్లో ఉండేవి ఇవి అనేలా పరిస్దితులు వచ్చాయి.కానీ నేటి రోజుల్లో సీన్ రివర్స్ అయ్యింది.మనం మట్టి నుండే వచ్చాం.. ఆ మట్టి నుండే మనుగడ నేర్చుకున్నాం.. దాన్ని మరిచినా భేషుగ్గా బ్రతకగలం అనుకున్నాం. కానీ కాలం గిర్రున తిరిగి మళ్లీ మట్టిని మన వంటింటికి చేర్చింది. విద్యుత్ కుక్కర్లు, నాన్‌స్టిక్ ప్యాన్‌లు, స్టెయిన్‌లెస్ స్టీల్ పాత్రలు ..ఇలా ఆర్టిఫిషియల్ రోజులకి గుడ్‌బై చెబుతూ... మట్టి పాత్రల్లో వంట చేసుకొని ఆహా ఏమి రుచి అనే రోజులొచ్చాసాయి. మన తాతల కాలమంతా మట్టి చుట్టే తిరిగింది. పంటల నుంచి వంటల దాకా...అంతా అప్పట్లో మట్టిని నమ్ముకునే జీవనం సాగించారు. అయితే కాలక్రమంలో మనిషి కొత్త 'పాత్ర'ల్లోకి మళ్లాడు. దాదాపుగా మట్టి పాత్రల్లో వంట అనేది మరిచిపోయాడు.కానీ ఇప్పుడు పరిస్థితుల్లో ఊహించని మార్పులొచ్చాయి. కోవిడ్ తరువాత ఆరోగ్యంపై పెరిగిన అవగాహన, సోషల్ మీడియా ప్రభావం పుణ్యమా అని మళ్లీ మట్టికి జీవం వచ్చింది. సహజమైన జీవన విధానం ద్వారా కలిగే లాభాలు అర్థం చేసుకున్న కొందరు మళ్లీ పాత రోజుల్ని గుర్తు చేస్తున్నారు. మట్టి పాత్రలనగానే కుండలు తప్ప మరేం గుర్తుకు రావు. కానీ మారుతున్న ఆలోచనా ధోరణులకు అనుగుణంగా మట్టితో చేసిన అన్ని రకాల వంట పాత్రలు ఇప్పుడు హైదరాబాద్ వంటి హైటెక్ నగరాలలో సైతం దొరుకుతున్నాయి. మట్టితో తయారు చేసిన కుక్కర్లు, కడాయిలు, ప్యాన్‌లు, జగ్గులు, గ్లాసులు, కప్‌లు.. ఇలా ఒకటేమిటి వంటింటి సామాన్లన్నీ ఇప్పుడు ఈజీగా దొరుకుతున్నాయి. ఆన్‌లైన్‌లోనూ ఈ పాత్రల అమ్మకాలు జోరుగా సాగుతుండం కూడా మరో హైలెట్ గా చెప్పవచ్చు.సిటీలో సహజ పద్ధతులంటే ఖర్చుతో కూడిన వ్యవహారమనే ఆలోచన ముందుగా కలుగుతుంది. కానీ మట్టి పాత్రల విషయంలో అలా కాదు. అదుబాటు ధరలలోనే మట్టి పాత్రలు దొరికేస్తున్నాయి. ఈ పాత్రలతో కాలుష్యం ఉత్పన్నం కాదు. మెటల్‌తో పోలిస్తే వీటిలో ఆహారం మెల్లిగా, సమంగా ఉడుకుతుంది. మట్టికి సహజంగా హీలింగ్ ఎనర్జీ ఉంటుంది. మన మూడ్‌ని దానంతట అదే మార్చే గుణం మట్టికి ఉందని మరోవైపు పరిశోధనల్లో తేలింది. మనం డిప్రెస్‌డ్‌గా ఉన్నప్పుడు మట్టికి దగ్గరగా చేసే ఏ పనైనా మూడ్‌ని ఇట్టే మార్చేయటం గమనించొచ్చు. అంతెందుకు ఇప్పుడు ప్రకృతి వైద్య విధానాల్లోనూ మట్టి వినియోగం ప్రాధాన్యత తెలిసిందే. మట్టి పాత్రల్లో వంటే కాదు.. అందులో ఆహారం తినడం, కాఫీ తాగడం కూడా రుచిగా, కొత్తగా ఉంటుంది అంటున్నారు ఈ పాత్రలు అలవాటైన వాళ్లు.ఇప్పుడు మార్కెట్లో నల్ల, టెర్రకోట మట్టి పాత్రలు లభిస్తున్నాయి. వీటిలో క్షార గుణం ఉండటం వల్ల ఆహారానికి కొత్త, ఇంపైన రుచి వస్తుంది. బొమ్మిడాయిల కూర రాత్రి మట్టి పాత్రలో వండి మరుసటి రోజూ తింటే ఆ రుచి అద్భుతంగా ఉంటుందని నాన్ ప్రియులు చెబుతున్నారు. మట్టి పాత్రల్లో పులుసు, పప్పు, మాంసాహారం ఇలా ఏది వండినా రుచి, వాసన రెట్టింపవుతుంది. పైగా నూనె ఎక్కువ వేయాల్సిన అవసరం లేదు. వీటి వాడకంలో కొంత జాగ్రత్త అవసరం. అలాగే ఈ పాత్రలను శుభ్రం చేయడానికి డిటర్జెంట్‌లు వాడకూడదు. నిమ్మకాయ, చింతపండు, వేడి నీళ్లు, కొబ్బరి పీచులతో క్లీన్ చేయాలి. పాత్రలు వేడిగా ఉన్నప్పుడు శుభ్రం చేసినా, ఆదరాబాదరాగా వాడిన పగిలి పోయే ప్రమాదం ఉంది. ఇలా జాగ్రత్తగా వాడితే మట్టిన మంచిన ఆరోగ్యం లేదు.అందుకే నెమ్మదిగా మట్టి పాత్రలకు అలవాటు పడుతున్నారు ప్రజలు. అవగాహనా పెరగడంతో రోజురోజుకూ వీటి వాడకం పెరుగుతోంది.

# చిన్నారులు సోషల్‌మీడియా ఉపయోగించడంపై ఆస్ట్రేలియా నిషేధం

కాన్‌బెర్రా : ఇటీవల సోషల్‌మీడియా వినియోగం విపరీతమైంది. ముఖ్యంగా చిన్నారులు లేచినదగ్గర నుంచి తిరిగి నిద్రపోయే వరకు రకరకాల యాప్స్, వీడియోలలో మునిగితేలుతున్నారు. దీనివల్ల చిన్నారులు సోషల్ మీడియాకు ఎడిక్ట్ అవడంతో పాటు, తీవ్ర అనారోగ్యంపాలవుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రపంచంలోనే మొదటిసారిగా చిన్నారులు సోషల్‌మీడియా ఉపయోగించడాన్ని ఆస్ట్రేలియా ప్రభుత్వం నిషేధించనుంది. ప్రత్యేకించి దీనికోసం ప్రపంచంలోనే మొదటిసారిగా చట్టం కూడా చేయనుంది. తాజాగా గురువారం కమ్యూనికేషన్ మంత్రి మిచెల్ రోలాండ్ ఈ చట్టాన్ని పార్లమెంటులో ప్రవేశపెట్టారు. చిన్నారులు సోషల్‌మీడియా నిషేధంపై వ్యవస్థాగత మార్పులు కూడా చేపట్టారు. ప్రధానంగా చిన్నారులు టిక్, ఫేస్‌బుక్ స్నాప్‌చాట్, రెడ్డిట్, ఎక్స్ వంటి సామాజిక మాధ్యమాల్లో అకౌంట్స్ ఉంటే వారికి 50 మిలియన్ ఆస్ట్రేలియన్ డాలర్లు (అమెరికన్ డాలర్లలో 33) జరిమానా విధిస్తామని రోలాండ్ ఈ సందర్భంగా పార్లమెంట్‌లో చెప్పారు. అలాగే తాను ప్రవేశపెట్టిన ఈ బిల్లు సమాజంలో విలువలను నెలకొల్పేందుకు ప్రయత్నిస్తుందని ఆమె అన్నారు. ఈ బిల్లు వల్ల టీనేజ్ పిల్లలకు, చిన్నారులకు అందించే కంటెంట్ విషయంలో జాగ్రత్తలు తీసుకోవచ్చు. ఒకవేళ ఫిల్టర్ చేయని కంటెంట్ స్ట్రీమ్ అయితే వాటిని కూడా నిరోధించే విస్తృతమైన అవకాశం ఈ బిల్లు ద్వారా లభిస్తుందని రొవాల్డ్ అన్నారు. చాలా మంది యువ ఆస్ట్రేలియన్లకు సోషల్‌మీడియా హానికరం. ప్రధానంగా 14 నుండి 17 సంవత్సరాల వయస్సు గల ఆస్ట్రేలియన్లలో దాదాపు మూడింట రెండు వంతుల మంది మాదకద్రవ్యాల దుర్వినియోగం, ఆత్మహత్యలకు సంబంధించి లేదా.. హింసను ప్రేరేపించే హానికరమైన కంటెంట్‌ను ఆన్‌లైన్‌లో వీక్షించారు. వీటితోపాటుగా అనారోగ్యకరమైన, అసురక్షితమైన ఆహారపు అలవాట్లను ప్రోత్సహించే కంటెంట్‌ను ఎక్కువమంది చూశారు. చిన్నారులను సోషల్‌మీడియాకు దూరంగా ఉంచడం 95 శాతం మంది తల్లిదండ్రులకు సవాల్‌కు మారిందని ప్రభుత్వ పరిశోధనలో తేలింది. యువతను రక్షించడం, తల్లిదండ్రులకు భరోసా ఇవ్వడం కోసం ఈ బిల్లును తేవడం జరిగిందని ఆమె పార్లమెంటులో అన్నారు. అయితే ఈ బిల్లుపై పిల్లల సంక్షేమం, ఇంటర్నెట్ నిపుణులు ఆందోళన వ్యక్తం చేశారు. ఆన్‌లైన్ నెట్‌వర్క్‌లో ఇప్పటికే చిన్నారులు యూజర్లుగా ఉన్నారు. మరి వారినెలా కట్టడి చేస్తారు? అని మిచెల్ రోలాండ్‌ను ప్రశ్నించారు. మెసేజింగ్ సర్వీసెస్, ఆన్‌లైన్ గేమ్స్, హెల్త్, ఎడ్యుకేషన్ వంటి ప్లాట్‌ఫారమ్‌లపై వయసు పరిమితులు ఉండవని మిచెల్ రోలాండ్ బదులిచ్చారు. అయితే వీటివల్ల కూడా ప్రమాదం ఉంటుందని తమకు అంచనా ఉందని ఆమె తెలిపారు.కాగా, బ్రిటిష్ కంపెనీ ఏజ్ చెక్ సర్టిఫికేషన్ స్కీమ్ నేతృత్వంలోని కన్సార్టియం వయస్సును అంచనా వేయడానికి, ధృవీకరించడానికి వివిధ సాంకేతికతలను పరిశీలించడానికి ఒప్పందం కుదుర్చుకున్నట్లు ప్రభుత్వం గతవారం ప్రకటించింది. 16 ఏళ్లలోపు చిన్నారులకు సోషల్‌మీడియాను నిషేధించడం, 18 ఏళ్లలోపు పిల్లలు ఆన్‌లైన్ పోర్నోగ్రఫీని యాక్సెస్ చేయకుండా నిరోధించడానికి మార్గాలను అన్వేషిస్తున్నట్లు ఆస్ట్రేలియా ప్రభుత్వం తాజాగా ఓ ప్రకటనలో పేర్కొన్నది.



Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8341110 143

## దళితుల పట్ల వివక్ష తగదు...

### - ఎండీ.ఆసిఫ్, ఎస్సై రాజగోపాల పేట



నంగునూరు ఏప్రిల్ 30(తెలంగాణ పత్రిక): దళితుల పట్ల వివక్షత వహిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని రాజగోపాల్ పేట ఎస్సై అసీఫ్, నంగునూరు రెవెన్యూ ఇన్స్పెక్టర్ పయ్యావుల లింగం అన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండల పరిధిలోని మగ్దూంపూర్ లో బుధవారం రెవెన్యూ ఆధ్వర్యంలో పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అసీఫ్ ముఖ్య అతిథిగా పాల్గొని గ్రామస్తులకు పలు సూచనలు చేశారు. గ్రామంలో ఎలాంటి గొడవలు జరగకుండా అన్నదమ్ముల వలె కలిసిమెలిసి ఉండాలన్నారు. చిన్న చిన్న తగాదాల వలన ప్రాణాల వరకు తెచ్చుకుంటున్నారని చెప్పారు. ఎలాంటి గొడవలైనా సాధ్యమైనంత వరకు గ్రామంలోనే పెద్దమనుష్యుల సమక్షంలో పరిష్కారం చేసుకోవాలన్నారు. ఎవరైనా వినని యెడల పోలీస్ స్టేషన్ కు వచ్చి పిటిషన్ ఇవ్వాలని ఎస్సై సూచించారు. గిర్దావర్ లింగం మాట్లాడుతూ గ్రామంలో దళితుల పట్ల వివక్ష చూపకూడదని పేర్కొన్నారు. హోటళ్లలో రెండు గ్లాసుల పద్ధతి, దళితులను గుడిలోకి రానివ్వకపోవడం, బడిలో దూరంగా కూర్చోబెట్టడం, దళిత వాడలో మురుగు కాలువలు శుభ్రం చేయకపోవడం లాంటివి చట్టరీత్యా నేరమన్నారు. ఎవరైనా ఈ విషయంలో వ్యతిరేకంగా ప్రవర్తిస్తే తహసీల్దార్ కార్యాలయంలో గాని, పోలీస్ స్టేషన్ లో గాని పిర్యాదు చేయాలని సూచించారు. అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ మల్లేశం, పంచాయతీ కార్యదర్శి కృష్ణవేణి గ్రామస్తులు పాల్గొన్నారు.

## దేవులపల్లి రమేశ్ కు రవీంద్ర భారతి లో సన్మానం...



నంగునూరు ఏప్రిల్ 30(తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రానికి చెందిన కవి, రచయిత దేవులపల్లి రమేశ్ ను మహతి సాహితీ కవి సంగమం ఆధ్వర్యంలో సన్మానించారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో బుధవారం మహతి సాహితీ కవి సంగమం అయిదవ వార్షికోత్సవం నిర్వహించారు. ఈ వార్షికోత్సవంలో ఆంధ్రప్రదేశ్ జానపద కళా అకాడమీ తొలి చైర్మన్ పొట్లూరి హరికృష్ణ, పద్మశ్రీ డాక్టర్ కులకలూరి ఇనాక్, సాధనాల వెంకటస్వామి నాయుడు, మహతీ కవి సంగమం అధ్యక్షుడు డాక్టర్ అడిగొప్పుల సదయ్య చేతుల మీదుగా ఉగాది కవి సమ్మేళనంలో సాహిత్య సేవలు అందించిన దేవులపల్లి రమేశ్ ను సన్మానించారు. ఈ సందర్భంగా దేవులపల్లి రమేశ్ మాట్లాడుతూ తన సేవలను గుర్తించి సత్కారం చేసినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ భాషగా సంస్కృత భాషను ప్రవేశపెట్టాలనే ఇంటర్ బోర్డు ఆలోచన విరమించుకోవాలని కోరారు. దీనివల్ల తెలుగు భాషకు అన్యాయం జరుగుతుందని తెలుగు భాషను కాపాడుకోవాల్సిన అవసరం తెలుగు వారి పై ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కవి పొర్ల వేణుగోపాలరావు, డాక్టర్ వైరాగ్యం, ప్రభాకర్, కవులు ,కళాకారులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత...



నంగునూరు ఏప్రిల్ 30(తెలంగాణ పత్రిక): ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ప్రముఖ యువ పారిశ్రామిక వేత్త వంగ రాజేశ్వర రెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం జేపీ తండా గ్రామంలో శ్రీ దుర్గాదేవి, శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయ మొదటి వార్షికోత్సవం, నవగ్రహ విగ్రహాల యంత్ర ప్రతిష్టాపన మహోత్సవం కన్నుల పండువగా బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ యువ పారిశ్రామికవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ భూక్య బిక్షపతి నాయక్, బీఆర్ఎస్ నాయకులు భూక్యా లక్ష్మణ్, గౌరబోయిన రాజు, మలోత్ రమేశ్, మల్లం రమేశ్, లావుడ్య రవి, మలోతు జానీ, శంకర్, చంద్రభాను, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీటి సమస్య పరిష్కారానికి సింగరేణి కృషి చేయాలి

కమాన్ పూర్ (రామగిరి): సింగరేణికి సంబంధించి లద్నాపూర్ ఆర్ ఆర్ కాలనీలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగిరి మండలంలోని సింగరేణి ఓపెన్ కాస్ట్ మైనింగ్ 2, లద్నాపూర్, రాజాపూర్ గ్రామాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, లద్నాపూర్ గ్రామంలో ఉన్న ఇండ్ల క్రింద ఉన్న 88 ఎకరాల భూమిని సైతం తప్పనిసరిగా సింగరేణి కు అప్పగించాల్సి ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. లద్నాపూర్ గ్రామ ఆర్ ఆర్ కాలనీ వద్ద అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. రోడ్డు మళ్లింపు, నీటి పారుదల శాఖ కాల్వల మళ్ళింపు చేసేందుకు అవసరమైన ప్రతిపాదనలను సంబంధిత శాఖ అధికారులు సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు.

# ఆపరేషన్ ఆపి మావోయిస్టులతో చర్చలు జరపండి...

### - దేవులపల్లి యాదగిరి, టీపీసీసీ కార్యదర్శి



నంగునూరు, ఏప్రిల్ 30(తెలంగాణ పత్రిక):ఆపరేషన్ కగార్ ను నిలిపి కాల్పుల విరమణ ప్రకటించి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి డిమాండ్ చేశారు. మంగళవారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. చర్చలకు సిద్ధమని ఇప్పటికే మావోయిస్టులు ప్రకటించిన నేపథ్యంలో కేంద్రం ముందుకు రావాలన్నారు. మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాల్లోని అన్ని రాజకీయ పార్టీలతో మాట్లాడి ప్రభుత్వం సలహాలు, సూచనలు తీసుకోవాలని కోరారు. కేవలం చర్చల ద్వారా మాత్రమే శాంతిని నెలకొల్పడం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. కాల్పులతో నక్సలైట్లను అంతం చేస్తామన్న కేంద్ర ప్రభుత్వపు విధానం సరికాదన్నారు.మావోయిస్టుల పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న విధానపరమైన నిర్ణయం గుర్తు చేశారు. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం లొంగుబాట్లను ప్రోత్సహించి వారికి జీవనోపాధి కల్పించడానికి కృషి చేయాలని కోరారు. నిర్ణీత కాల పరిమితితో కాల్పుల విరమణ ప్రకటించి శాంతి చర్చలు జరపాలన్నారు. చర్చలకు తాము సిద్ధంగా ఉన్నామని మావోయిస్టులు ప్రతి రోజు లేఖలు విడుదల చేస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం పట్టించుకోక పోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఏడాది జనవరి నుంచి కేంద్ర, రాష్ట్రాల పోలీసులు, పారా మిలటరీ, కమెండో దళాలు ఆపరేషన్ 'కగార్' పేరుతో వందలాది మావోయిస్టులు, అమాయక ఆదివాసీలను చంపారని వాపోయారు. కేంద్ర ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు మనుషుల ప్రాణాలు తీస్తున్నాయి తప్ప దేశానికి ప్రజలకు లాభం ఏమీ లేదన్నారు. ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తప్పెట శంకర్, రంగు అశోక్ గౌడ్, న్యాయవాది కనకయ్య, అనరాజు నాగరాజు, సందెబోయిన తిరుపతి, చల్ల శ్రీనివాస్ రెడ్డి, ఆరెపల్లి సురేశ్, బండారి రాజు, రాకేశ్ రెడ్డిలు పాల్గొన్నారు.

## నంగునూరు మండలంలో 97.82 శాతం ఉత్తీర్ణత...





నంగునూరు, ఏప్రిల్ 30(తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలో పదో తరగతి పరీక్ష ఫలితాల్లో 97.82 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని మండల విద్యాశాఖ అధికారి తగిరెడ్డి దేశి రెడ్డి తెలిపారు. గత మార్చి నెలలో జరిగిన పరీక్షలకు 368 మంది విద్యార్థులు హాజరు కాగా 360మంది ఉత్తీర్ణులయ్యారని చెప్పారు. మండలంలోని మగ్దుంపూర్, అంక్షాపూర్, రాజగోపాలపేట, నర్మెటలోని కేజీబీవీ, అక్కెనపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులు శత శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. నర్మెట ఉన్నత పాఠశాలకు చెందిన పిల్లి శ్రీజ 564 మార్కులు, నంగునూరు ఉన్నత పాఠశాలకు చెందిన జి.లికిత్ రెడ్డి 560 మార్కులు సాధించి మండల స్థాయిలో ప్రథమ ద్వితీయ స్థానాలలో నిలిచారని తెలిపారు. మగ్దుంపూర్ ఉన్నత పాఠశాలలో 19 మందికి 19, అంక్షాపూర్ ఉన్నత పాఠశాలలో 16 మందికి 16, రాజగోపాల పేట ఉన్నత పాఠశాలలో 20 మందికి 20, అక్కెనపల్లి మోడల్ స్కూల్లో 90 మందికి 90, నర్మెట కేజీబీవీలో 40కి 40మంది ఉత్తీర్ణులయ్యారన్నారు. గట్లమల్యాల ఉన్నత పాఠశాలలో ఒక విద్యార్థి అనారోగ్యంతో సాంఘిక శాస్త్ర పరీక్ష రాయకపోవడంతో ఒక విద్యార్థి ఫెయిల్ అయ్యాడని తెలిపారు. ఈ పాఠశాలలో మిగిలిన 24 మందికి 24 మంది తీర్ణులయ్యారని తెలిపారు. బద్దిపడగ ఉన్నత పాఠశాలలో 14 మందికి 12, నంగునూరు ఉన్నత పాఠశాలలో 62 కు 60, పాలమాకుల ఉన్నత పాఠశాలలో 26 కు 25, నర్మెట ఉన్నత పాఠశాలలో 56 కు 54 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని వివరించారు.

## నిజామాబాద్ "నగరం కాంగ్రెస్ అధ్యక్ష "రేసులో రామర్తి గోపి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) ఏప్రిల్ 30: నిజామాబాద్ నగర కాంగ్రెస్ అధ్యక్ష రేసులో రామర్తి గోపి మొదటి వరుసలో ఉన్నారు. జిల్లా సీనియర్ నాయకుల అండదండలు ఆయనకు ఉండడంతో దాదాపుగా రామర్తి గోపి పేరు ఖరారైనట్టు సమాచారం.మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన యువ నేతగా కలిసొచ్చే అంశాలుగా పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తో పాటు మాజీమంత్రి బోధన్ శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి,ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, నిజామాబాద్ రూరల్ శాసనసభ్యులు భూపతిరెడ్డి లు రామర్తి గోపి పేరు సిఫారసు చేసినట్లు పార్టీలో ప్రచారం జరుగుతుంది.యువజన నేతగా రాజకీయ ఆరంగ్రేటం చేసిన రామర్తి గోపి పార్టీలో చురుకైన కార్యకర్తగా అంచలంచెలుగా ఎదిగారు. విస్తృతంగా పార్టీ కార్యక్రమాలతో పాటు అదిస్థానం పిలుపు మేరకు పలు ఆందోళన కార్యక్రమాల్లో పాల్గొన్నారు.గత ప్రభుత్వ హాయంలో ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఆందోళనలో పాల్గొని పోలీసు లారీ దెబ్బలకు గురయ్యారు. అదేవిధంగా యువజన కాంగ్రెస్ లో పట్టున్న నాయకుడిగా నగర కాంగ్రెస్ వైపు యువత మొగ్గు చూపేలా కృషి చేశారు.ఇదిలా ఉండగా పార్టీ సంస్థగత కమిటీల నియమాకం పై హైకమండ్ దృష్టి సారించింది.ఇందులో భాగంగా మంగళవారం డిచ్ పల్లి లో సంస్థగత బలోపేతంపై కసరత్తు ప్రారంభించింది. దీంతోపాటు మే నెలలో పూర్తిస్థాయి కమిటీలను భర్తీ చేసె యోచనలో ఉన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే జిల్లా అధ్యక్షునితో పాటు నగర అధ్యక్షులు ఆయా కమిటీలను ఏర్పాటు చేస్తారన్న సంకేతాలు వెలువడ్డాయి.దీంతో ఆశవాహుల ప్రయత్నాలు ముమ్మరం వెలువడ్డాయి . దీంతో ఆశవాహుల ప్రయత్నాలు ముమ్మరం చేశారు.నిజామాబాద్ జిల్లా అధ్యక్షునితో పాటు నగర అధ్యక్ష ఎంపిక సవాల్ గా మారింది.జిల్లా అధ్యక్ష పదవికి సీనియర్ నాయకులు పోటీపడుతుండగా యువనేతలు నగర అధ్యక్ష పదవి రేసులో నిలిచారు.ఈ పదవికి యువజన కాంగ్రెస్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు రామర్తి గోపి,రాంభూపాల్, బొబ్బిలి రామకృష్ణ,గడుగు రోహిత్,గన్ రాజ్ తదితరులు పోటీ పడుతున్నారు. డిచ్పల్లిలో జరిగిన సమావేశంలో మాజీమంత్రి సుదర్శన్ రెడ్డి తో పాటు,పార్టీ జిల్లా పరిశీలికుడు,ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ లు పార్టీ పదవులపై స్పష్టమైన వైఖరిని వెల్లడించారు.పార్టీలో కష్టపడ్డ వారికే పదవులు దక్కుతాయని వెల్లడించారు. దీంతో యువజన కాంగ్రెస్ లో చురుకుగా వ్యవహరించి, సీనియర్ల మన్ననలు పొందిన రామర్తి గోపి వైపే హైకమాండ్ మొగ్గు చూపుతూన్నట్లు తెలుస్తుంది.సీనియర్లతో పాటు మెజార్టీ కాంగ్రెస్ శ్రేణులు సైతం రామర్తి గోపికి అర్బన్ పగ్గాలు అప్పజెప్పాలని కోరుతున్నారు.

# భూభారతి చట్టం రైతుల పాలిట గొప్ప వరం

## రైతుల భూములకు రక్షణ కవచంలా భూ భారతి:కలెక్టర్ వల్లూరి క్రాంతి



పటాన్చెరు ఏప్రిల్ 30 (తెలంగాణ పత్రిక) జిన్నారం మండల కేంద్రంలోని రైతు వేదికలో భూభారతి అవగాహన కార్యక్రమం నిర్వహించిన అధికారులు దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు విశ్వాసం కల్పించే విధంగా, వారి భూములకు రక్షణ కవచంలా ఉండేలా భూ భారతి చట్టాన్ని తీసుకు వచ్చిందని జిన్నారంమండలంలో ఏర్పాటు చేసిన భూ భారతి చట్టంపై నిర్వహిస్తున్న అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ మరియు ఆర్డీవో ఎమ్మార్వో మాట్లాడుతూ గతంలో ఉన్న ధరణిలో అనేక లోపాలు ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ధరణి స్థానంలో కొత్త చట్టాన్ని తీసుకువచ్చేందుకు మేధావులు, రైతు సంఘాలు, అందరితో చర్చించి గత చట్టంలోని లోపాలను సవరిస్తూ కొత్త చట్టం భూ భారతిని తీసుకు వచ్చిందన్నారు. కొత్త చట్టంలో భూముల రికార్డుల బాధ్యత, భద్రత రెవెన్యూ శాఖ తీసుకుంతుందన్నారు.అలాగే రైతుల భూముల హక్కులను పరిరక్షిస్తుందని తెలిపారు. ప్రతి మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లే భూమి ఉన్న ప్రతి రైతుకి భూధార్ కార్డును ప్రభుత్వ ఇవ్వనుందని, దీని ద్వారా ఏ సర్వే నెంబర్లో ఎంత భూమి ఉందో రైతుకు తెలుస్తుంది అన్నారు. ధరణి రాకముందు భూములన్నింటినీ వీఆర్వో వ్యవస్థ నిర్వహించేదని, ధరణి వచ్చిన తర్వాత వీఆర్వో వ్యవస్థను ప్రభుత్వం తీసివేసిందని, ఇప్పుడు ప్రభుత్వం తిరిగి దానిని పునరుద్ధరించనుందన్నారు. ధరణిలో అప్పీల్ వ్యవస్థ లేదని, భూ భారతిలో కిందిస్థాయిలో ఎమ్మార్వో తప్పు చేస్తే సవరించే అవకాశం ఆర్డిఓకు ఉందని తెలిపారు. భూముల సర్వే కోసం లైసెన్స్ సర్వేయర్లకు శిక్షణ ఇచ్చి నియమించనుందని, దీని ద్వారా రైతుల భూములకు హద్దులు కల్పించే అవకాశం ఉందన్నారు. గతంలో ఉన్న చట్టానికి, ఇప్పటి చట్టానికి పోలికనే లేదని, రైతులకు ఎంతో మేలు కలిగించే భూ భారతి చట్టం నిజంగా రైతుల పాలిట చుట్టమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి ఆర్డీవో జిన్నారం ఎమ్మార్వో ఆత్మ కమిటీ చైర్మన్ కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్ రెడ్డి వడ్డే కృష్ణ రాజు గౌడ్ నర్సింగరావు ప్రతాపరెడ్డి తులసి దాస్ పలువురు నాయకులు రైతులు అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ గోపనపల్లి లో నూతనంగా ఏర్పాటు చేసిన భారత్ పెట్రోల్ బంక్ ఘనంగా ప్రారంభోత్సవ వేడుకలు



రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఏప్రిల్ 30,(తెలంగాణ పత్రిక) పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్, ప్రస్తుత శాసనసభ్యులు హరికపూడి గాంధీ,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రవికుమార్ యాదవ్. వాహన వినియోగదారులకు నాణ్యమైన పెట్రోల్ అందించడం కోసం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ గోపనపల్లి లో నూతనంగా ఏర్పాటు చేసిన భారత్ పెట్రోల్ బంక్ ను యజమానులు, స్థానిక కార్పొరేటర్ వి. గంగాధర్ రెడ్డి,కుటుంబ సభ్యులతో కలిసి పీఏసీ చైర్మన్,శేరిలింగంపల్లి శాసన సభ్యులు మరియు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్, ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు, ప్రజా సేవతో పాటు పదిమంది కి ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు వ్యాపారాన్ని వృద్ధి చేయడం కోసం గంగాధర్ రెడ్డి, చేస్తున్నా సేవలు అభినందనియమని తెలిపారు. ప్రజా సేవలో రాణించినట్లే వ్యాపారం లో కూడా రాణించాలని ఆకాంక్షించారు,ఈ కార్యక్రమం లో బీపీసీఎల్ హైదరాబాద్ చెర్లపల్లి, టెరిటరీ మేనేజర్ గురు రాజ్ సాంచ్, మరియు టెరిటరీ కో ఆర్డినేటర్, కార్తీక్, మియాపూర్ కార్పొరేటర్ ఉప్పల పాటి శ్రీకాంత్, చందానగర్ డివిజన్ అధ్యక్షులు రఘునాధ్ రెడ్డి,పలువురు ప్రముఖులు,సీనియర్ నాయకులు,డివిజన్ నాయకులు, బీజేపీ శ్రేణులు, భక్తులు,గోపనపల్లి గ్రామం వాసులు, మహిళలు, స్థానిక నేతలు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు..

## పదో తరగతి ఫలితాలలో మోడల్ స్కూల్ గొల్లపల్లి విద్యార్థుల ప్రభంజనం




గొల్లపల్లి ఎప్రిల్ 30 (తెలంగాణ పత్రిక) పదో తరగతి ఫలితాలలో మోడల్ స్కూల్ గొల్లపల్లి విద్యార్థులు 100% ఫలితాలు సాధించి, మండల జిల్లా, రాష్ట్రస్థాయిలో వివిధ ర్యాంకులను సొంతం చేసుకున్నారు. 1ఎనగందుల వర్షిని 586, 2 సట్టా అక్షిత 566, 3 జాసియ బేగం 560, 4 అనిశ్విక్ 555, 5 సైన్ల శ్రేష్ఠ 553,రాష్ట్రస్థాయి మార్కులు సాధించారు. మొత్తం 99 మంది విద్యార్థులు పరీక్ష రాయగా, 100% ఉత్తీర్ణతతో పాటు, 46 విద్యార్థులు 500 కంటే ఎక్కువ మార్కులు సాధించి, మోడల్ స్కూల్ క్యాతిని రాష్ట్రస్థాయిలో నిరూపించినారు. ప్రిన్సిపల్ సుంకరి రవి మాట్లాడుతూ, ప్రణాళిక బద్ధమైన పర్యవేక్షణ, అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయ బృందం, ప్రత్యేక తరగతుల నిర్వహణ, సమయానికి అనుకూలంగా విద్యార్థులకు తగిన విధంగా మోటివేషన్ కల్పించడం ద్వారా, 100% ఫలితాలు సాధించడమే కాకుండా రాష్ట్రస్థాయి మార్కు సాధించిన విద్యార్థులకు, తూర్పాటినందించిన వారి తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ఫలితాలు ప్రభుత్వ స్కూళ్లపై తల్లిదండ్రులకు మంచి నమ్మకం కలిగిస్తుందని ఆశ భావం వ్యక్తం చేశారు. అత్యున్నత మార్కులు సాధించిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను పాఠశాల ఆవరణంలో ప్రిన్సిపల్ సుంకరి రవి ఘనంగా సన్మానించారు.

## ఏఐటియుసి పోరాట ఫలితం అంగన్వాడీలకు మే నెల మొత్తం సెలవులు




కొత్తగూడెం టౌన్ ఏప్రిల్ 30 ( తెలంగాణ పత్రిక) రేపటినుండి అంగన్వాడీలు టి హెచ్ ఆర్ ఇచ్చి మే నెల మొత్తం సెలవులు తీసుకోవచ్చు ఈరోజు ఐసీడీఎస్ కమిషనర్ గారితో హైదరాబాద్ లో జరిగిన చర్చల్లో వారు సెలవులు ప్రకటించడం జరిగినది ప్రస్తుతం మండుతున్న వేసవి ఎండ లు లో అంగన్వాడీ కేంద్రాలు కి చిన్నారులు గర్భవతి లు రాలేని పరిస్థితి ని అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేసిన పోరాటాలు నేపథ్యం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఐసీడీఎస్ శాఖ మంత్రి ధనసరి సీతక్క ఐసీడీఎస్ చరిత్ర లో వేసవి శెలవులు టెక్ హోమ్ రేషన్ పద్ధతి లో లబ్దదారులకు ఫీడింగ్ అందించి సెంటర్స్ కు రాకుండా సెలవలు ప్రకటించటం జరిగింది అని తెలియచేసారు,మినీ అంగన్వాడీ సెంటర్ ను మెయిన్ సెంటర్ లుగా ప్రమోట్ చేస్తూ టీచర్ గా పని చేస్తున్న వారికి వేతనం 6750 నుండి 13650 రూపాయలకు పెంచుకు మే నెల నుండి వేతనం అందించనున్నట్లు ఐసిడిఎస్ శాఖ కమిషనర్ క్రాంతి వెస్లీ ఏఐటీయూసీ నాయకులు కి ఈ రోజు జరిగిన కార్మిక సంఘాల జాయింట్ మీటంగ్ లో తెలియ చేశారు అని ప్రసాద్ తెలిపారు, పోరాటాల ద్వారా నే హక్కులు సాధించ వచ్చును అని మరోసారి నిరూపణ జరిగింది అని వేసవి సెలవలు ప్రకటించిన ప్రభుత్వం కి మంత్రి సీతక్క కి అధికారులకు ఏఐటీయూసీ పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఏఐటీయూసీ అంగన్వాడీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గోనె మణి ప్రధాన కార్యదర్శి రెడ్డి అరుణ, భూక్య లలిత, కృతజ్ఞతలు తెల్పినారు.

## యాసంగి సీజన్లో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా నిర్వహించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులకు ఆదేశాలు

నిర్మల్ జిల్లా – ప్రతినిధి ( సాయన్న ) ఏప్రిల్ 30 ( తెలంగాణ పత్రిక ) యాసంగి సీజన్లో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా నిర్వహించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం హైదరాబాదులో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్.చౌహాన్ తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, పౌర సరఫరాల అధికారులతో ఆయన వారి ధాన్యం కొనుగోళ్లపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలో ఈ సంవత్సరం యాసంగి పంట 54 లక్షల 89 వేల ఎకరాల్లో సాగు కాగా, దాదాపు కోటి 37 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి అంచనా వేశామని తెలిపారు. ప్రభుత్వం ద్వారా సుమారు 70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉంటుందని వివరించారు. కొనుగోలు ప్రక్రియపై జిల్లా కలెక్టర్లు ప్రత్యక్ష పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో తేమ, తూకం, శుద్ధీకరణ యంత్రాలు, టార్పాలిన్ షీట్లు, గన్ని బస్తాలు లాంటి వసతులు సమృద్ధిగా ఉండేలా చూడాలని ఆదేశించారు. తరుగు పేరిట అదనంగా ధాన్యం తీసుకోవద్దని స్పష్టం చేశారు. ధాన్యం రవాణా కోసం తగినన్ని లారీలు సిద్ధంగా ఉంచాలని, కూలీల కొరత లేకుండా ముందస్తుగా ఏర్పాట్లు చేయాలన్నారు. గోదాముల పర్యవేక్షణ కూడా నిరంతరంగా కొనసాగించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాలో ఇప్పటికే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని, ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ప్రతి కేంద్రంలో అవసరమైన యంత్రాలు, సామగ్రి అందుబాటులో ఉంచామని వివరించారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ)తో కలిసి పర్యవేక్షణ చేపడతామని, నిర్ణీత సమయంలో ధాన్యం కొనుగోలు పూర్తిచేస్తామని పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, భైంసా ఆర్డీవో కోమల్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ సుధాకర్, వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, ఏ డి మార్కెటింగ్ గజానంద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బసవేశ్వర జయంతి వేడుకలు అధికారికంగా ఘనంగా నిర్వహించిన నిర్మల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం అధికారులు



జిల్లా కలెక్టరేట్‌లో బుధవారం బసవేశ్వర జయంతి వేడుకలు అధికారికంగా ఘనంగా నిర్వహించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, అధికారులు బసవేశ్వర మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, బసవేశ్వర మహారాజ్ నాటి కాలంలోనే సమాజంలో అసమానతలను తొలగించి సమానత్వాన్ని నెలకొల్పేందుకు నిరంతరం కృషి చేశారని అన్నారు. మహిళల హక్కుల కోసం పోరాడిన విప్లవాత్మక నాయకుడుగా ఆయనను కొనియాడారు. ప్రతి ఒక్కరూ బసవేశ్వర ఆలోచనలు, విలువలను అనుసరించాలని ఆయన సూచించారు. జిల్లా బీసీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, సీపీఓ జీవరత్నం, ఎస్సి కార్పొరేషన్ ఈ డి శంకర్, పరిశ్రమల మేనేజర్ నరసింహారెడ్డి, అధికారులు, వీరశైవ లింగాయత్ ప్రతినిధులు, సిబ్బంది, పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్, మంత్రి తుమ్మల

ఏటూరునాగారం(ములుగు)ఏప్రిల్30 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: యాసంగి పంట కొనుగోలు వేగవంతం చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, పౌర సరఫరాల శాఖ కమీషనర్ డి.ఎస్. చౌహాన్ ధాన్యం కొనుగోలుపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించగా ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు తో కలిసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి పాల్గొన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో యాసంగి పంట 2024-25 సంవత్సరంలో 54 లక్షల 89 వేల ఎకరాలలో సాగు జరిగిందని, 137.10 ఎల్.ఎం.టి. ధాన్యం ఉత్పత్తి అవుతుందని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా దాదాపు 70.13 ఎల్.ఎం.టి. ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉంటుందని అన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 2.55 లక్షల రైతుల నుంచి 19.60 ఎల్.ఎం.టి. ధాన్యం కొనుగోలు చేశామని అన్నారు. మే నెలలో కొనుగోలు కేంద్రాలకు అధికంగా ధాన్యం రానున్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అకాల వర్షాలు కారణంగా రైతులు నష్టపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు. రానున్న 15 నుంచి 20 రోజుల పాటు సజావుగా ధాన్యం కొనుగోలు చేయడం ప్రభుత్వ అత్యంత ప్రాధాన్యత అంశమని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఎటువంటి లోటుపాట్లు ఉండటానికి వీలులేదని అన్నారు. రైస్ మిల్లులకు బ్యాంక్ గ్యారెంటీ అడిగామని, ఏ అంశంలో మినహాయింపులు ఇవ్వడం కుదరదని మంత్రి పేర్కొన్నారు. రైస్ మిల్లర్లతో కలెక్టర్, ఉన్నతాధికారులు చర్చించాలని, జిల్లాలలో అవసరమైతే ఇంటర్మీడియట్ గోదాములకు కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 10 లక్షల మెట్రిక్ టన్నుల ఇంటర్మీడియట్ గోదాముల కేటాయింపు జిల్లాల వారీగా అవసరం బట్టి మంజూరు చేయాలని మంత్రి పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులకు సూచించారు. ప్రభుత్వానికి ఆర్థికంగా ఇబ్బంది ఉన్నప్పటికీ రైతులకు సమస్య రాకుండా చూసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలుపై వివిధ రాజకీయ పక్షాలు, పత్రికలు, సామాజిక మాధ్యమాల ద్వారా చేస్తున్న దుష్ప్రచారాన్ని అధికారులు తిప్పి కొట్టాలని, ఎక్కడైనా నిజంగానే ఇబ్బందులు ఉంటే వాటిని సత్వరమే పరిష్కరించాలని మంత్రి సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ, హెచ్ఎంటి, ఆర్ఎన్ఆర్, 1638 రకాల ధాన్యంలో నూకలు అధికంగా వస్తాయనే కారణంతో మిల్లర్లు తిరస్కరిస్తున్నట్లు గమనించడం జరిగిందని అన్నారు. రైస్ మిల్లు వద్ద క్వింటాల్ కు 5 కేజీలు తరుగు తీస్తున్నట్లు రైతులు ఆందోళన చెందుతున్నారని, కొనుగోలు కేంద్రాలలో గన్ని బ్యాగుల కొరత కూడా కొంత ఉందని అన్నారు. రాబోయే యాసంగి సీజన్ లో నూకలు అధికంగా వచ్చే వడ్ల విత్తనాలను పంట వేయకుండా రైతులలో అవగాహన కల్పించాలని మంత్రి అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న పౌరసరఫరాల శాఖ కమీషనర్ డిఎస్ చౌహాన్ మాట్లాడుతూ, జిల్లాలో ఉన్న రైస్ మిల్లర్లు నిబంధనలు ప్రకారంనడుచుకునేలా కలెక్టర్లు పకడ్బందీగా పర్యవేక్షించాలని అన్నారు. ధాన్యం రవాణాకు వాహనాల ఇబ్బందులు




రాకుండా చర్యలు తీసుకోవా లని, రైస్ మిల్లులవద్ద ధాన్యం బస్తాలు అన్ లోడింగ్ ఆలస్యం కాకుండా చూడాలని, హమాలీల కొరత ఉండకుండా జాగ్రత్త పడాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్దకు పెద్ద ఎత్తున ధాన్యం వస్తున్నప్పటికీ వేగవంతంగా కొనుగోలు చేయడంలో కొంత ఆలస్యం జరుగుతుందని, వీటిని సంపూర్ణంగా నివారించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేకంగా మానిటర్ చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లు తాలు, తరుగు పేరు మీద ఎటువంటి కోతలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద గన్ని బ్యాగులు ఉండాలని రైతులకు నేరుగా ఇవ్వవద్దని, మనం కొనుగోలు చేసిన ధాన్యంనింపేందుకు మాత్రమే వినియోగించాలని అన్నారు. ఈ సమావేశంలో డిఎం సివిల్ సప్లయిస్ రా%శీ%పతి, డిసిఓ సర్దార్ సింగ్, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

### పది ఫలితాల్లో సత్తా చాటిన రామన్నగూడెం జెడ్పిఎస్ఎస్ విద్యార్థినిలు.

## మండల ప్రథమ, ద్వితీయ స్థానాల్లో ప్రతిభ.





ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్ 30 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:పది పరీక్ష ఫలితాల్లో సత్తా చాటిన రామన్నగూడెం ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులు, కార్పొరేట్ పాఠశాలాలకు దీటుగా ఉత్తమ ఫలితాలు సాధించి మండల టపర్లు గా నిలిచారు. ఏటూరునాగారం మండలం లో మొత్తం పరీక్ష రాసిన విద్యార్థులు 407,ఉత్తీర్నత సాధించిన వారు 387, ఫెయిల్ అయిన వారు 20, మండల్ టాప్ 1.గార రక్షితలి 571/600, జిపిఏ10/10, మండల్ టాపర్ జెడ్ పి ఎస్ ఎస్ రామన్నగూడెం ,మండల ద్వితీయ 2. ఇర్సవడ్ల. శరణ్య 559/600, రెండవ స్థానం , తృతీయ స్థానంలో 3.రామ. హార్శిత్ 559/600 జెడ్ పి ఎస్ ఎస్, రెండవ స్థానం ఇద్దరు. మండల్ టాపర్ రావడం పట్ల పాఠశాల హెడ్ మాస్టర్స్, మరియు మండల విద్యా శాఖ అధికారి కొయ్యడ. మల్లయ్య హర్షం వ్యక్తం చేసారు. మొత్తం గా మండలం లో 95.08 శాతంగా ఉత్తీర్ణత సాధించారు. మండల టాపర్లను పాఠశాల ఉపాధ్యాయ బృందం గ్రామ ప్రజలు,అధికారులు అభినందించారు.

## జిఎంఎ ఇన్ఫ్రా డెవలపర్ ఆఫీస్ ఘన ప్రారంభం

### మై హోమ్ గ్రూప్ డైరెక్టర్ జూపల్లి వినోద్ రావు -

కోదాడ : ఏప్రిల్ 30(తెలంగాణ పత్రిక ప్రతినిధి)కోదాడ పట్టణ ప్రజలకు కార్పొరేట్ స్థాయిలో కన్స్ట్రక్షన్ చేయడానికి జిఎంఎ డెవలపర్ వారు మీకు నచ్చే డిజైన్లతో కన్స్ట్రక్షన్ చేసి ఇవ్వడానికి అందుబాటులోకి ఉండేందుకు కోదాడ పట్టణంలోని ప్రమీల టవర్స్ లో ఏర్పాటు చేసిన నూతన ఆఫీస్ కార్యాలయాన్ని ప్రారంభించడానికి ముఖ్య అతిథులుగా మై హోమ్ కంపెనీ రామేశ్వరరావు కుమారుడు మై హోమ్ గ్రూప్ డైరెక్టర్ జూపల్లి వినోద్ రావు పాల్గొని ప్రారంభించి మాట్లాడారు కోదాడ పట్టణ ప్రజలకు కార్పొరేట్ స్థాయిలో కన్స్ట్రక్షన్ ను క్వాలిటీ మెటీరియల్ తో దృఢమైన నిర్మాణాలు చేపట్టి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు చిన్న స్థాయి నుండి మొదలుపెట్టి పట్టణ ప్రజల ఆదరాభిమానాలతో అంచె లంచెలుగా ఎదిగి ఒక గొప్ప కార్పొరేట్ సంస్థగా ఎదగాలని బిల్డర్ ఎండి జాకీర్ హుస్సేన్ ల ను కోరారు ప్రజలకు నచ్చే విధంగా అందమైన భవనాలను నిర్మించి సకాలంలో అందించి గొప్ప స్థాయిలో నిలవాలన్నారు. గుడిబండ రోడ్ లో గల మై హోమ్ లో



జిఎంఎ వారు నిర్మించిన బిల్డింగ్ చాలా అద్భుతంగా ఉందని అభినందించారు అదేవిధంగా అందరికీ మంచి భవనాలు నిర్మించి ముందుకు కొనసాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, సంస్థ ఎండి జాకీర్ హుస్సేన్, అల్తాఫ్ హుస్సేన్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కౌశిక్, రాజశేఖర్, అశోక్, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాలలో రాష్ట్రంలో 8వ స్థానంలో నిలిచిన ములుగు జిల్లా. డీఈవో జి పాణిని

ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్30 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: బుధవారం రోజున తెలంగాణ ప్రభుత్వంవిడుదలచేసినటువంటి పదవ తరగతి ఫలితాలలో ములుగు జిల్లా రాష్ట్రంలో 8వ స్థానం సాధించినట్లుగా జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024-25 విద్యా సంవత్సరం మార్చి వార్షిక పరీక్షలలో ములుగు జిల్లా నుండి 3134 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 3060 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 97.64% ఉత్తీర్ణతతో రాష్ట్రంలో 8వ స్థానంలో నిలవడం అభినందనీయం అని వారు అన్నారు. గత సంవత్సరంతో పోల్చుకుంటే ఈ సంవత్సరం ఉత్తీర్ణత శాతం 3.19% అధికం. జిల్లాలో 1608 మంది బాలురు పరీక్షకు హాజరుకాగా 1560 మంది బాలురు ఉత్తీర్ణతతో 97.01శాతం ఉత్తీర్ణత సాధించగా, 1526 మంది బాలికలు పరీక్షకు హాజరుకాగా 1500 మంది బాలికల ఉత్తీర్ణతతో 98.30% ఉత్తీర్ణత సాధించారు. గత విద్యా సంవత్సరం 10వ తరగతి ఫలితాలలో రాష్ట్ర వ్యాప్తంగా 13వ స్థానంలో ఉండగా ఈ విద్యా సంవత్సరం ములుగు జిల్లా ఎనిమిదో స్థానంలో నిలవడం పట్ల జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని హర్షం వ్యక్తం చేస్తూనే, ఉత్తమ ఫలితాల సాధన కోసం కృషి చేసినటువంటి డీసీఈబి కార్యదర్శి, ఏసిజిఈ, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు, మండల విద్యాశాఖ అధికారులు మరియుప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను వారు అభినందించడం జరిగింది. ఉత్తీర్ణత సాధించినటువంటి విద్యార్థులకు జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని తో



పాటుగా డిసిఇబి కార్యదర్శి ఈ సూర్యనారాయణ, ఏసీజీఈ అప్పని జయదేవ్ మరియు సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు అభినందనలు తెలియజేయడం జరిగింది. మరియు ఏసీజీఈ అప్పని జయదేవ్ మాట్లాడుతూ ఫెయిల్ అయినటువంటి విద్యార్థులునిరుత్సాహపడకుండా జూన్ మూడవ తేదీ నుండి సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించబడతాయని దానికి మే 16వ తేదీలోగా ఫీజు చెల్లించాలని విద్యార్థులను మరియుప్రధానోపాధ్యాయులను కోరారు. ఫెయిల్ అయినటువంటి విద్యార్థులు రీ వెరిఫికేషన్ మరియు రీ కౌంటింగ్ కోసం అప్లై చేసినప్పటికీ వాటిపై ఆధారపడకుండా విధిగా సప్లమెంటరీ ఫీజు చెల్లించి పరీక్షలకు సిద్ధం అవ్వాలని అన్నారు.

## పదవ తరగతి పరీక్షా ఫలితాలలో ప్రతిభ చాటిన ప్రెసిడెన్సీ స్కూల్స్ విద్యార్థులు




యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 30:పదవ తరగతి పరీక్షా ఫలితాలలో ప్రెసిడెన్సీ స్కూల్స్ భువనగిరి లో విద్యార్థులువంద శాతము ఫలితాలతో జిల్లాస్థాయిలో ప్రభంజనం సృష్టించింది. జిల్లాలో సెకండ్ ర్యాంక్ తో సరాబు.సాయి నీరజ్ 577/600 పొందారు. 28 విద్యార్థులు 500 మార్కులపైన సాధించి భువనగిరి పట్టణంలో అత్యుత్తమ ఫలితాలను సాధించిన ఏకైక విద్యాసంస్థ ప్రెసిడెన్సీ స్కూల్స్. అలాగే అన్ని సబ్జక్ట్స్ లో 94 , %ూ% 1 గ్రేడ్స్ సాధించి విజయకేతనంఎగురవేసిన విద్యార్థులందరికి ప్రెసిడెన్సీ స్కూల్స్ ఛైర్పర్సన్ తీగల జయలక్ష్మిఅభినందనలు తెలియచేసారు. ఈ సందర్భంగా విద్యార్థులు మరియు తల్లిదండ్రులుమాట్లాడుతూ ప్రెసిడెన్సీ స్కూల్స్ వారి విద్యావిధానం తోనే వారి విజయం సాధ్యమైనదని అందుకు వారు ప్రెసిడెన్సీ స్కూల్స్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియచేసారు.

## పదవ తరగతి ఫలితాల్లో జిల్లా మొదటి ర్యాంకు సాధించిన విజ్ఞాన్ హై స్కూల్

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 30 :భువనగిరి పట్టణంలో విజ్ఞాన్ హై స్కూల్ చైర్మన్ పగిడాల జలంధర్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల 2010లో స్థాపించి నాటినుండి నేటి వరకు క్రమశిక్షణ,విద్య బోధన చేస్తూ, తనదైన శైలిలో జిల్లాలో,రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధిస్తుందని తెలిపారు. బుధవారం రోజున వెలువడిన 10వ తరగతి పరీక్ష ఫలితాలలో ఉమ్మడి నల్లగొండ జిల్లా లో మొదటి స్థానాన్ని సాధించిన విజ్ఞాన్ స్కూల్స్ విద్యార్థి ఏం. అక్షయ 583/600 ప్రభంజనం సృష్టించినది తెలిపారు. పాఠశాలలో మొత్తం 66 మంది విద్యార్థులు లో 550 పైగా మార్పు సాధించిన విద్యార్థులు 7గురు, 500 పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 23, 400 పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 58,మొత్తం విద్యార్థులు 66 అందులో ప్రథమ శ్రేణి లో ఉతీర్ణులైన వారు 64 మంది విద్యార్థులు. ప్రతి సంవత్సరం లాగే ఈ విద్యా సంవత్సరం మంచి ర్యాంకులను సాధించామని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా స్థాయి సాధించిన విద్యార్థులకు విజ్ఞాన్ హై స్కూల్ చైర్మన్ పగిడాల జలంధర్ రెడ్డి,కరస్పాండెంట్ పగిడాల పురేందర్ రెడ్డి, మరియు ప్రిన్సిపల్ అపర్ణ స్వాతి, కలిసి విద్యార్థులకు పూల మొక్క అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.




## మే 22న కరీంనగర్ లో హిందూ ఏక్తా యాత్ర

### భారీ ఎత్తున నిర్వహణకు ఏర్పాట్లు .-వేలాది మంది యాత్రలో పాల్గొంటారని అంచనా

### ఏక్తా యాత్ర గోడ ప్రతిని ఆవిష్కరించిన ఆర్ఎస్ఎస్, వీహెచ్ పీ నేతలు



కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 30: కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా నిర్వహించే హిందూ ఏక్తా యాత్రను ఈసారి కనీవినీ ఎరగని రీతిలో నిర్వహించేందుకు సిద్ధమయ్యారు. అందులో భాగంగా మే 22న కరీంనగర్ లో "హిందూ ఏక్తా యాత్ర" నిర్వహించాలని నిర్ణయించారు. వేలాది మంది భక్తులు హాజరవుతారని అంచనా మేరకు నిర్వాహకులు అందుకు అవసరమైన ఏర్పాట్లు చేసేందుకు సిద్ధమయ్యారు. అందులో భాగంగా బుధవారం కరీంనగర్ లో "హిందూ ఏక్తా యాత్ర" పోస్టర్ ను రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ కరినగర్ విభాగ్ సహా సంఘ చాలకులు డాక్టర్ సి. హెచ్ రమణాచారి, విశ్వహిందూ పరిషత్ కరినగర్ జిల్లా అధ్యక్షులు ఇ. మధుసూదన్ రావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బొడిగే శోబక్క, మాజీ మేయర్లు యాదగిరి సునీల్ రావు, డి. శంకర్, వాసాల రమేష్, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ళపు రమేష్, మాజీ కార్పొరేటర్ వంగల పవన్, పార్లమెంట్ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ రావు, కన్నబోయిన ఓదెలు, కొట్టే మురళీకృష్ణ, కరీంనగర్, జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, , బిజెపి మీడియా కన్వీనర్ కటకం లోకేష్, సొల్లు అజయ్ వర్మ, ఎలక్షన్స్ సెల్ కన్వీనర్ బండ రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ప్రతి ఏటా హిందువుల సంఘటన శక్తిని, స్వాభిమానాన్ని చాటేందుకు సాంప్రదాయంగా, వైభవంగా గత కొన్ని సంవత్సరాలుగా బండి సంజయ్ కరినగర్ లో హిందూ ఏక్తా యాత్రను చేపడుతున్న సంగతి తెలిసిందే. ఈ యాత్రను దిగ్విజయవంతం చేసేందుకు ఈసారి వివిధ కులాల, ప్రజా, అధ్యాత్మిక సంఘాల నాయకులు భాగస్వాములవుతున్నారు.

# కంప్యూటర్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి: జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 30:సమ్మర్ క్యాంపులో భాగంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కంప్యూటర్ రంగంలో ఇస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కలెక్టరేట్ లోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ ప్రాంతీయ శిక్షణ కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సమ్మర్ క్యాంప్ శిక్షణ తరగతులను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్ళలో చదివే విద్యార్థులు వేసవి సెలవుల్లో విభిన్న రంగాల్లో నైపుణ్యం సాధించాలనే ఉద్దేశంతో ఈ శిక్షణ ప్రారంభించినట్లు చెప్పారు. నాలుగు వారాలపాటు జరిగే శిక్షణలో 50 మంది విద్యార్థులకు బేసిక్స్ ఆఫ్ కంప్యూటర్, ఫోటోషాప్ స్కిల్ లో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఉదయం 25 మందికి సాయంత్రం 25 మంది విద్యార్థులకు థియరీతోపాటు ప్రాక్టికల్ ట్రైనింగ్ ఇస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకుని విజయవంతంగా శిక్షణ పూర్తి చేయాలని అన్నారు. నేటి రోజుల్లో కంప్యూటర్ పరిజ్ఞానం ప్రతి ఉద్యోగానికి తప్పనిసరి అని, కంప్యూటర్ శిక్షణ భవిష్యత్తులో రాణించేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఫోటోషాప్ సృజనాత్మక నైపుణ్యమని, డిజైనింగ్ విజువల్ కమ్యూనికేషన్ రంగాలలో విస్తృతంగా ఉపయోగిస్తున్నారని తెలిపారు. ప్రతి విద్యార్థి ప్రతిరోజూ ఒక పేజీ చేతి వ్రాత ప్రాక్టీస్ చేయాలనీ అన్నారు.




# ధాన్యం సేకరణ ప్రభుత్వ పథకాలలో అత్యంత ప్రతిష్టాత్మకమైనది

## -ధాన్యం ఆరబెట్టే యంత్రాలు అందుబాటులో ఉంచాలి-కొనుగోలు కేంద్రాలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలి-వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి ఎన్.ఉత్తంకుమార్ రెడ్డి-రబీధాన్యం కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు లేవు- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి






తెలంగాణ పత్రిక,నల్లగొండ ఏప్రిల్ 30: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నల్లగొండ జిల్లాలో ధాన్యం కొనుగోలు సవ్యంగా సాగుతున్నదని, ఎలాంటి ఇబ్బందులు లేవని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఎన్ ఉత్తంకుమార్ రెడ్డికి తెలిపారు. రబీ ధాన్యం సేకరణ పై బుధవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర పౌరసరఫరాలు ,నీటిపారుదల, ఆహార శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లు, పౌరసరఫరాలు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.నల్గొండ జిల్లాలో ఇప్పటివరకు చేపట్టిన ధాన్యం సేకరణ ,ధాన్యం సేకరణలో ఎదురవుతున్న సమస్యలను అడిగిన సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సమాధానం ఇస్తూ దాన్యం సేకరణలో ఇప్పటి వరకు నల్గొండ జిల్లాలో ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాలేదని తెలిపారు. జిల్లాలోని రైస్ మిల్లర్లు ధాన్యాన్ని వెంటనే అన్ రోడ్ చేసుకునే విధంగా ప్రతి మిల్లుకు రెండు వందల శాతం కేటాయింపులు చేయడం జరిగిందని వివరించారు.అయితే మిల్లుల సామర్థ్యం మేరకు ధాన్యాన్ని అన్లోడ్ చేసుకుంటున్నప్పటికీ, వ్యవసాయ మార్కెట్ గోదాములలో ధాన్యం ఉంచేందుకు అవకాశం ఇస్తే బాగుంటుందని, అందువల్ల దేవరకొండ సమీపంలో ఉన్న మూడు వ్యవసాయ మార్కెట్ గోదాములలో ధాన్యం ఉంచేందుకు అనుమతి ఇవ్వాలని ఆమె కోరారు. ఈ సీజన్లో రాబోయే రోజుల్లో రబీ ధాన్యం కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేకరించేందుకు చర్యలు తీసుకుంటామని ఆమె వెల్లడించారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ రబీ ధాన్యం సేకరణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న, ప్రతిష్టాత్మక పథకాలలో ఒకటని తెలిపారు. రానున్న 15, 20 రోజులు జిల్లా కలెక్టర్లు ,పౌరసరఫరాల, సంబంధిత శాఖల అధికారులందరూ ధాన్యం సేకరణకు అత్యంత ప్రాముఖ్యతనిచ్చి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం సేకరణను పూర్తి చేయాలని ఆదేశించారు. అన్ని స్థాయిలోనే ప్రభుత్వ అధికారులు, సిబ్బంది 15 రోజులు కష్టపడి పని చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దాన్యం కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ప్రతి రైతు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొందేందుకు పూర్తి చర్యలు తీసుకోవాలని, అలాగే ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఏ రైతు ఇబ్బందులు పడకుండా చర్యలు చేపట్టాలని ,అకాల వర్షాలను దృష్టిలో ఉంచుకుని దాన్యం తడవకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అన్నారు.వీలైతే మధ్యంతర గోదాములలో సైతం దాన్యాన్ని ఉంచేందుకు చర్యలు చేపట్టాలన్నారు. దాన్యం సేకరణ పై వివిధ వార్తా పత్రికలలో వచ్చే వ్యతిరేక వార్తలకు తక్షణమే వివరణలు ఇవ్వాలని ఆదేశించారు. ప్రతి జిల్లాలో కనీసం రెండు ధాన్యం ఆరబెట్టే యంత్రాలు కొనుగోలు చేయాలని ఆదేశించారు. వర్షం వచ్చేందుకు అవకాశం ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలనుండి ధాన్యాన్ని మిల్లులకు తరలించడాన్ని వేగవంతం చేయాలని ఆయన పునరుద్ఘాటించారు. ధాన్యం సేకరణకు సంబంధించి ఏవైనా సమస్యలు వస్తే తక్షణమే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన ఆదేశించారు. ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే టాబ్ ఎంట్రీ చేస్తే వెంటనే మద్దతు ధర ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. సూర్యాపేట నుండి నల్గొండ జిల్లాకు సన్న ధాన్యం వచ్చే అవకాశం ఉన్నందున ఈ విషయంపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ను ఆయన ఆదేశించారు.ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకుని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తాగునీరు, ఓ ఆర్ ఎస్ పాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు.ఇన్చార్జి రెవెన్యూ ఆదనపు కలెక్టర్ నారాయణ అమిత్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హరీష్ ,జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా సహకార అధికారి ఫత్యా నాయక్ ,మార్కెటింగ్ శాఖ ఏడి ఛాయాదేవి, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

# ఏఐసిసి ఆదేశానుసారం. పిసిసి పిలుపుమేరకు ముఖ్య కార్యకర్తలు సమావేశం నిర్వహించిన

## అడవి శాఖ కార్పొరేషన్ చైర్మన్. పోదాం వీరయ్య.

కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 30 (తెలంగాణ పత్రిక)) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల కేంద్రంలోని. వజ్ర ఫంక్షన్ హాల్ లో. ముఖ్య కార్యకర్తల సమావేశం పాల్గొని మాట్లాడుతూ. పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి కార్యకర్తలు గుర్తుపెట్టుకునే వాళ్ళకి. అది న్యాయం జరిగే విధంగా చర్య తీసుకుంటామని. రానున్న రోజుల్లో. కష్టపడ్డా కార్యకర్తకి మండల స్థాయిలో గుర్తుకు వచ్చే విధంగా కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకుంటుందని ఆ నిర్ణయానికి కార్యకర్తలు కట్టుబడి ఉండాలని. కార్యకర్తల మనోభావాలు దెబ్బకుండా దెబ్బతీయకుండా. కార్యకర్తలకు సంస్థాన సంస్థ స్థానం కల్పించాలని. మండల స్థాయిలో కార్యకర్తలకు పదవులు ఇవ్వాలని. ఈరోజు సమావేశంలో. కార్యకర్తల ఆవేదనలు వెల్లబుచుకుంటూ. కార్యకర్తలు న్యాయం చేయాలని. డిసిసి అధ్యక్షులు పొదెం వీరయ్య సమక్షంలో. పలువురు నేతలు మాట్లాడుతూ. రానున్న రోజుల్లో కార్యకర్తలకు పెద్దపీట వేస్తారని. ఏ ఒక్క కార్యకర్త కూడా ఆవేదన చెందుతుందని. రేవంత్ రెడ్డి నాయకత్వంలో. అందరికి న్యాయం జరిగింద. ఏ ఒక కార్యకర్త కూడా ఆవేదన చెందిందని వారు అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో. అడవి కార్పొరేషన్ చైర్మన్. మరియు డిసిసి అధ్యక్షులు. పోదాం వీరయ్య. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఎడవల్లి కృష్ణ. జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ చింతల రవి. నాగ సీతారాములు. చింతలపూడి శేఖర్. దళి సింగ్ నాయక్. పసుపులేటి వీరబాబు. ఏనుగుల అర్జున్ రావు. శ్రీ రంగి శ్రీనివాస్. లక్ష్మీదేవి పెల్లి మండల ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కొప్పుల రమేష్ మహారాజ్. తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రీయ బసవ దళ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన పూజా కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా సిద్దం ఉజ్వల్ రెడ్డి మాజీ టిజిఐడిసి చైర్మన్ మహ్మద్ తన్వీర్

జహీరాబాద్ టౌన్ ఏప్రిల్ 29 ( తెలంగాణ పత్రిక) రాష్ట్రీయ బసవ దళ్ వారి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శంకర్ పటేల్ గారి ఆహ్వానం మేరకు మంగళవారం పట్టణం లోని బసవ మంటపం లో జరిగిన పూజ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా సిద్దం ఉజ్వల్ రెడ్డి మాజీ టిజిఐడిసి చైర్మన్ మహ్మద్ తన్వీర్ ఈ సందర్భంగా డా సిద్దం ఉజ్వల్ రెడ్డి మాట్లాడుతూ అందరికీ ముందుగా బసవ జయంతి శుభాకాంక్షలు తెలిపారు ప్రేమతత్వం సమానత్వం సౌభ్రాతృత్వాన్ని విశ్వమానవాళికి ప్రబోధించిన మహాత్మ శ్రీ బసవేశ్వరుడి చూపిన మార్గంలో నడవాలన్నారు బసవేశ్వరుడి జయంతి సందర్భంగా రక్త దాన కార్యక్రమాలు చేయడం ఒక పుణ్య కార్యం అని బసవ జయంతి పురస్కరించుకొని రాష్ట్రీయ బసవ దళ్ వారు ప్రతి సంవత్సరం రక్త దాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం అని అన్నారు ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు పి నర్సింహారెడ్డి యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు పి నాగిరెడ్డి మాజీ కౌన్సిలర్ రాజశేఖర్ సీనియర్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి,అశ్విన్ పాటిల్ రంగా అరుణ్ కుమార్ కుతుబోద్దీన్ తాజోద్దీన్ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి హర్షవర్ధన్ రెడ్డి నర్సింహ యాదవ్ బి జి సందీప్ మరియు రాష్ట్రీయ బసవ దళ్ తెలంగాణ అధ్యక్షులు శంకర్ పటేల్ రాష్ట్రీయ బసవ దళ్ డాక్టర్ శర్నప్ప వైద్యులు డాక్టర్ రాజ్ కుమార్ డాక్టర్ సచిన్ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# బసవేశ్వరుడిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి: జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



కొత్తగూడెం టౌన్ ఏప్రిల్ 30 ( తెలంగాణ పత్రిక) బసవేశ్వరుడిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. బుధవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విశ్వ గురు మహాత్మ శ్రీ బసవేశ్వర 892 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ముఖ్యఅతిథిగా పాల్గొని శ్రీ బసవేశ్వర చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మూఢనమ్మకాలు బలంగా ఉన్న పూర్వపు రోజుల్లో తన బోధనల ద్వారా ప్రజలను మూఢాచారాల నుండి కాపాడారని అన్నారు. సమాజంలో కుల, వర్ణ లింగ వివక్షతకు వ్యతిరేకంగా పోరాడాలని గుర్తు చేశారు అని చెప్పారు. సమానత్వాన్ని బోధించిన అభ్యుదయ వాది మహాత్మ శ్రీ బసవేశ్వర అని కొనియాడారు. 12వ శతాబ్దపు భారతీయ రాజనీతిజ్ఞుడు, తత్వవేత్త, కవి మరియు శివ-కేంద్రీకృత భక్తి ఉద్యమంలో సామాజిక కార్యకర్త అయినా బసవేశ్వరుడు తన కవిత్వం ద్వారా సామాజిక అవగాహన వ్యాప్తి చేశారు, దీనిని వచనాలు అని పిలుస్తారు అని తెలిపారు. మహాత్మ శ్రీ బసవేశ్వర జయంతిని ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించడం హర్షణీయమని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, బీసీ వెల్ఫేర్ అధికారి బి. ఇందిరా, జిల్లా వ్యవసాయ అధికారి బాబూరావు, తూనికల కొలతల అధికారి మనోహర్, ఉపాధి కల్పనా అధికారి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# స్మశాన వాటిక కు వెళ్లేదారిని కబ్జా చేసినవారి నుండి కాపాడండి

## సామాజిక కార్యకర్త చిలువేరు శ్రీకాంత్.

హుజూరాబాద్ ఏప్రిల్ 30 (తెలంగాణ పత్రిక) స్మశాన వాటికకు వెళ్లే దారిని కబ్జాదారుల నుండి కాపాడండి అంటూ కోరుతూ జమ్మికుంట మండల తహసిల్దార్ కార్యాలయం ముందు ఆమరణ నిరాహార దీక్షకు దిగిన సామాజిక కార్యకర్త సిలువేరు శ్రీకాంత్, వివరాల్లోకి వెళ్తే జమ్మికుంట పట్టణంలోని మోత్కులగూడెం గ్రామంలో ఉన్నటువంటి స్మశాన వాటిక సర్వేనెంబర్ 793/ఏ. ఏ/2, 793/బి గల భూమి నుండి స్మశాన వాటికకు వెళ్లే రహదారిని ఆక్రమించి ఎం.పిఆర్ గార్డెన్ యజమాని నిర్మాణం చేపట్టి స్మశాన వాటికకు వెళ్లకుండా ప్రహరీ గోడను నిర్మించారు. ఈ విషయమై యజమాని పైన పలుమార్లు ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన గాని ఎవరు కూడా స్పందించకపోవడంతో బుధవారం రోజున ఆమరణ దీక్షకు కూర్చున్నట్లు చిలువేరు శ్రీకాంత్ పాత్రికేయులకు తెలిపారు. ప్రభుత్వ భూమిని కాపాడి స్మశాన వాటికకు ప్రజలు వెళ్లే విధంగా ప్రభుత్వ ఉన్నత అధికారులు చర్యలు తీసుకునే వరకు అమరణ నిరాహార దీక్ష ను విరమించేది లేదని శ్రీకాంత్ తెలిపారు.పై విషయమై ఎం పి ఆర్ గార్డెన్ యజమాని ప్రకాష్ రెడ్డి ని వివరణ కోరగా నేను ఎలాంటి ప్రభుత్వ భూమిని ఆక్రమించలేదని నాపై కావాలని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారే తప్ప అందులో ఎలాంటి వాస్తవం లేదని ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగానే ప్రభుత్వ అధికారుల సూచన మేరకే ఎం.పి.ఆర్ గార్డెన్ నిర్మాణం చేపట్టానని అందులో స్మశాన వాటిక కి సంబంధించిన ఒక ఇంచు భూమి కూడా కలవలేదని తెలిపారు. ఏది ఏమైనా నేను న్యాయస్థానంలో తేల్చుకుంటానని కొంతమంది నాపై కావాలని తప్పుడు ప్రచారం చేస్తూ, అధికారులను, ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ప్రకాష్ రెడ్డి విలేఖరులకు వివరణ ఇచ్చారు.




# ప్రొటో కాల్ పాటించని అధికారులను సస్పెండ్ చేయాలి

## మా ఆదివాసి ఎమ్మెల్యేకి ఇంత అవమానం జరగటానికి కారణం ఎవరు...?

## ఎమ్మెల్యే నీడాగా వ్యవహరిస్తూ అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నది ఎవరు ?

దమ్ముపేట ఏప్రిల్ 30 (తెలంగాణ పత్రిక):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం యంగ్ అండ్ డైనమిక్ ఆదివాసి ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కు దమ్ముపేట మండలం పూసుకుంట/కట్కూరు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు పర్యటన భాగంగా మంగళవారం రోజు ఘోర అవమానం జరగటంపై ఆదివాసి సంఘాలు ఉలిక్కిపడ్డాయి ఈ విషయంపై స్పందించిన ఆదివాసి సంఘాలు స్థానిక ఎమ్మెల్యే ఉన్నాడు అనుకున్నారా...? లేదనుకున్నారా...? అంటూ ఘాటు విమర్శలు కురిపించినప్పటికీ అధికారులకు మాత్రం చలనం లేకుండా పోయింది మంత్రి తుమ్మల నాగేశ్వరావు అయినా పిలిచారా లేకుండా వారంతట వారే వచ్చారా అంటూ కొందరు చెవులు కొరుకుంటున్నారు సమర్ధించటంపై కూడా పలు విమర్శలు సమర్థవంతంగా లేవటూ పలువురు నిపుణులు చర్చించుకుంటున్నారు దమ్ముపేట మండలం పూసుకుంట మరియు కటుకూరు గ్రామాలను అభివృద్ధి చేయాలనే ఏకైక లక్ష్యంతో గతంలో తమిళ్ సై కొంతవరకు అభివృద్ధి చేసినప్పటికీ ప్రధాన రహదారి చాలా దూరం ఉండటం పట్ల (సుమారుగా 20 కిలోమీటర్లు) అభివృద్ధికి నోచుకోలేకపోయింది గిరిజన అభివృద్ధి సంస్థ కొంత మేరకు పలు సంస్థల నుంచి వాహనాలు గాని ఇతర ఇతర లోన్లు ఇప్పించడం వంటివి ఉచ్చరించినప్పటికీ అటవీ ప్రాంతంలో వైశ్యాల్యం లేకుండా పోవాల్సి వచ్చింది ఇదే విషయంపై కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి అభివృద్ధి చేసి తీరాలన్న లక్ష్యంతో ముందుకు వచ్చినప్పటికీ స్థానిక సహచరుడికి తెలియపరచకుండా వచ్చి ఒక ప్రోగ్రాం బదులు వేరువేరు ప్రోగ్రామలు కావాలని తప్పుదోవ పట్టించడంపై అనుమానాలు వర్షం కురుస్తుంది కనీస మర్యాద కూడా ఇవ్వనీ స్థానిక ఎమ్మెల్యేకు ఇంతటి ఘాతుకానికి పాల్పడుతున్నది ఎందుకు...? ఎవరి స్వలాభం కోసం....? నిజంగా అధికారులే మరిచారా...? లేక ఎవరైనా తప్పుదారి పట్టిస్తున్నారా...? ఇలాంటివి మరెన్నో ప్రశ్నలు ఆదివాసి సంఘాల నుంచి బయటికి వస్తున్నాయి ఈ విషయంపై స్పందించి జిల్లా కలెక్టర్ మరియు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్పందించి సమయపాలన సమయస్ఫూర్తిని పాటించని అధికారులపై చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆదివాసి అన్ని సంఘాల తరఫునుంచి తీవ్రవ ఉద్యమం చేస్తామని ఆదివాసి సంఘం నాయకులు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో కారం శ్రీరాములు, వాసం వెంకటేశ్వరావు, సోయం రామ్మూర్తి, కారం బొజ్జి, వాసం పోలయ్య, తాళ్ల దుర్గయ్య, సున్నం నాగేంద్రరావు, వాడే వీరస్వామి, సోయం వీరభద్రం, బందారు సూర్యనారాయణ, కట్టం స్వామి, వంక బాబురావు, స్వయం ముత్యాలు, తాటి శ్రీను, తాటి వెంకటేశ్వర్లు, జక్కం శ్రీను, గద్దం వెంకటేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.



# హైదరాబాద్ లో ఐవైసి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మీటింగ్

## పాల్గొన్న భద్రాద్రి జిల్లా ఐవైసి జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ బృందం




కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 30 (తెలంగాణ పత్రికకొత్తగూడెం ( ) రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి ఆధ్వర్యంలో ఎల్బీనగర్ ఎస్విఎల్ ఫంక్షన్ హాల్లో జరిగిన రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్, యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు ఉదయ్ భాను చిబ్, యూత్ కాంగ్రెస్ ఇన్చార్జి కృష్ణ అల్లారు హాజరై మాట్లాడారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటులో యూత్ కాంగ్రెస్ కృషి మరువలేనిదని, రానున్న రోజుల్లో దేశ భవిష్యత్ యువతదేనని పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు, జీహెచ్ఎంసీ ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ పటిష్ఠంగా పనిచేయాలని సూచించారు. కష్టపడి పనిచేసే వారికి పదవులు తప్పకుండా వస్తాయని తెలిపారు. యూత్ కాంగ్రెస్ భవిష్యత్ కార్యచరణ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు అనిల్కుమార్ యాదవ్, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనా రెడ్డి, టీపీసీసీ ప్రతినిధి జక్కిడి ప్రభాకర్ రెడ్డి, జిల్లా జనరల్ సెక్రటరీలు మిత్ర, గులాం మతీన్ కసన బోయిన రామ్మూర్తి(రాము), కుంచం వెంకటేష్, కొత్తగూడెం నియోజకవర్గ అధ్యక్షులు పాల సత్యనారాయణ రెడ్డి, కొత్తగూడెం టౌన్ ప్రెసిడెంట్ జయసూర్య, లక్ష్మీదేవిపల్లి మండల ప్రెసిడెంట్ ఈశ్వర్, చుంచుపల్లి మండల ప్రెసిడెంట్ అంతడుపుల శివకుమార్, భద్రాచలం నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ గాడి విజయ్, భద్రాచలం మండల ప్రెసిడెంట్ వెంకట్ నాయుడు, సెక్రెటరీ భాను, ఇల్లందు నియోజక వర్గ వైస్ ప్రెసిడెంట్ ఈశం లక్ష్మణ్, హానిష్ గౌడ్, అజయ్, నాగేంద్ర, కృష్ణ ప్రసాద్, ఆనంద్, కార్తీక్ లు పాల్గొన్నారు.

## ఎంపీ నిధులతో మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం



తెలంగాణ పత్రిక ఏప్రిల్ 30 ఇల్లంతకుంట::ఎంపీ బండి సంజయ్హా కుమార్ సహకారంతో ఇల్లంతకుంటహా మండలం వంతడుపుల గ్రామంలో బుధవారం మినరల్ వాటర్ ప్లాంట్ నుహా బిజెపి నాయకులుహాసామ బాల్ రెడ్డి , చిమ్మన గొట్టు శ్రీనివాస్ లు ప్రారంబించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపీ బండి సంజయ్ సహకారంతో గ్రామంలోహాతాగు నీటి కొరత లేకుండా చేయడం ఎంతో గొప్ప విషయమని అన్నారు.హామంచినీటి సౌకర్యం కల్పించిన బండి సంజయ్ కి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు బూమల్ల అనిల్ కుమార్, కొత్త శ్రీనివాస్ రెడ్డి,కాట్నపల్లి రవి, మిట్టపల్లి మధు,పండు నరేష్,సామ సంతోష్, గుంటి మహేష్ , కొమ్ములహా భూపతిరెడ్డి, దుర్మట్ల కనకయ్య, సింగిరెడ్డి చంద్రారెడ్డి, సింగిరెడ్డి మధుసూదన్ రెడ్డి, ఉప్పరపల్లి లక్ష్మణ్, పిన్నికాశి అనిల్ ,గుంటి మహేష్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

## లోతట్టు,స్లమ్ ఏరియాల్లో పర్యటించిన నుడా చైర్మన్ కేశవేణు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) ఏప్రిల్ 30: బుధవారం నగరంలోని స్లమ్ ఏరియాల్లోనుడా చైర్మన్ కేశవేణు పర్యటించారు. ఈ స%శీ%దర్భంగా వర్షాకాలంలో నీరు నిలిచిపోవడం తీవ్రమైన సమస్యగా మారే అనేక లోతట్టు ప్రాంతాలను పరిశీలించారు. ఇది చాలా మంది నివాసితుల జీవితాలను ప్రభావితం చేస్తుందని, ఈ సమస్యలను పరిష్కరించడానికి, ఈ ప్రాంతాలలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి రూ. 100 కోట్ల అంచనా బడ్జెట్ ప్రతిపాదించబడిందని అన్నారు. ఈ వర్షాకాలంలో వీలైనన్ని ఎక్కువ పనులను పూర్తి చేయాలని, మిగిలిన లేదా పెండింగ్ పనులు వచ్చే వర్షాకాలం నాటికి పూర్తిగా పూర్తయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట మున్సిపల్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మురళీ మనోహర్ రెడ్డి, ఏఈ వాజిద్ ఖాన్, రషీద్ ఖాన్ లు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే మాణిక్ రావు



జహీరాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 30( తెలంగాణ పత్రిక)జహీరాబాద్ నియోజకవర్గం న్యాల్కల్ మండలం ముంగి ఎక్స్ రోడ్డు ఎస్ఎల్ఆర్ గార్డెన్స్ లో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన గౌరవ శాసనసభ్యులు కోనింటి మాణిక్ రావు డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ న్యాల్కల్ మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ ఝురసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం యువ నాయకులు మిథున్ రాజ్ ప్రవీణ్ పాటిల్ శివప్ప దీపక్ తదితరులు

## భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు కూనంనేని

కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 30 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పెల్లి మండల కేంద్రంలోని లోతువాగు గ్రామపంచాయతీలో పాల్గొని మాట్లాడుతూ. అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలైన సర్వేనెంబర్ -17, అంబసత్రం, దేవాదాయ, పొడు, సింగరేణి, అస్సైండ్, వైల్డ్ ఫారెస్ట్, సిలింగ్, దొరవారి తదితర భూమి సమస్యలకు పరిష్కారం భూ భారతి చట్టం ద్వారా చూపి రైతాంగానికి మేలు చేసి తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి వర్యులు గౌ,, శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డిగారి ఆశయాలను, అంచనాలను సాధించాలని కొత్తగూడెం శాసనసభ్యులు గౌ,, శ్రీ కునంనేని.సాంబశివరావు గారిని మరియు గౌ,,భద్రాద్రి జిల్లా కలెక్టరు శ్రీ జితేశ్ వి పాటిల్ గారిని అభ్యర్థించిన కొత్తగూడెం పిఎసిఎస్. ఉపాధ్యక్షులు కూచిపూడి. జగన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయకులు పుణెం.శ్రీనివాస్,మైనార్టీ జిల్లా కార్యదర్శి ఎండీ,గౌస్ పాషా, అంతడపుల.కృష్ణ తదితరులు.



# యాసంగి పంట కొనుగోలు వేగవంతం చేయాలి

**- అత్యవసర పరిస్థితుల్లో ఇంటర్మీడియట్ గోదాములకు ధాన్యం తరలించాలి-ధాన్యం కొనుగోలు పై జిల్లా కలెక్టర్ లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలి-తాళ్ళు,తరుగు పేరిట ఎటువంటి కోతలు పెట్టవద్దు- ప్రభుత్వ పరిధిలో అత్యధికంగా రైస్ మిల్లులు మిల్లింగ్ చేసేలా చర్యలు-ధాన్యం కొనుగోలు పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్**



ఎల్లారెడ్డిపేట ,ఏప్రిల్ 30,(తెలంగాణ పత్రిక):యాసంగి పంట కొనుగోలు వేగవంతం చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.బుధవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, ,పౌరసరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహాన్ లతో కలిసి ధాన్యం కొనుగోలు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, ఎల్లారెడ్డిపేట తహసిల్దార్ కార్యాలయం నుంచి పాల్గొన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో యాసంగి పంట 2024-25 సంవత్సరంలో 54 లక్షల 89 వేల ఎకరాలలో సాగు జరిగిందని, కోటి 37 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుందని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా దాదాపు 70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉంటుందని అన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 2.55 లక్షల రైతుల నుంచి 19 లక్షల 60 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, వీరికి 2 వేల 289 కోట్లు మద్దతు ధర కింద చెల్లించామని, యాసంగి పంట కింద ఇప్పటి వరకు కొనుగోలు చేసిన 8 .8 లక్షల మెట్రిక్ టన్నుల సన్న రకం ధాన్యానికి బోనస్ చెల్లించడం జరుగుతుందని అన్నారు. మే నెలలో కొనుగోలు కేంద్రాలకు అధికంగా ధాన్యం రానున్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అకాల వర్షాలు కారణంగా రైతులు నష్టపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు. రానున్న 15 నుంచి 20 రోజుల పాటు సజావుగా ధాన్యం కొనుగోలు చేయడం ప్రభుత్వ అత్యంత ప్రాధాన్యత అంశమని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఎటువంటి లోటుపాట్లు ఉండటానికి వీలులేదని అన్నారు. ధాన్యం కొనుగోలు అంశంలో రైతులు ధర్నా చేయాల్సిన పరిస్థితి ఎక్కడ రావద్దని మంత్రి అధికారులను ఆదేశించారు. రైస్ మిల్లులకు కేటాయించే ధాన్యం విలువలో 35% మాత్రమే మనం బ్యాంక్ గ్యారెంటీ అడిగామని, ఏ అంశంలో మినహాయింపులు ఇవ్వడం కుదరదని మంత్రి పేర్కొన్నారు. రైస్ మిల్లర్లతో కలెక్టర్, ఉన్నతాధికారులు చర్చించాలని, జిల్లాలలో అవసరమైతే ఇంటర్మీడియట్ గోదాములకు కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించాలని అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా 10 లక్షల మెట్రిక్ టన్నుల ఇంటర్మీడియట్ గోదాముల కేటాయింపు జిల్లాల వారీగా అవసరం బట్టి మంజూరు చేయాలని మంత్రి పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులకు సూచించారు. ప్రభుత్వానికి ఆర్థికంగా ఇబ్బంది ఉన్నప్పటికీ రైతులకు సమస్య రాకుండా చూసుకోవాలని అన్నారు. రైతుల దగ్గర నుంచి మద్దతు ధర పై ధాన్యం కొనుగోలు చేయడం ప్రాధాన్యతగా అత్యవసర పరిస్థితుల్లో డిఫాల్ట్ రైస్ మిల్లర్లకు దానం కేటాయింపు చేయడానికి అనుమతులు కూడా కలెక్టర్లకు జారీ చేస్తున్నామని తెలిపారు. హార్వెస్టర్ల తో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి పంట కూతల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించాలని అన్నారు.ధాన్యం కొనుగోలుపై వివిధ రాజకీయ పక్షాలు పత్రికలు, సామాజిక మాధ్యమాల ద్వారా చేస్తున్న దుష్ప్రచారాన్ని అధికారులు తిప్పి కొట్టాలని, ఎక్కడైనా నిజంగానే ఇబ్బందులు ఉంటే వాటిని సత్వరమే పరిష్కరించాలని మంత్రి సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న పౌరసరఫరాల శాఖ కమిషనర్ డిఎస్ చౌహన్ మాట్లాడుతూ, జిల్లాలో ఉన్న రైస్ మిల్లర్లు నిబంధనలు ప్రకారం నడుచుకునేలా కలెక్టర్ అదనపు కలెక్టర్లు పకడ్బందీగా పర్యవేక్షించాలని, అత్యధికంగా రైస్ మిల్లులు ప్రభుత్వ పరిధిలోనే ధాన్యం ప్రాధాన్యతతో బిల్డింగ్ చేసేలా చూడాలని అన్నారు.ధాన్యం రవాణాకు వాహనాల ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని, రైస్ మిల్లుల వద్ద ధాన్యం బస్తాల అన్



లోడింగ్ ఆలస్యం కాకుండా చూడాలని, హమాలీల కొరత ఉండకుండా జాగ్రత్త పడాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్దకు పెద్ద ఎత్తున ధాన్యం వస్తున్నప్పటికీ వేగవంతంగా కొనుగోలు చేయడంలో కొంత ఆలస్యం జరుగుతుందని, వీటిని సంపూర్ణంగా నివారించాలని అన్నారు.ధాన్యం కొనుగోలు అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేకంగా మానిటర్ చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లు తాళ్ళు, తరుగు పేరు మీద ఎటువంటి కోతలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద గన్ని బ్యాగులు ఉండాలని రైతులకు నేరుగా ఇవ్వవద్దని, మనం కొనుగోలు చేసిన ధాన్యం నింపేందుకు మాత్రమే వినియోగించాలని అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, 256 కొనుగోలు కేంద్రాలను సిరిసిల్ల జిల్లాలో ప్రారంభించామని, ఇప్పటివరకు 65 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని అన్నారు. సిరిసిల్ల, వేములవాడలో అవసరమైన ఇంటర్మీడియట్ గోదాములను గుర్తించి తరలించామని అన్నారు. ధాన్యం రవాణా ఎటువంటి ఇబ్బందులు లేవని తెలిపారు. గన్ని బ్యాగుల కొనుగోలు కేంద్రాల వద్ద అందుబాటులో పెట్టామని అన్నారు. రైస్ మిల్లర్లతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి బ్యాంక్ గ్యారంటీ లు ఇచ్చేలా కృషి చేస్తామని కలెక్టర్ తెలిపారు

# చింతలు తీర్చేందుకే ప్రజల చెంతకు ఎమ్మెల్యే ఆన్ వీల్స్ నుస్తులాపూర్ నుంచి ప్రారంభం

కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 30: రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మదిలో పుట్టుకొచ్చిన వినూత్న ఆలోచనే ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమం. ఈ కార్యక్రమానికి మే డే సందర్భంగా గురువారం శ్రీకారం చుట్టనున్నారు. ఇందుకు తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ గ్రామం లో వేదిక కానున్నది. ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమం ద్వారా ప్రజల చెంతకే అధికారుల బృందంతో వాహనంలో కలిసి వెళ్లి వారు ఎదుర్కొంటున్న సమస్యలను అక్కడికక్కడే సత్వరం పరిష్కరించాలన్నదే ఈ కార్యక్రమం ముఖ్యోద్దేశం. మానకొండూర్ నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన ప్రజలు ఎల్.ఎం.డీ కాలనీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి సమస్యలు చెప్పుకునేందుకు నిత్యం తండోపతండాలుగా రావడం,సాయంత్రం వరకూ వేచి ఉండటాన్ని గమనించిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి ఇక ముందుకు ప్రజలు ఇబ్బందులు పడకుండా, ఎవరిని తోడుగా వెంటబెట్టుకొని రాకుండా ఉండేందుకు ప్రజల వద్దకే వెళ్లి వారి సమస్యలను అక్కడే పరిష్కరిస్తే బాగుంటుందనే ఉద్దేశంతోనే ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమం రూపుదిద్దుకుంది. దీంతో ప్రజలకు క్యాంపు కార్యాలయానికి వెళ్లే పరిస్థితి తప్పుతుంది. బస్సులు,ఆటోల్లోను తిరిగే అవసరం ఉండదు. సాక్షాత్తు ఎమ్మెల్యేనే ఇక నుంచి పల్లెబాట పడతారు. ప్రత్యేకించి రూపొందిన యాప్ ద్వారా నమోదైన సమస్యలను పరిశీలించి మండలాల వారీగా ఆయా గ్రామాలకు వాహనంలో అధికారులను వెంటబెట్టుకొని వెళతారు. అధికారుల సమక్షంలో ప్రజలు నివేదించిన సమస్యలపై చర్చించి అక్కడికక్కడే పరిష్కరిస్తారు. మండల స్థాయిలో పరిష్కారం కాని సమస్యలను ఎమ్మెల్యే జిల్లా స్థాయి అధికారుల దృష్టికి తీసుకు వెళ్లి వాటి పరిష్కారానికి పాటుపడతారు. ప్రత్యేక యాప్ లో ఫిర్యాదుల నమోదు ప్రజలు తమ సమస్యలు, విన్నపాలను నమోదు చేసుకోవడానికి ఎమ్మెల్యే ఆన్ వీల్స్ పేరిట ప్రత్యేకమైన యాప్ ను రూపొందించారు. ఈ యాప్ ను ప్లే స్టోర్లో కూడా అందుబాటులో ఉంచారు. మానకొండూర్ నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న సుమారు 2.28 లక్షల మంది ఓటర్ల ఐడీకి అనుసంధానం చేశారు. ఓటర్లు తమ సమస్యలను నేరుగా ఈ యాప్ లో నమోదు చేసుకుంటే వాటిని క్షుణ్ణంగా పరిశీలించి సత్వరమే పరిష్కరిస్తారు. ఎమ్మెల్యే ఆన్ వీల్ వాహనంలో ఆధునిక సౌకర్యాలు ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమం కోసం వాహనాన్ని ప్రత్యేకంగా రూపొందించారు.ఈ వాహనంలో అధునాతన సౌకర్యాలు కల్పించారు. కంప్యూటర్, ప్రింటర్, స్టేషనరీ, సౌండ్ సిస్టమ్ తోపాటు ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేయడమే కాకుండా ఫిర్యాదులు నమోదు చేయడానికి సిబ్బందిని అందుబాటులో ఉంచుతారు. నమోదైన ఫిర్యాదులు పరిష్కారమైనా, కాకపోయినా వాటి స్టేటస్ తెలుసుకునే అవకాశాన్ని ప్రజలకు కల్పించారు. ఎమ్మెల్యే కోసం టేబుల్, చైర్, అధికారులు కూర్చోనేందుకు వీలుగా సీట్లు ఏర్పాటు చేశారు. ఈ వాహనంలో వారంలో మూడు రోజులపాటు గ్రామాల్లో పర్యటిస్తారు. సమస్యల పరిష్కారానికే ప్రజల చెంతకు : ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లిలి ప్రజల చెంతకే వెళ్లి సమస్యలు పరిష్కరించాలన్నదే ఎమ్మెల్యే ఆన్ వీల్ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. సమస్యలు చెప్పుకునేందుకు నిత్యం వందలాదిగా ప్రజలు క్యాంపు కార్యాలయానికి రావడం,




ఇందుకోసం వ్యయ ప్రయాసలకు గురికావడం,ఇలాంటి పరిస్థితుల్లో వారి ఇక్కట్లను దూరం చేయాలనే తలంపుతోనే ఎమ్మెల్యే ఆన్ వీల్ కార్యక్రమ రూపకల్పన జరిగిందని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి వివరించారు. ప్రజల చెంతకు వెళ్లి సమస్యలు పరిష్కరించడం వల్ల కలిగే ఆనందాన్ని వారి ముఖాల్లో చూడాలన్నది కూడా ఇందుకు మరో కారణమని ఆయన పేర్కొన్నారు. మండల రెవెన్యూ, పంచాయతీరాజ్, ఆర్అండ్ బీ, పోలీస్, వైద్య, విద్య, విద్యుత్, తదితర శాఖల అధికారులతో జరిపే ఈ కార్యక్రమం ద్వారా చాలా వరకు ప్రజల సమస్యలు పరిష్కార మవుతాయనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. మంచి ఉద్దేశంతో చేపట్టిన ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రజలు,అధికారులు భాగస్వాములు కావాలని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు.

# రాజ్యాంగ పరిరక్షణ యాత్ర

గంగాధర ఏప్రిల్ 30 (తెలంగాణ పత్రిక) :చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో జై బాపు,జై భీమ్, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్ర మంగళవారం సాయంత్రం గంగాధర మండలం గట్టు బుత్కూర్ గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ర్యాలీని ఎమ్మెల్యే సత్యం గట్టు బుత్కూర్ గ్రామ ఐకేపి నుండి ప్రారంభం చేసి గ్రామపంచాయతీ మీదుగా హనుమాన్ ఆలయం వద్దకు వెళ్ళి ఆలయం లో పూజలు చేసి ఇటీవల గుడి ప్రాంగణంలో వేసిన బోరును ప్రారంభం చేశారు. తదుపరి గ్రామ బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇస్తామని చెప్పి ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన వారందరికీ రేషన్ కార్డులను జారి చేసామని చెప్పారు. గట్టు బుత్కూర్ గ్రామంలో అర్హులైన 40 మందికి పైగా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని ఇది నిరంతర ప్రక్రియ అని తెలిపారు. గట్టుబుత్కూర్ గ్రామానికి జూన్ 12వ తారీకు వరకు బస్సు నడిచేలా చేస్తామని తెలిపారు. మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించిన ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలిపారు. అదేవిధంగా 200 యూనిట్లు వారందరికీ ఉచిత కరెంటు ఇచ్చిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. అలాగే ఒక గట్టు బుత్కూర్ గ్రామంలోనే ఆరువందల నుండి 700 మంది రైతులు ఉండగా వారిలో 459 మంది రైతులకు రుణమాఫీ చేశామని చెప్పారు. ఆనాడు బిఆర్ఎస్ ప్రభుత్వంలో వరి ఏస్తే ఉరి అని అన్నారు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం




వచ్చాక సన్నారకం వడ్లకు 500 రూపాయల బోనస్ ఇస్తుందని తెలిపారు. ఒక సంవత్సర కాలంలో 56 వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వంది అని అన్నారు. గట్టుబుత్కూర్ గ్రామంలో ఏ సమస్య ఉన్న నేరుగా తమ వద్దకు తీసుకువస్తే ఆ సమస్యను వీలు అయినంత తొందరగా పరిష్కారం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగాధర మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు, సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, వోడ్నాల యజ్ఞేశ్, కంకణాల రాజ గోపాల రెడ్డి, రోమాల రమేష్, గంగాధర కనకయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా బసవ జయంతి వేడుకలు...

కొండపాక ఏప్రిల్ 30 ( తెలంగాణ పత్రిక)మండల పరిధిలోని దుద్దెడ గ్రామంలో 892వ బసవ జయంతి వేడుకలను బుధవారం వీర శైవలింగం బలిజ సమాజం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ... మహాత్మా బసవేశ్వరుడు సమసమాజ స్థాపన కోసం పోరాటం చేశాడని, ఆయన అన్ని వర్గాలను అన్ని మతాలను సమానంగా చేశారన్నారు.లింగవివక్షతను సమూలంగా వ్యతి రేకించిన అభ్యుదయ వాది బసవేశ్వరుడని అన్నారు. లింగాయత ధర్మం స్థాపించి చిరుప్రాయంలోనే శివపురాణం గాధలను అవగతం చేసుకున్న మహనీయుడని కొనియాడారు. బసవస్వామి చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు ఆరేపల్లి మహదేవ్ గౌడ్, పెద్దంకుల శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ కొండపాక మండల అధ్యక్షులు నూనె కుమార్ యాదవ్, అనంతుల నరేందర్, కొండపాక మాజీ పి ఎస్ సి ఎస్ చైర్మన్ మంచాల శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ గుండెల్లి ఆంజనేయులు, తొగుట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మంచాల



శ్రీనివాస్, బూర్గుల వెంకటరమణ, దుద్దెడ వీరశైవ లింగం బలిజ సమాజం సభ్యులుకోరే మల్లేశం, కొప్పునూరి రాజు, కొప్పునూరి వీరేశం, బద్రి మల్లేశం, కొప్పునూరి సిద్దులు, సోమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహా వేడుకల్లో పాల్గొన్న టిఎస్ఎస్ సిసిడిసి (ఎస్సి కార్పొరేషన్) మాజీ చేర్మెన్ వై నరోత్తం



జహీరాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 30( తెలంగాణ పత్రిక)జహీరాబాద్ మండలం హుగ్గెల్లి గ్రామంలోని ఎక్కెల్లి టౌన్ షిప్ లో ఈ రోజు జరిగిన బి.నర్సింలు కుమారుని వివాహా వేడుకల్లో టిఎస్ఎస్ సిసిడిసి (ఎస్సి కార్పొరేషన్) మాజీ చేర్మెన్ వై నరోత్తం పాల్గొని నూతన వదువరు లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ వివాహా వేడుకల్లో బి విఠల్ చెంగల్ జైపాల్ సి యం అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## సదాశివుని 20వ రథోత్సవ కార్యక్రమం పాల్గొన్నారు టీజీఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి

సదాశివపేట, ఏప్రిల్ 30,( తెలంగాణ పత్రిక) ఈరోజు కొల్కూరు గ్రామ శివారులో గల సదాశివుని 20వ రథోత్సవ శివపార్వతుల కళ్యాణ మహోత్సవం లో పాల్గొన్న టిజిఐఐసి చైర్మన్ నిర్మల జయప్రకాష్ రెడ్డి, ఈ దైవ కార్యక్రమానికి అన్నదాన ప్రసాదానికి తూర్పు జయ ప్రకాష్ రెడ్డి తన వంతు సహాయంగా నాలుగు లక్షల రూపాయలు నిర్మల జగ్గారెడ్డి గారి చేతుల మీద ఆలయ కమిటీ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సి డి సి చైర్మన్ గడిల రామ్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మునిపల్లి సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సిద్దన్న, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, ఆలయ కమిటీ చైర్మన్ మాణిక్ రెడ్డి, గ్రామ సర్పంచ్ భూపాల్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి రూపొందించిన చట్టం భూభారతి

## నూతన ఆర్ ఓ ఆర్ చట్టంపై నల్లబెల్లి లో జరిగిన అవగాహన సదస్సులో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొన్నారు



నల్లబెల్లి ఏప్రిల్ 30 (తెలంగాణ పత్రిక) రాష్ట్రంలో భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన చట్టం భూభారతియని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి అన్నారు.నల్లబెల్లి మండల కేంద్రాల్లోని రైతు వేదికలలో బుధవారం రైతులకు, నిర్వహించిన భూ భారతి అవగాహన సదస్సు లో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదలు ముఖ్య అతిధులు గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూభారతి– నూతన ఆర్వోఆర్ చట్టానికి సంబంధించిన అంశాలు, మార్గదర్శకాలపై వీడియో సందేశాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ భూ సమస్యలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దాలన్న లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నేతృత్వంలో భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని అన్నారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన భూభారతి చట్టం ప్రయోజనాలు సామాన్య ప్రజలకు చేరినప్పుడే దానికి సార్ధకత ఏర్పడుతుందని అన్నారు. ప్రతి ఒక్కరికీ మంచి జరగాలనే సదుద్దేశంతో భూభారతి పోర్టల్‌ను తీసుకొచ్చామని తెలిపారు. రైతులు, ప్రజల అభిప్రాయాలను తీసుకునే భూ భారతి చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు.రాష్ట్రంలోని 4 మండలాల్లో పైలెట్ ప్రాజెక్టు కింద ఈ చట్టం అమలు చేస్తున్నారని, తదుపరి భూములకు సంబంధించిన సమస్యలపై రైతులు దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. రైతులు, ప్రజలు భూ సమస్యలు పరిష్కరించేందుకు ఈ చట్టం తీసుకువచ్చిందన్నారు. ఈ చట్టం ద్వారా సమస్యలు ఒక్క పైసా ఖర్చు లేకుండా నిజమైన రైతులకు, ప్రజలకు భూహక్కులు లభిస్తాయన్నారు. భూభారతి చట్టం వల్ల రైతులకు, పేదలకు ఎంతో మేలు కలుగుతుందని తెలిపారు. ఎంతోమంది మేధావులు, అధికారులు భూభారతి చట్టానికి రూపకల్పన చేయడం జరిగిందన్నారు. ఈ చట్టం ద్వారా ఏవైనా న్యాయపరమైన సమస్యలు తలెత్తినప్పుడు కమిషన్ ఏర్పాటు చేస్తారని, తద్వారా వాటి పరిష్కారానికి చర్యలు చేపడతారని అన్నారు. భూ భారతి చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించడంతోపాటు, పకడ్బందీగా అమలు చేయాలన్న లక్ష్యంతో జిల్లాలోని అన్ని మండలాల్లో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు నిర్వహించినట్లు తెలిపారు.హో రైతులు, ప్రజల మేలు కోసం ఈ చట్టాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. దీనిని సద్వినియోగం చేసుకొని భూ సమస్యలు పరిష్కరించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ సదస్సులో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ప్రజల కోసం, ప్రత్యేకించి రైతులకు వారి భూముల పై భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని రూపొందించిందని తెలిపారు. భూ భారతి చట్టం ద్వారా రైతులు తమ భూముల సమస్యలు సులువుగా పరిష్కరించుకోవచ్చన్నారు. భూ భారతి చట్టంపై రైతులకు ఉన్న సందేహాలను నివృత్తి చేయడానికే అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంబేద్కర్ జయంతి రోజున భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం– 2025 ను ప్రారంభించిందని, ఈ చట్టంలోని అంశాల ద్వారా రైతు భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని, ఈ చట్టంపై ప్రతి రైతు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ముఖ్యంగా భూభారతిలో అప్పీలు వ్యవస్థ చాలా కీలకమని తెలిపారు. ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే భూభారతిలో మూడంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని కలెక్టర్ అన్నారు. తహసిల్దార్ జారీ చేసిన ఉత్తర్వులపై రైతుకు న్యాయం జరగకపోతే రాజస్వ మండల అధికారి /సబ్ కలెక్టర్ కు అప్పీలు చేసుకోవచ్చని, అక్కడ న్యాయం జరగకపోతే కలెక్టర్ ద్వారా న్యాయం పొందవచ్చని తెలిపారు. భూమి కొనుగోలు, పాలు పంపకం, వారసత్వ భూమి మార్పిడిలో సర్వేయర్ రూపొందించిన కమతం నక్షను జతపరచడం వల్ల భవిష్యత్తులో భూ వివాదాలకు తావు లేకుండా చర్యలు తీసుకోవచ్చని తెలిపారు. వారసత్వ భూముల విరాసత్ సమయంలో సంబంధిత కుటుంబ సభ్యులందరికీ నోటీసులు జారీ వ్యవస్థ ఉందని, గత ధరణి చట్టంలో ఈ అవకాశాలు లేకపోవడం వల్ల అనేక వివాదాలు తలెత్తాయని అన్నారు. ప్రతి కమతానికి భూధార్ కార్డును కేటాయించి దీనిలో హద్దులతో కూడిన మ్యాప్ పొందుపరచనున్నట్లు చెప్పారు. ఈ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, ఆర్ఓఆర్ కరెక్షన్, నాలా, అప్పీల్, భూముల వివరాలు, భూముల మార్కెట్ విలువ, నిషేధిత భూములు, ఈ చలాన్ అప్లికేషన్ స్టేటస్, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ వివరాలు, ప్రత్యేక మాడ్యూల్స్, సెక్షన్స్ గురించి కలెక్టర్ కూలంకషంగా వివరించారు. త్వరలో జిల్లాకు ఒక మండలాన్ని పైలెట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక చేసి, పరిశీలించిన పిదప జిల్లాలోని అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి అక్కడికక్కడే సమస్యలు పరిష్కారం చేయనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా నూతన చట్టం, తమ భూ సమస్యల గురించి ఆయా గ్రామాల రైతులు, ప్రజలు అభిప్రాయాలను వెల్లడించారు. సదస్సులలో రైతులు, ప్రజల భూ సమస్యలకు సంబంధించిన సందేహాలను రెవిన్యూ అధికారులు నివృత్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా, జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి గోవింద రాజన్,వ్యవసాయ సహాయ సంచాలకులు దామోదర్ రెడ్డి, ఆర్డీఓ ఉమారాణి, తహసీల్దార్ ముప్పు కృష్ణ, మండల వ్యవసాయ అధికారి రజిత, ఎంపిడివో నరసింహా మూర్తి, మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, పిఏసీఎస్ చైర్మన్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, రైతులు, పాల్గొన్నారు.



## పదిలో రాణించిన గిరిజన విద్యాకుసుమం



మఠంపల్లి, ఏప్రిల్ 30(తెలంగాణ పత్రిక )తెలంగాణ ప్రభుత్వం బుధవారం ప్రకటించిన పదవతరగతి ఫలితాల్లో సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మంచ్యతండా కు చెందిన మాలోత్ మనోజ్ తండ్రి రవి 600 మార్కులకు గాను 569 మార్కులు సాధించడం జరిగింది. ఈయొక్క విద్యార్థి నేరేడుచర్ల లోని అబ్యాస్ పాఠశాల యందు విద్యను అభ్యసించడం జరిగింది.

## జాన్ అరవింద్ వివాహ మహోత్సవంలో పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి..



తెలంగాణ పత్రికా ప్రతినిధి, వీణవంక, ఏప్రిల్ 30. వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో బిజెపి బూతు అధ్యక్షులు జాన్ అరవింద్ వివాహ వేడుకలో బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు , ఉడుత కుమార్, హరీష్ రెడ్డి, జీడి మల్లేష్, అమరేందర్, జమ్మికుంట పట్టణ అధ్యక్షులు రాజు, శివన్న, రాజు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 16 కస్తూర్బా పాఠశాలల్లో 100% ఫలితాలు డి ఈ ఓ వెంకటేశ్వర్లు



సంగారెడ్డి (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి. పదవ తరగతి పరీక్షల్లో జిల్లాలోని 16 కస్తూర్బా పాఠశాలలో 100% ఫలితాలు వచ్చినట్లు జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు బుధవారం తెలిపారు. పాఠశాలల్లో మాత్రం పూర్వ విద్యార్థి ఒక్కరు ఫెయిల్ అయినట్లు పేర్కొన్నారు. మొత్తం 618 మంది విద్యార్థులు పరీక్ష రాయగా, 617 మంది విద్యార్థులు ఉత్తీర్ణైనట్లు తెలిపారు. మంచి ఫలితాలు సాధించినందుకు పాఠశాల అధ్యాపకులకు అభినందనలు తెలిపారు. ప్రైవేటు పాఠశాలలకు పోటాపోటీగా కస్తూర్బా పాఠశాలలో పాస్ కావడం ఆ యొక్క ఉపాధ్యాయుల ఫలితం ఉంటుందని ఆయన తెలిపారు.


## పాపటపల్లి గ్రామంలో బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం విజయవంతం

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా ఏప్రిల్ 30): ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం పాపటపల్లి గ్రామం లో మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు ఆదేశాల మేరకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం హడాక్ మండల కన్వీనర్ వాంకుడోత్ దీప్లా నాయక్ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో దుంపటి నగేష్ మాట్లాడుతూ జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గొప్ప కార్యక్రమం అని,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటికి ప్రజల వద్దకు వెళ్లి స్వాతంత్ర పోరాటంలో కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు స్వాతంత్రం వచ్చిన తరువాత దేశంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని అదేవిధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలకు అందించిన అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరవేసే విధంగా, ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం అని ప్రజా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పథకాలలో ఒకటి ఇందిరమ్మ ఇండ్లు అని, అర్హులైన ప్రతి ఒక్కరికీ నిరుపేదలకు, అర్హులైన ప్రతి ఒక్కరూ 6 గ్యారంటీలు, అమలు చేస్తుందని అని దుంపటి అన్నారు,ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు మరియు గ్రామ నాయకులు దుంపటి లక్ష్మయ్య భూక్య లాల్య ఉయ్యూరు వెంకట్ నారాయణ డాక్టర్ బాబు జూకంటి మాధవాచారి బోయినపల్లి లక్ష్మణ్ గౌడ్ తగరం రవీందర్ ఇనపాల పరుశురాం తోట లక్ష్మణ్ కొండపర్తి వెంకటరామయ్య కొండపర్తి నాగేశ్వరావు కాంగ్రెస్ కార్యకర్తలు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# గురువు స్థానం విశిష్టమైనది

### - జగత్ప్రసూతికాలంకారంలో( అమ్మవారికి పసుపుతో అలంకరణ)అమ్మవారు- శతచండీ మహాయాగం నిర్వహిస్తున్న పురాణం మహేశ్వర శర్మ, ఋత్వికులు - అమ్మవారికి ప్రత్యేక అభిషేకం, విశేష హారతులిస్తున్న పురాణం మహేశ్వర శర్మ






కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్30:మన సంస్కృతి, సంప్రధాయాల్లో గురువు స్థానం విశిష్టమైనదని శ్రీదుర్గాభవానీ ఆలయ ధర్మాధికారి, వేదపండితులు పురాణం మహేశ్వర శర్మ అన్నారు. కరీంనగర్ నగునూర్‌లోని శ్రీదుర్గాభవానీ ఆలయంలో ఆలయ అష్టమ వార్షికోత్సవం సందర్భంగా మూడవ రోజైనా బుధవారం అమ్మవారికి అభిషేకం. జగత్ప్రసూతికాలంకారంలో( అమ్మవారికి పసుపుతో అలంకరణ)అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. శతచండీ యాగం పూర్ణాహుతి. అమ్మవారికి విశేష హారతులిచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుహాసినీలు సౌందర్యలహరి పారాయణం చేసారు. ఈ సందర్భంగా ఆయన అధ్యాత్మిక ప్రసంగం చేస్తు భారతీయ తాత్విక చింతనలో సంప్రదాయ జీవన సరళిలో గురువు రుణం అనే గొప్ప భావన ఉందన్నారు. నాటి కాలంలో రుషులే గురువులని, మనుషులకు జ్ఞానాన్ని, సంస్కారాన్ని, సేవాసక్తిని, మానవతాధర్మాన్ని ప్రబోధించిన రుషులు మన గురు వ్యవస్థకు మూలమన్నారు. సమాజ జీవనానికి చుక్కాని అయిన గురువు అన్ని కాలాల్లో కూడా సమాజ హితాన్నే కోరుతాడన్నారు. నువ్వెవరివో నీకు తెలియజేప్పేవాడే గురువన్నారు. ఈ పూజల్లో ఆలయ వ్యవస్థాపక చైర్మెన్ వంగళ లక్ష్మన్, ప్రధాన కార్యదర్శి వేములవాడ ద్రోణాచారి, ఆలయ దేసు ప్రదీప్, శీతల్, ఆలయ నిర్వహణ కమిటి బాధ్యులు నీరుమల్ల తిరుపతి, పల్లేర్ల శ్రీనివాస్, రాచమల్ల శ్రీనివాస్, తౌడుపునూరి వేణుగోపాల్‌తోపాటు భక్తులు పాల్గోన్నారు.

## పదవ తరగతి ఫలితాల్లో జయ స్కూల్ విద్యార్థుల ప్రభంజనం



కోదాడ : ఏప్రిల్ 30 (తెలంగాణ పత్రిక ప్రతినిది)పదవ తరగతి ఫలితాల్లో కోదాడ జయ స్కూల్ ప్రభంజనం బుధవారం ప్రకటించిన ఫలితాలలో 98 విద్యార్థులలో 580 పైగా ముగ్గురు 570 ఆరుగురు, 550 పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 20 మంది,60 విద్యార్థులు ప్రతిభను కనపరిచారు పాఠశాల నుండి పదవ తరగతి పరీక్షలకు హాజరైన మొత్తం 98 విద్యార్థులలో 98 మంది విద్యార్థులు పాసైనారు . వీరిలో కే. శరణ్య 586 ఫస్ట్ ర్యాంక్, శ్రీ హర్షవర్ధిని 583 సెకండ్ ర్యాంక్, ఏ వేద 580 మూడవ ర్యాంక్ సాధించారు. ప్రతి పని కనబరిచిన విద్యార్థిని విద్యార్థులను కృషిచేసిన అధ్యాపక బృందాన్ని మరియు సహకారం అందించిన తల్లిదండ్రులను పాఠశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్, డైరెక్టర్లు బింగి, జ్యోతి, జేల్లా, పద్మ ప్రధానోపాధ్యాయులు చిలువేరు వేణులు అభినందించారు .

## పది ఫలితాల్లో కేరళ పాఠశాల విద్యార్థుల ప్రతిభ



తెలంగాణ పత్రిక ఏప్రిల్ 30 ఇల్లంతకుంట :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాలలో ఇల్లంతకుంట మండల కేంద్రంలోని కేరళ మోడల్ హై స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటారని పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణ కుమార్ తెలిపారు. ఎర్రం సాత్విక్ 577 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానం, వేములవాడ జ్యోతి 575 మార్కులు సాధించి మండల ద్వితీయ స్థానంలో నిలిచారు. పది పరీక్షలకు 25 విద్యార్థులు వ్రాయగా వారిలో 21 మందికి 500 పైగా మార్కులు సాధించారు. కాగా ప్రతిభ చాటిన విద్యార్థులను మరియు బోధన సిబ్బందిని పాఠశాల యాజమాన్యం అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరేష్ రెడ్డి, బాలకృష్ణ, ఘని, బిజూ, రేణుక, మహేందర్, నయనా లతో ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాల్లో ఆలేరు ఏకశిల హైస్కూల్ విద్యార్థుల ప్రభంజనం...

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్ 30పదవ తరగతి ఫలితాల్లో ఏకశిల హైస్కూల్ ఆలేరు విద్యార్థులు అత్యుత్తమమైన ఫలితాలు సాధించి యాదాద్రి భువనగిరి జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిచారు.మా పాఠశాలలో విద్యార్థిని ఎం.అక్షిత 580 మార్కులు సాదించి జిల్లా ప్రథమ స్థానంలో నిలిచింది.తరువాత అర్షియ తబస్సుమ్ (576), ఎ. ఆర్యన్ (567) మార్కులు సాధించి రెండు,మూడు స్థానాలలో నిలిచారు. మా పాఠశాలలోని 67 మంది విద్యార్థులకు గాను 67 విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి విజయభేరి మోగించారు.67 విద్యార్థులకు గాను 40 మంది విద్యార్థులు 500 కంటే ఎక్కువ మార్కులు సాధించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సి. ఇందిర, సెక్రటరీ సి.ఉపేందర్ రెడ్డి,డైరెక్టర్ సి. సాయినికేతన్ రెడ్డి మాట్లాడుతూ...విద్యార్థులకు,ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు.




## మహాత్మా జ్యోతి పూలే పాఠశాల ఉత్తమ ఫలితాలు



గొల్లపల్లి ఎప్రిల్ 30(తెలంగాణ పత్రిక) పదవ తరగతి విడుదలైన ఎస్సెస్సి ఫలితాలలో మహాత్మా జ్యోతిబా పూలే పాఠశాలలకు అత్యుత్తమ ఫలితాలు జగిత్యాల జిల్లాలో ఉన్న మొత్తం 6 మహాత్మా జ్యోతిబా పూలే పాఠశాలల నుండి 378 విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. అందరూ ఉత్తీర్ణత సాధించి 100% ఉత్తీర్ణత శాతం సాధించడం విశేషం.ఈ సంవత్సరం అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిగా పెగడపల్లి బాలికల పాఠశాలకు చెందిన ఎన్. వైరోనికా గుర్తింపు పొందింది. ఆమె 572/600 మార్కులు సాధించి టాప్ ర్యాంకును సాధించింది. ఇతర ప్రతిభావంతులుగా ఎం. శిరివల్లికా (ధర్మార్ బాలికల పాఠశాల) – 571/600 మార్కులు చి.అభిరామ్ (భీర్పూర్ బాలుర పాఠశాల) %–% 570/600 మార్కులు జి. నిఖిల్ (భీర్పూర్ బాలుర పాఠశాల) – 570/600 మార్కులుఈ సందర్భంగా మహాత్మా జ్యోతిబా పూలే పాఠశాలల జిల్లా కన్వీనర్ చెరుకు సుశ్మిత విద్యార్థి విద్యార్థులను అభినందించారు.

## టెన్త్ ఫలితాలలో మణికొండ

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రభంజనం

### అభినందనలు తెలిపిన రామకృష్ణ రెడ్డి

రాజేంద్రనగర్ ప్రతినిధి ఏప్రిల్ 30 తెలంగాణ పత్రిక.. పదవ తరగతి ఫలితాలలో రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని మణికొండ జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు స్కూల్ ప్రథమ స్థానంలో రేష్మా 544 సాధించి స్కూల్ మొదటి ర్యాంక్ దక్కించుకుంది, ద్వితీయ స్థానంలో స్వాతి 539, తృతీయ స్థానంలో సాయి ప్రియా 535 మార్కులు సాధించారు. మొత్తం 8 మంది విద్యార్థులు 500 గా మార్కులు సాధించరు. 490 ఆపైన 15 మంది విద్యార్థులు మార్కులు సాధించారు, ఉత్తమ ఫలితాలు కనబరిచిన విద్యార్థులకు బుధవారం నాడు పాఠశాలలో విద్యార్థులకు మాజీ ఫ్లోర్ లీడర్ స్వీట్లు తినిపించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బుదోళ్ల శ్రీరాములు , మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ ఏర్పుల కుమార్ , లక్మి, శ్రవణ్ కుమార్ , భారత్ రెడ్డి, చంద్రశేఖర్ , శివగంగా, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు...



## రఘునాథపాలెం లో గ్రామ సభ



మఠంపల్లి, ఏప్రిల్ 30(తెలంగాణ పత్రిక )సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం రఘునాథపాలెంలో బుధవారం యస్సి కాలనీలో జాతీయ యువజన దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా గ్రామంలోతాగునేటి ఏర్పడి తదితర సమస్యలపై అడిగితెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎం పి టి సి మేడి సామెలు, కాంగ్రెస్ పార్టీ యస్సి సెల్ మండల అధ్యక్షులు మాతంగి జోజి, కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు అమరారపు ప్రవీణ్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మేడి బాబు , గోసంగి చక్రవర్తి,మాతంగి మస్తాన్, మేడి రమేష్, మేడి జోజి, మాతంగి మట్టయ్య ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## పది ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

### - ప్రిన్సిపల్ సామలేటి బుచ్చిబాబు.




దుబ్బాక ప్రతినిధి, ఏప్రిల్30(తెలంగాణ పత్రిక):వెలువడిన పదవ తరగతి ఫలితాలలో దుబ్బాక మండలం లచ్చపేట ఆదర్శ పాఠశాలలో 99 మంది విద్యార్థులకు గాను 97 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని బుదవారం ప్రిన్సిపాల్ బుచ్చిబాబు తెలిపారు. సబ్బని దీపక్ 562 మార్కులతో ప్రథమ స్థానం, పెద్దపులి శ్రీవల్లి 556 మార్కులతో ద్వితీయ స్థానం, 548 మార్కులతో మదిహా నాజ్రున్, సటికే చరిత తృతీయ స్థానం వీరితో పాటు 35 మంది విద్యార్థులు 500 కు పైగా మార్కులు సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ సామలేటి బుచ్చిబాబు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి పొంగులేటి



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా ఏప్రిల్ 30): ఖమ్మం : తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం జిల్లాలో బుధవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా మధిర నియోజకవర్గం చింతకాని మండలం కొదుమూరులో జరిగిన కన్నేటి సురేష్ వివాహానికి, ఖమ్మం నియోజకవర్గం మేకల బిక్షమయ్య నగర్ లోని ఎంబి గార్డెన్స్ , పాలేరు నియోజకవర్గం వెంకటగిరి క్రాస్ రోడ్డులోని శ్రీ హర్ష కన్వెన్షన్, దానవాయిగూడెంలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్, కస్నా తండాలో తెల్లబోయిన రత్నాకర్ వివాహ వేడుకకు, రెడ్డిపల్లిలోని అమ్మ ఫంక్షన్ హాల్లో జరిగిన ఓ వివాహ వేడుకకు అదేవిధంగా కూసుమంచి మండలం పాలేరు గ్రామంలో జరిగిన ఓ శుభకార్యానికి హాజరయ్యారు. పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించా

## శ్రీకనకదుర్గ దేవస్థానం(పెద్దమ్మ గుడి) బోర్డు మెంబర్ చెరుకూరి శేఖర్ బాబు నీ ఘనంగా సన్మానించిన సహచర మిత్రులు

కొత్తగూడెం టౌన్ ఏప్రిల్ 30 ( తెలంగాణ పత్రిక)
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ నవభారత్ లో శ్రీ కనకదుర్గ ఆలయ (పెద్దమ్మ గుడి)ఆలయ ట్రస్ట్ బోర్డు మెంబర్ గా నియామకం అయినటువంటి చెరుకూరి శేఖర్ బాబుని సహచర మిత్రులు ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా శేఖర్ బాబు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి నా శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అని అన్నారు ఈ కార్యక్రమంలో ఎండి అన్వర్, సిహెచ్.వెంకటేశ్వర్లు వి. క్రిష్ణ కుమార్ జి సుధాకర్ వి శ్రీనివాసరావు మిత్రులు మాట్లాడుతూ మీరు ఇటువంటి ఎన్నో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు



# టీపీసీసీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న. కాంగ్రెస్ పార్టీ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు. పోదాం వీరయ్య.

కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 30 (తెలంగాణ పత్రిక )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ పొదెం వీరయ్య గారు ఆధ్వర్యంలో ఈ రోజు జిల్లా స్థాయి కాంగ్రెస్ సమావేశం నిర్వహించబడింది. ఈ ముఖ్యమైన సమావేశం, పార్టీ నిర్మాణాన్ని పునర్వ్యవస్థీకరించేందుకు మరియు గ్రాస్‌రూట్ స్థాయిలో బలపర్చేందుకు ఏర్పాటు చేయబడింది. ఈ సమావేశంలో చర్చించిన ముఖ్యాంశాలు ఇవే: 1.మండల మరియు బ్లాక్ అధ్యక్షుల సమీక్ష మరియు ధృవీకరణ:జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ ) సూచనల ప్రకారం ప్రస్తుత మండల మరియు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుల జాబితాను సమీక్షించడం జరిగింది 2.కమిటీ నాయకత్వ వివరాల సేకరణ:మండల మరియు బ్లాక్ కాంగ్రెస్ కమిటీల అధ్యక్షుల గుర్తింపు మరియు ఖరారు చేయడంపై పూర్తి వివరాలను సేకరించడం మరియు తుది రూపమివ్వడం ప్రతి నియోజకవర్గ స్థాయిలో చేపడుతామని అందరు కార్యకర్తలకు తెలియజేయడం జరిగింది. 3.జిల్లా స్థాయి 'సంవిధాన్ బచావో సభ' సిద్ధతలు:2025 మే 3 నుండి మే 10 మధ్య నిర్వహించనున్న సంవిధాన్ బచావో సభ కోసం సిద్ధతలను చర్చించడం. ఈ సభ భారత రాజ్యాంగం విలువలను కాపాడడంపై అవగాహన పెంపొందించేందుకు నిర్వహించనుంది అని అందరి కార్యకర్తలకు తెలియజేయడం మరియు సభ విజయవంతం చేసే విధంగా ప్రణాళికలు రూపొందించడంపై చర్చించడం జరిగింది. 4.జై బాపూ జై భీమ్ జై సంవిధాన్ ప్రచారంపై సమీక్ష. ఈ ప్రచారంలో భాగంగా జరుగుతున్న కార్యక్రమాలు, ముఖ్యంగా సంవిధాన్ బచావో పాదయాత్రను రాష్ట్ర స్థాయి సమన్వయకర్తలతో కలిసి సమీక్షించడం జరిగింది. సమావేశంలో, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి, మండల మరియు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుల నియామకంపై పార్టీ కార్యకర్తల ప్రతినిధుల అభిప్రాయాలు సేకరించాలని



తీర్మానించబడింది. ఇది పార్టీ ఆంతర్గత ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా ఉందని కార్యకర్తలు హర్షం వ్యక్తం చేయడం జరిగింది. ఈ సమావేశం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ పొదెం వీరయ్య గారి అధ్యక్షతన జరగగా, టిపిసిసి నుండి జిల్లా అబ్జర్వర్లు విచ్చేసిన శ్రవణ్ కుమార్ రెడ్డి , ప్రమోద్ అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు గ మాజీ మ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ గారు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఫ్రంటల్ ఆర్గనైజేషన్ చైర్మన్లు కాంగ్రెస్ పార్టీ అన్ని నియోజకవర్గాల టిపిసిసి సభ్యులు మండల కాంగ్రెస్ పార్టీ మరియు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అందరూ హాజరవ్వడం జరిగింది.
శ్రీ పొదెం వీరయ్య
అధ్యక్షుడు, జిల్లా కాంగ్రెస్ కమిటీ
భద్రాద్రి కొత్తగూడెం

# కార్మికుల శ్రమే అభివృద్ధికి మూలస్తంభం:మాజీ ఎంపీ నామ

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా ఏప్రిల్ 30): అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం (మే డే) సందర్భంగా బిఆర్ఎస్ మాజీ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు కార్మిక కుటుంబాలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం మీడియా కు ఒక పత్రిక ప్రకటన విడుదల చేసారు. కార్మికులు దేశ నిర్మాణ శిల్పులని వారి శ్రమ లేకుండా అభివృద్ధి అసాధ్యమని పేర్కొన్నారు. కార్మికులు పని చేసే ప్రతిచోటా వారి వంతు శ్రమ, అంకితభావం నిండి ఉందన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు ప్రాణవాయువులా పనిచేసే ఈ వర్గాన్ని గుర్తించి, వారి హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పదిహేను, పదిహేడవ లోక్ సభల్లో తాను కార్మికుల హక్కుల కోసం, సింగరేణి సమస్యలు పైన లోక్ సభలో మాట్లాడటం జరిగిందని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం కార్మికుల సంక్షేమం పట్ల ప్రత్యేక దృష్టి సారించిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. కార్మికుల కోసం అనేక అభివృద్ధి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అలాగే అసంఘటిత రంగ కార్మికులకు ప్రత్యేక గుర్తింపు కల్పించి వారికి సహాయం చేసే విధంగా నాడు అనేక కార్యక్రమాలు చేపట్టడం గర్వించదగిన విషయం అని పేర్కొన్నారు. ఇప్పటికీ



పలు రంగాల్లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రత్యేక దృష్టి అవసరమని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సూచించారు. కార్మికుల పట్ల ఉన్న అసమానతలు తొలగించేందుకు ప్రతి ఒక్కరి కృషి అవసరమని, కార్మికుల శక్తిని గౌరవించడమే నిజమైన అభివృద్ధికి నాంది అని అన్నారు. దేశ అభివృద్ధికి జీవనాధారమైన వారిని గౌరవించడం, వారికో భద్రమైన జీవితం కల్పించడం తో పాటు వారి జీవితాల్లో వెలుగు నింపాల్సిన అవసరం ఉందని అని నామ స్పష్టం చేశారు.

# హేమచంద్రపురం గ్రామపంచాయతీలో. అక్రమ భూకబ్జాలు

### చోద్యం చూస్తున్న రెవెన్యూ అధికారులు.- కబ్జాదారులకు హద్దు అదుపు లేకుండా పోయింది.- వారిని పట్టించుకునే నాధుడే లేడు అంటున్న గ్రామ ప్రజలు.

కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 30 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి మండల కేంద్రంలోని. హేమచంద్రపురం గ్రామపంచాయతీలో. ఎక్కడ భూమి కనబడితే అక్కడ. కబ్జాదారులు వాలిపోతున్నారు. ఇదేమని ప్రశ్నించే నాధుడే లేడు. కబ్జాదారులకు వత్తాసు పలుకుతున్న. అధికారులు. మామూలు మత్తులో తూలిపోతున్న అధికారులు. ఏం చంద్రాపురం గ్రామపంచాయతీ అంటేనే. కబ్జాదారుల నిలయముగా మారింది. గత కొన్ని ఏళ్లుగా. ఈ ప్రాంతంలో కబ్జాదారులు ఎక్కువైపోయారు. ఎక్కడ ఖాళీ జాగా కనపడితే అక్కడ వాలిపోతున్నారు. ఇకనైనా రెవెన్యూ వ్యవస్థ. కబ్జాదారులపై నిఘా ఉంచి. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని. లేకపోతే వారి ఆగడాలు. ఎక్కువైతున్నాయి. ఫోర్జరీ సంతకాలతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న. కబ్జాదారు. ఇలాంటి వారిపై చర్య తీసుకోకపోతే. వారి ఆగడాలకు హద్దు అదుపు లేకుండా పోతుంది. ఆ ప్రాంతంలో నివసించే పెద్దమనుషుల ను కూడా భయభ్రాంతులకు గురి చేస్తున్నారు.కబ్జాదారులకే వత్తాసు పలుకుతూ వారు పబ్బం గడుపుకుంటున్నారు. ఇకనైనా రెవెన్యూ వ్యవస్థ కనులు తెరిచి. మీరు ఏ సర్వే నెంబర్లు పట్టా భూమి నైతేనేమి గవర్నమెంట్ ల్యాండ్ అయితేనేమి విచారించి. పట్టాదారులకు,అప్ప చెప్పాలని . గవర్నమెంట్ భూమైతేనే గవర్నమెంట్ స్వాధీనం చేసుకొని వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని ఆ ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారు. ఈ ప్రాంతంలో గవర్నమెంట్ అసైన్మెంట్ ల్యాండ్ ఎన్ని ఎకరాలు ఉన్నది. అని సర్వే చేపించి. ప్రభుత్వం స్వాధీనం



చేసుకోవాల్సిందిగా. ఆ ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారు. గత ఎన్నో ఏళ్లుగా. ప్రభుత్వ భూమి అయితే నేమి. ఏ భూమైనా సరే. మేము కబ్జా చేసిన. అధికార బలం మాకు ఉన్నది. మేము వాళ్ళ మనుషులము ఈ పార్టీ వాళ్ళను మేము. మా నాయకుడు చూసుకుంటాడు. అని ధీమాతో. వ్యవహరిస్తున్నారు. ఇలాంటి కబ్జాదారులను. ఈ గ్రామ పంచాయతీ నుంచి తరిమికొట్టాలని. ఆ ప్రాంత ప్రజల వాపోతున్నారు. ఇకనైనా వారిపై చర్యలు తీసుకోకపోతే. విచ్చలవిడిగా తయారవుతారు. గత కొన్ని సంవత్సరాలుగా. ఏ అధికారి కూడా పట్టించుకునే నాధుడు లేడు. కాబట్టి ఈ ప్రాంత ప్రజలు కోరుకునేది ఏమిటంటే. కబ్జాదారుల నుండి విముక్తి మాకు కలిగించండి మహా ప్రభువా అని వేడుకుంటున్నారు.

# బసవేశ్వరుడిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ఏప్రిల్ 30 (తెలంగాణ పత్రిక):కొత్తగూడెం : బసవేశ్వరుడిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. బుధవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విశ్వ గురు మహాత్మ శ్రీ బసవేశ్వర 892 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ముఖ్యఅతిథిగా పాల్గొని శ్రీ బసవేశ్వర చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మూఢనమ్మకాలు బలంగా ఉన్న పూర్వపు రోజుల్లో తన బోధనల ద్వారా ప్రజలను మూఢాచారాల నుండి కాపాడారని అన్నారు. సమాజంలో కుల, వర్ణ లింగ వివక్షతకు వ్యతిరేకంగా పోరాడాలని గుర్తు చేశారు అని చెప్పారు. సమానత్వాన్ని బోధించిన అభ్యుదయ వాది మహాత్మ శ్రీ బసవేశ్వర అని కొనియాడారు. 12వ శతాబ్దపు భారతీయ రాజనీతిజ్ఞుడు, తత్వవేత్త, కవి మరియు శివ- కేంద్రీకృత భక్తి ఉద్యమాలలో సామాజిక కార్యకర్త అయినా బసవేశ్వరుడు తన కవిత్వం ద్వారా సామాజిక అవగాహన వ్యాప్తి చేశారు, దీనిని వచనాలు అని పిలుస్తారు అని తెలిపారు. మహాత్మ శ్రీ బసవేశ్వర జయంతిని



ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించడం హర్షణీయమని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, బీసీ వెల్ఫేర్ అధికారి ఙి బి. ఇందిరా, జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, తూనికల కొలతలు అధికారి మనోహర్, ఉపాధి కల్పనా అధికారి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## పది ఫలితాలలో వాణి విద్యార్థులు విజయభేరి



తెలంగాణ పత్రిక ఖమ్మం ప్రతినిధి వైరా, (ఏప్రిల్ 30)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఫలితాలలో వాణి వివేకానంద విద్యాలయం 100% రిజల్ట్ సాధించి,రాష్ట్రస్థాయి మార్కులు సాధించారని ఆ పాఠశాల కరస్పాండెంట్ చుండూరి కోటేశ్వరరావు అన్నారు. అనంతరం విద్యార్థులను కరస్పాండెంట్ కోటేశ్వరరావు , ప్రిన్సిపాల్ వాణి, పాఠశాల అధ్యాపక బృందం అభినందించారు. పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు వీరే ఎల్ వికాస్ 566, జి కావ్య శ్రీ 557, ఆర్ కీర్తిశ్రీ 556, పి సౌమ్యశ్రీ 556, కే చందన విశ్వప్రియ 551 మార్కులు సాధించారు. ఈ విద్యా సంవత్సరంలో మొత్తం 60 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 31 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించారని, అలాగే 25 మంది విద్యార్థులు 450 మార్కులకు పైగా సాధించారని, మరో నలుగురు విద్యార్థులు 400 మార్కులు పైగా మార్కులు సాధించడం గర్వకారణంగా ఉందని పాఠశాల కరస్పాండెంట్ శ్రీ చుండూరి కోటేశ్వరరావు అన్నారు.

## బ్లూబెల్స్ విద్యార్థుల ప్రభంజనం



కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 30: కరీంనగర్ పట్టణంలోని స్థానిక హనుమాన్ నగర్ బ్లూబెల్స్ పాఠశాల విద్యార్థులు బుధవారం ప్రకటించిన పదో తరగతి ఫలితాలలో బ్లూబెల్స్ పాఠశాల విద్యార్థులు వరుసగా పదవ సంవత్సరం కూడా 100% ఉత్తీర్ణత సాధించి ప్రభంజనం సృష్టించింది. ఈ సంవత్సరం ఎస్ ఎస్ సి ఫలితాలలో 575 మార్కులతో కె. స్మరణి సాధించి విజయదుందుభి మోగించారు. కె. స్మరణి - 575,జి. శ్రావ్య - 574, పి. నిశ్విక - 572 ,డి . శ్రీనిధి -567,కె. శ్రీనిధి - 555,వి. బిందు లహరి - 552 కె. హర్షవర్ధన్ - 551,ఎం. భవిత్ - 546, కె. హరిణి - 546 కె. అక్షిత - 544 మొత్తం 37 మంది విద్యార్థులకు గాను 26 మంది 500 పైగా మార్కులు సాధించారు . పాఠశాల ప్రిన్సిపల్ %d% కరస్పాండెంట్ జంగ సునీత మనోహర్ రెడ్డి విద్యార్థులను, అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. 32 మంది విద్యార్థులు 80% పైగా మార్కులు సాధించారు ఈ సందర్భంగా విద్యార్థులకు ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు

## రాజన్న సిరిసిల్ల కె.జి.బి.వి విద్యార్థుల ప్రభంజనం



సిరిసిల్ల, ఏప్రిల్ 30,(తెలంగాణ పత్రిక) రాజన్న సిరిసిల్ల జిల్లా పట్టణంలోని బుధవారం రోజున ప్రకటించిన 10వ తరగతి. ఫలితాలలో రాజన్న సిరిసిల్ల కె.జి.బి.వి విద్యార్థుల ప్రభంజనం.జిల్లాలోని 13 కె.జి.బి.వి ల లో పదో తరగతి పరీక్షలకు 506 మంది విద్యార్థులు హాజరుకాగా 503 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 99.41% ఉత్తీర్ణత శాతం.జిల్లా లోని 13 కేజీబీవీలలో 10 కేజీబీవీలు 100% ఉత్తీర్ణత సాధించారు. కె.జి.బి.వి సిరిసిల్ల పాఠశాల విద్యార్థి ఎన్ . శ్రీనిత్య 566/600 కేజీబీవీ ఇల్లంతకుంట విద్యార్థిని ఏ.అర్చిత 564/600 , కేజీబీవీ. తంగలపల్లి విద్యార్థిని జె. కృష్ణవేణి 563/600 మార్కులు సాధించి ఉన్నత స్థాయిలో నిలిచారు.అతున్నత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా విద్యాధికారి సిహెచ్. వి.ఎస్ జనార్ధన్ రావు అభినందించారు.

## నూతన బాధ్యతలు చేపట్టిన సిఐ ఎల్ రఘు

నర్సంపేట ఏప్రిల్ 30 (తెలంగాణ పత్రిక) నర్సంపేట పట్టణ నూతన సీఐ లేతాకుల రఘు కు ఎస్సైలు పోలీస్ సిబ్బంది ఘన స్వాగతం పలికారు. నర్సంపేట పట్టణ టౌన్ సిఐగా బుధవారం రోజు నూతన బాధ్యతలు చేపట్టారు నర్సంపేట పట్టణ కేంద్రంలో టౌన్ సిఐగా విధులు నిర్వహించిన సీఐ డి రమణమూర్తి వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిసిఎస్ కి బదిలీ పై వెళ్లారు కాగా అక్కడే విధులు నిర్వహించిన సిఐ లేతకుల రఘును నర్సంపేట పట్టణానికి వరంగల్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ బదిలీ చేస్తూ ఉత్తరువాలు జరిచేశారు . నర్సంపేట పట్టణ కేంద్రంలో టౌన్ సిఐగా బాధ్యతలు చేపట్టిన సీఐ రఘు. మాట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేద అని అన్నారు. లా అండ్ ఆర్డర్ పై ప్రత్యేకంగా నిగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. మత్తు పదార్థాలు గంజాయి గుట్కా అంబర్ లాంటి నిషేధిత పదార్థాలపై ఎప్పటికప్పుడు అన్వేషణ ఉంటుందని సిఐ రఘు తెలిపారు.